


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

నేడు విదేశాల్లో నాలెడ్జ్ ఎకానమీ ద్వారా భారతీయులు, తెలుగు వారు ఉన్నత స్థానాల్లో ఉన్నారు. ఇప్పుడు టెక్నాలజీ ఉన్నత స్థితిలో ఉంది. దీన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి. పేదరిక నిర్మూలనకు సాంకేతికతను ఎలా సద్వినియోగం చేసుకోవాలి అనేది చర్చించాలి. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి కృషి జరగాలి. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## పి-4 తరహా విధానాలతో 2047 నాటికి

# విశ్వవిజేతగా భారత్!




2047 నాటికి ప్రపంచ నెంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా భారత్ 6

అనేక సవాళ్లను ఎదుర్కొని విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చాం ◆ జీఎఫ్ఎస్‌టీ సదస్సులో ఛైర్మన్ నారా చంద్రబాబునాయుడు

## యానాదులకు

# అటవీభూములు కేటాయిస్తాం!

- సోలార్ మోటార్లతో నీటిసౌకర్యం కల్పిస్తాం
- అధికారంలోకి వచ్చిన వెంటనే పక్కా ఇళ్లు నిర్మిస్తాం
- యానాది యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత నాది
- ముఖాముఖి సమావేశంలో యువనేత నారా లోకేష్



3

## దశావతారాన్ని మించిన

# కరకట్ట కమల్ యాక్షన్!

- మంగళగిరిలో కొండలను మింగేస్తున్న అనకొండ
- నియోజకవర్గంలో రెచ్చిపోతున్న ఆర్కే మాఫియా
- మట్టి, ఇసుక తవ్వకాలతో వందలకోట్ల దోపిడీ
- చెప్పేది నీతులు... చేసేవన్నీ కమీషన్ దందాలు
- జగనాసురుడి బాటలో అడుగడుగునా అరాచకాలు



దశావతారం సినిమాలో మాదిరి రకరకాల వేషాలు వేస్తూ కరకట్ట కమలాసన్‌గా పేరొందిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అలియాస్ ఆర్కే అసలు రూపం వేరు. అధికారంలోకి వచ్చింది మొదలు ల్యాండ్, శ్యాండ్, ఇల్లీగల్ మైనింగ్, చౌకబియ్యం బ్లాక్ మార్కెటింగ్ ద్వారా వందలకోట్లు కూడబెట్టిన ఈయన... పొలంగట్లమీద, గేదెల పాకల్లో అద్భుత నటనా కౌశలంతో జనం దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తుంటారు. నియోజక వర్గంలో కొండలను పిండిచేస్తూ కోట్లు పోగేస్తున్నారు. పాపపు సొమ్ము కూడబెట్టడంలో జగనాసురుడిని ఆదర్శంగా తీసుకున్న మేకవన్నె పులి ఆర్కే అవినీతి లీలలు చైతన్యరథం పాఠకుల కోసం మీ ముందుకు...

- వివరాలు 8 పేజీలో..

| యువగళం జైత్రయాత్ర | ఇప్పటి వరకు నడిచిన దూరం: 1654.4 కి.మీ. | 17-6-2023 నడిచిన దూరం: 16.1 కి.మీ. |
|---|---|---|

చైతన్యరథం

# యువగళం-జనవాణి

# 129వ రోజు




## 17-06-2023

### తెగచర్ల, వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గం (తిరుపతి జిల్లా).

### నీ దివాలాకోరు ప్రభుత్వాన్ని చూసి కాంట్రాక్టర్లు పారిపోతున్నారు జగన్మోహన్ రెడ్డీ!

ఈరోజు కుల్లూరు క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభించాను. దారిపొడవునా వివిధ వర్గాల నుంచి వస్తున్న విన్నపాలు విన్నాక నాలుగేళ్ల రాక్షసపాలనలో ప్రజలు ఎంతలా ఇబ్బందులు పడుతున్నారో తెలుసుకున్నాను. యానాది సోదరులతో సమావేశమై వారి సాధకబాధకాలు విన్నాను. వెంకటగిరికి చెందిన మేకల వెంకటాద్రి మాట్లాడుతూ... గత నాలుగేళ్లుగా ఎస్టీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి ఎటువంటి రుణాలివ్వడం లేదని తెలిపాడు. వెంకటరెడ్డిపల్లికి చెందిన అంకయ్య మాట్లాడుతూ... మాకు రోడ్లు లేవు, ఇళ్ల స్థలాలు లేవు, కుళాయి ద్వారా వచ్చే కలుషిత నీటితో అనారోగ్యం పాలవుతున్నాం... కిడ్నీలు పాడవుతున్నాయి, ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో అవస్థల పాలవుతున్నామని చెప్పాడు. పెంచలయ్య మాట్లాడుతూ... శ్మశానం లేక ఇబ్బందులు పడుతున్నాం, మృతదేహాలకు ఎక్కడ అంత్యక్రియలు నిర్వహించాలో తెలియడం లేదన్నాడు. శివకుమార్ తమ కష్టాలు తెలియజేస్తూ...తమ కాలనీలో మంచినీళ్లు లేక ఇబ్బంది పడుతున్నామని, కుళాయి కనెక్షన్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశాడు. చవటపల్లికి చెందిన పద్మ మాట్లాడుతూ... జగన్ 45 ఏళ్లకే పెన్షన్ అంటే నమ్మి మోసపోయామని వాపోయింది. జగన్మోహన్ రెడ్డి అంటేనే అబద్ధాలు, మోసం, వంచనకు ప్రతిరూపం. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.5,355 కోట్ల ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి తీరని ద్రోహం చేసింది. గిరిజన కాలనీలు, తాండాల్లో కనీసం అంబులెన్స్ సౌకర్యం కల్పించకపోవడంతో గిరిజన బిడ్డలు పొత్తిళ్లలోనే చనిపోతున్నారు. రాబోయే చంద్రన్న ప్రభుత్వం మీకు అండగా నిలుస్తుంది.

మార్గమధ్యలో తెగచర్లకు చెందిన రమణమ్మ తమ కష్టాలను తెలియజేస్తూ... మా గ్రామంలో వేసవి కాలం వస్తే మంచినీళ్లు దొరక్క ఇబ్బందులు పడుతున్నాం. రోజుకు ఒకపూటే నీళ్లు వదులుతున్నారు. రక్షిత మంచినీరు దొరికే పరిస్థితి లేదు. నీరు ఎలా ఉన్నా వాటినే తాగాల్సిన పరిస్థితి ఉంది. డ్రైనేజీలను శుభ్రంచేసే వారు లేక ఎక్కడికక్కడే చెత్త పేరుకుపోయింది. నాలుగేళ్లుగా పారిశుధ్య పనులను పట్టించుకునేవారు లేరు. వర్షం వస్తే నీళ్లు రోడ్లపై నిలబడిపోయి రోడ్లు తటాకాలను తలపిస్తున్నాయి. మా గ్రామానికి రవాణా సౌకర్యం కూడా లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడే లేడని వాపోయింది. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామసీమలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. గ్రామపంచాయితీలకు ఫైనాన్స్ కమిషన్ విడుదలచేసిన రూ.8,660 కోట్ల నిధులను జగన్ ప్రభుత్వం దొంగిలించింది. చివరకు పరువు కోసం సర్పంచ్ లు సొంత డబ్బు వెచ్చించి, అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితి నెలకొంది. సూట్ కేసు కంపెనీలతో బ్యాంకులను కొల్లగొట్టిన గజదొంగ జగన్ సిఎం కావడం రాష్ట్రప్రజలకు శాపం.

పాదయాత్ర దారిలో కోటిరిపల్లికి చెందిన పామర్తి రోజా తమ గోడు విన్నవిస్తూ... మాకు 2 ఎకరాలు పొలం ఉంది. పాసు పుస్తకాలు లేక ఇబ్బందులు పడుతున్నాం. భూరక్ష సర్వేకు అధికారులు ఊళ్లోకి వచ్చినప్పుడు అడిగితే చూస్తాం, చేస్తామంటున్నారు కానీ పట్టించుకోవడంలేదు. పొలం బ్యాంకులో తాకట్టుపెట్టుకొని రుణం తెచ్చుకునే అవకాశం లేకుండా పోయింది. కుటుంబ పోషణకోసం ఉన్న ఊరును వదిలి నేను, నా భర్త బెంగుళూరు వలస వెళ్తున్నామని కన్నీళ్ల పర్యంతమైంది. తెగచర్లకు చెందిన మునెమ్మ అనే అక్క మాట్లాడుతూ... వైసిపి వాళ్లకే పథకాలు ఇస్తున్నారు, అదేంటని అడిగితే బెదిరింపులకు దిగుతున్నారని వాపోయింది. చింతలపాలెంకు చెందిన పల్లా వెంకయ్య తమ సమస్యను తెలియజేస్తూ... నలుగురం కలిసి నీరు %--% చెట్టు పథకం కింద రూ.36 లక్షలతో గ్రామంలో కల్వర్టులు, చెక్ డ్యాములు పనులు చేశాం. ఇంకా రూ.16 లక్షలు రావాల్సి ఉంది. నాలుగేళ్లుగా వడ్డీ కడుతున్నాం. ఆఫీసుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగి అలసిపోయాం. బిల్లులు మంజూరు చేయకపోవడంతో పీకల్లోతు అప్పుల్లో మునిగిపోయామని ఆవేదన వ్యక్తంచేశాడు. రాష్ట్రంలో గత నాలుగేళ్ల జగన్ పాలనలో ప్రభుత్వం కాంట్రాక్టర్లకు లక్ష కోట్ల రూపాయల బకాయి పడింది. నీరు-చెట్టు పథకంలో పనులు చేసిన వారి తరపున టిడిపి న్యాయపోరాటం చేసి రూ.1200కోట్ల వరకు ఇప్పించింది. ఇంకా కొంత బిల్లులు రావాల్సి ఉంది. జగన్ దివాలాకోరు ప్రభుత్వాన్ని చూసి పనులు చేయలేమని చెప్పి కాంట్రాక్టర్లు పారిపోతున్నారు. చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాబోయే ప్రగతిశీల ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని జోడెద్ల బండిలా ముందుకు నడిపించి, రాష్ట్రానికి మళ్లీ గతవైభవం చేకూరుస్తుందని నేను మాట ఇస్తున్నాను.

Yours
Nara Lokesh

### యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన మొత్తం దూరం: 1654.4 కి.మీ.
నడిచిన దూరం: 16.1 కి.మీ.
130వ రోజు పాదయాత్ర వివరాలు (18-6-2023):
వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గం (తిరుపతి జిల్లా):

2:00 - తెగచర్ల క్యాంప్ సైట్లో రైతులతో సమావేశం
4.00 - తెగచర్ల క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.
5.00 - గరిమెనపెంట ఎస్సీ కాలనీలో స్థానికులతో సమావేశం.
5.10 - గరిమెనపెంటలో స్థానికులతో సమావేశం.
6.10 - న్యూ రామకూరులో స్థానికులతో సమావేశం.
7.10 - రామకూరు కాలనీలో ఎస్సీ సామాజికవర్గీయులతో సమావేశం.
7.55 - గొనుపల్లిలో స్థానికులతో సమావేశం.
8.40 - పెనుబర్తిలో స్థానికులతో మాటామంతీ.
9.10 - పెనుబర్తి శివారు విడిది కేంద్రంలో బస.

### మానవతావాది



"సమాజమే దేవాలయం! ప్రజలే దేవుళ్ళు!" అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన తరుణంలో అన్నగారిని ఒక విలేఖరి "సోషలిజం, కమ్యూనిజం ప్రధానంగా ఉన్న ప్రస్తుత రాజకీయాలలో మీది ఏ ఇజం సార్"? అని అడిగిన ప్రశ్నకు అన్నగారు నవ్వి "ఏ ఇజం అయినా మానవాళి అభివృద్ధి కొరకే కదా బ్రదర్ మాది హ్యూమనిజం" అంటూ రాజకీయాలలో మానవతావాదాన్ని ప్రదర్శించిన మొట్టమొదటి ప్రజానాయకుడు అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి.జనార్ధన్

### మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



### రీసెర్చ్ స్కాలర్‌గా...

ప్రొ॥ డి.యల్. నారాయణ గారి దగ్గర ఆచార్య ఎన్.జి.రంగా ఆర్థిక విధానాలపై రీసెర్చ్ స్కాలర్‌గా చేరారు మన చంద్రన్న

- టి.డి. జనార్థన్

### యువనేతకు

# జననీరాజనం



చైతన్యరథం

# యానాదులకు అటవీభూములు కేటాయిస్తాం!









వెంకటగిరి: టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అటవీ భూములు డినోటిఫై చేసి యానాదులకు కేటాయిస్తాం. యానాదుల వ్యవసాయ భూముల్లో బోర్లు వేసి సోలార్ మోటార్లు ఏర్పాటు చేస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. వెంకటగిరి నియోజకవర్గం కుల్లూరు క్యాంప్ సైట్ లో యానాది సామాజికవర్గీయులతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... యానాదులు కూడా జగన్ బాధితులే, ఒక్క ఛాన్స్ అన్న జగన్ అందరినీ ముంచేసాడు. యానాదులు కష్ట జీవులు.. కష్టాన్ని నమ్ముకున్నారని మత్స్య కారులుగా, కూలీలుగా, కౌలు రైతులుగా జీవనం సాగిస్తున్నారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు తాండాలను అభివృద్ధి చేసాను. తాండాల్లో మౌలిక వసతులు, రోడ్లు, త్రాగునీరు సౌకర్యం కల్పించాను. ఐటీడిఏ లు ఏర్పాటు చేసిన ఘనత టీడిపి ది. 500 జనాభా ఉన్న తాండాలను పంచాయతీలుగా గుర్తించింది టీడిపి. ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసింది టీడిపి. ఎస్టీలకు వ్యవసాయ భూములు కేటాయించాం. పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చాం. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే యానాదులకు పక్కా ఇళ్లు కట్టిస్తాం.

**యానాదులకు దామాషా ప్రకారం నిధులు**

దామాషా ప్రకారం నిధులు కేటాయించి, కమ్యూనిటీ భవనాలు, స్మశానాలు ఏర్పాటు చేస్తాం. యానాదుల కాలనీల్లో టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సిసి రోడ్లు మంజూరు చేస్తాం. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. కరెంట్ లేని తాండా , గూడెం లకు కరెంట్ సౌకర్యం కల్పిస్తాం. 45 ఏళ్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ ఇస్తానని జగన్ మోసం చేసాడు. మహిళల్ని ఆదుకోవడం కోసం మహాశక్తి పథకాన్ని ప్రకటించాం. 18 ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తాం. 5 ఏళ్లలో 90 వేలు. ప్రతి ఏడాది మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆర్టీసి బస్సు ప్రయాణం ఉచితం. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం. ఇద్దరు పిల్లలు ఉంటే రూ.30 వేలు ఇస్తాం.

**యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత నాది!**

టిడిపి పాలనలో 6 లక్షల ఉద్యోగాలు వచ్చాయి అని వైసిపి ప్రభుత్వం మండలి సాక్షిగా అధికారికంగా ప్రకటించింది. యానాది యువతకి ఉద్యోగాలు , ఉపాధి కల్పించే బాధ్యత నాది. టీడిపి అధికారంలోకి వచ్చిన తరువాత 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. నిరుద్యోగ యువతకు రూ.3 వేల ఆర్థిక సాయం అందిస్తాం. జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎస్టీలకి వచ్చే అనేక సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసింది. నిధులు, విధులు లేని కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. జగన్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించింది. జిఓ.217 తీసుకొచ్చి మత్స్యకారులుగా జీవిస్తున్న యానాదుల పొట్టకొట్టాడు జగన్. టీడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ చెత్త జీఓ ని రద్దు చేసి చెరువుల్లో చేపలు పట్టుకోవడానికి యానాదులకు అవకాశం కల్పిస్తాం. టీడిపి హయాంలో యానాదులకు ఇచ్చిన భూముల్లో పూర్తి హక్కులు కల్పిస్తూ పట్టాలు ఇచ్చాం. జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత అటవీ భూములు అంటూ కొన్ని చోట్ల భూములు వెనక్కి లాక్కున్నారు.

**లోకేష్ ఎదుట యానాదుల ఆవేదన!**

ముఖాముఖి సమావేశంలో లోకేష్ ఎదుట యానాది సామాజికవర్గీయులు తమ సమస్యలను తెలియేస్తూ... జగన్ పాలనలో ఎస్టీ కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి రుణం ఇవ్వలేదు. యానాదుల గ్రామాల్లో కనీసం రోడ్లు, త్రాగునీరు సౌకర్యం కూడా లేదు. కరెంట్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నాం. కమ్యూనిటీ భవనాలు, స్మశానాలు లేక ఇబ్బంది పడుతున్నాం. 45 ఏళ్లకే పెన్షన్ ఇస్తానని జగన్ ఎస్టీ మహిళల్ని మోసం చేసాడు. యానాది యువతకి ఉద్యోగాలు రావడం లేదు. జగన్ ప్రభుత్వం వచ్చిన గత ప్రభుత్వాలు ఇచ్చిన భూములను స్వాధీనం చేసుకున్నారు. గెలిస్తే బోర్లు వేసి సాగుకి నీరు అందిస్తాం అని జగన్ మోసం చేసాడని ఆవేదన చెందారు. టీడిపి ఇంఛార్జ్ కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ... యానాదుల సమస్యలు తెలుసుకోవడానికి లోకేష్ సమావేశం ఏర్పాటు చేసారు. టీడిపి హయాంలోనే ఎస్టీలను ఆదుకున్నాం. ఇళ్లు, మౌలిక సదుపాయాలు కల్పించింది టీడిపియేనని అన్నారు.










చైతన్యరథం

## వెంకటగిరి నియోజకవర్గంలో

# ఉత్సాహంగా యువగళం

**భారీ గజమాలలు, హారతులతో యువనేతకు నీరాజనాలు / దారిపొడవునా ఆత్మీయ స్వాగతం, వినతుల వెల్లువ**







వెంకటగిరి: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనను అంతమొందించడమే యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో ఉత్సాహం సాగుతోంది. పార్టీ కార్యకర్తలు, అభిమానులు నీరాజనాల నడుమ 129వరోజు పాదయాత్ర కుల్లూరు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైంది. దారిపొడవునా యువనేతకు భారీ గజమాలలు, హారతులతో ప్రజలు నీరాజనాలు పట్టారు. మహిళలు, యువకులు, వృద్ధులు గ్రామాల్లోకి ఆత్మీయ స్వాగతం పలుకుతూ తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారు. మరో ఏడాదిలో రాబోయే టిడిపి ప్రభుత్వం అందరి సమస్యలకు పరిష్కారం చూపుతుందని, మీకోసం పనిచేసే చంద్రన్నను సిఎం చేసేందుకు సహకరించాలని కోరారు. పాదయాత్ర ప్రారంభానికి ముందు యానాది సామాజికవర్గీయులతో సమావేశమై వారి సాధక బాధకాలు తెలుసుకున్నారు. ముస్లింలు, ఎస్సీ, ఎస్టీలు, వివిధ గ్రామాల ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. కుల్లూరు, మాదన్నగారిపల్లి, వెంకట్రామరాజాపేట, దింతలపాలెం, ఉయ్యాలపాలెం, ఉయ్యాలపల్లి, కొత్తూరుపల్లి క్రాస్ మీదుగా పాదయాత్ర తెగచర్ల క్యాంప్ సైట్ కు చేరుకుంది. 129వరోజు యువనేత లోకేష్ 16.1 కి.మీ. దూరం నడిచారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1654.4 కి.మీ. పూర్తయింది.

















చైతన్యరథం

# కష్టాలు వింటూ.. కన్నీళ్లు తుడుస్తూ...!





**వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు వివిధ వర్గాల ప్రజలనుంచి వినతులు వెల్లువెత్తాయి. అందరి సమస్యలను సావధానంగా విన్న యువనేత రాబోయే చంద్రన్న ప్రభుత్వం మీకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చి ముందుకు సాగారు. 129వరోజు పాదయాత్రలో వివిధ వర్గాల ప్రజలు యువనేతను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు.**

## యువనేతను కలిసిన కుల్లూరు గ్రామ ముస్లింలు

వెంకటగిరి నియోజకవర్గం కుల్లూరు గ్రామానికి చెందిన ముస్లింలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ముస్లింలకు గతప్రభుత్వం రంజాన్ తోఫా అందజేసేది. వైసిపి వచ్చాక రద్దుచేశారు.గతంలో పెళ్లి కానుక కింద 50వేలు ఇచ్చేవారు. ఈ ప్రభుత్వం వచ్చాక లక్ష చేస్తానని చెప్పి మోసగించారు.మా గ్రామ ముస్లింలు నమాజ్ చేసుకోవాలంటే 7కి.మీ వెళ్లాల్సి వస్తోంది. మసీదు నిర్మించాలి.కుల్లూరు గ్రామంలో శ్రీకృష్ణదేవ రాయలు కాలంనాడు తవ్వించిన చెరువు చుట్టూ ముళ్లపొదలతో నిండిపోయింది. శుభ్రపర్చాలి.

నారా లోకేష్ మాట్లాడుతూ...

ముస్లింలకోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రద్దుచేసిన ముస్లిం ద్రోహి జగన్ రెడ్డి.జగన్ కు ముస్లిం మైనారిటీల ఆస్తులపై ఉన్న శ్రద్ధ వారి సంక్షేమంపై లేదు.ముస్లింల కోసం ఖర్చుచేయాల్సిన 5,400 కోట్ల సబ్ ప్లాన్ నిధులను వైసిపి ప్రభుత్వం దారిమళ్లించింది. మసీదు ఆస్తుల పరిరక్షణ కోసం పోరాడిన ఇబ్రహీంను నర్సరావుపేటలో వైసిపి నేతలుదారుణంగా నరికి చంపారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వంలో అమలుచేసిన రంజాన్, దుల్హాన్, విదేశీవిద్య వంటి పథకాలను ఎటువంటి కొర్రీలు లేకుండా అమలు చేస్తుంది. కుల్లూరులో మసీదు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

## మాదన్నగారిపల్లి రైతులు...

వెంకటగిరి నియోజకవర్గం మాదన్నగారిపల్లి, చింతలపాలెం, వెంకట్రామరాజుపేట, సీతారాంపల్లి గ్రామాలకు చెందిన రైతులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.1990లో కలువాయి చెరువు ను బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చేసే క్రమంలో మా గ్రామాల కు చెందిన 542ఎకరాలు నీటమునిగాయి.అప్పటినుంచి ఇప్పటివరకు పరిహారం కోసం కోర్టుల్లో పోరాడి అలసిపోయాం, ఇప్పటివరకు ఒక్కపైసా ఇవ్వలేదు.తిరుపతి ఉప ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి మా గ్రామాల రైతులకు హామీ ఇచ్చి ముఖం చాటేశారు.మీరు అధికారంలోకి వచ్చాక మమ్మల్ని ఆదుకోండి.

నారా లోకేష్ మాట్లాడుతూ...

రాజకీయ లబ్ధికోసం ఇన్ స్టంట్ గా హామీలిచ్చా అవసరం తీరాక పట్టించుకోకపోవడం ముఖ్యమంత్రి జగన్ కు అలవాటుగా మారింది.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా ఒక్క ప్రాజెక్టు నిర్మించక పోగా, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టడం దారుణం.కలువాయి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్వాసితుల పరిహారం విషయమై అసెంబ్లీలో ప్రస్తావిస్తాం.ఈ ప్రభుత్వం న్యాయం చేయకపోతే మేం అధికారంలోకి వచ్చాక పరిహారం అందిస్తాం.

## చింతలపాలెం గ్రామ ఎస్సీ, ఎస్టీలు...

వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గం చింతలపాలెం గ్రామ ఎస్సీ, ఎస్టీలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.పంచాయితీ పరిధిలో ఎస్సీ, ఎస్టీ కాలనీ వాసులకు ఇళ్లు ఇరుకుగా ఉన్నాయి.అన్నదమ్ములు పెళ్లిళ్లు చేసుకుని వేరుకాపురం పెట్టేటప్పుడు నివాసస్థలాలులేక ఇబ్బంది పడుతున్నాం.ప్రస్తుతం ఉన్న నివాస స్థలాలు ఆవాస యోగ్యంగా లేవు.మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ ఎస్సీ, ఎస్టీలకు నివాసస్థలాలు అందజేసి, మా సమస్యను పరిష్కరించండి.

నారా లోకేష్ మాట్లాడుతూ...

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి పేదల గూడుపై ఎటువంటి శ్రద్ధ లేదు.సెంటుపట్టా పేరుతో ఆవాసయోగ్యం కాని స్థలాలను అంటగట్టి రూ.7వేల కోట్లు దోచుకున్నారు. నిజమైన పేదలకుగాకుండా తమ పార్టీవారికి మాత్రమే ఆ స్థలాలు కూడా ఇచ్చుకున్నారు.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చింతలపాలెం ఎస్సీ, ఎస్టీలకు ఇళ్లస్థలాలతో పాటు ఇళ్లు నిర్మించి ఇస్తాం.

## ఉయ్యాలపల్లి గ్రామస్తులు...

వెంకటగిరి నియోజకవర్గం ఉయ్యాలపల్లి గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా పంచాయతీలో 10వేల మంది జనాభా ఉండగా, 500 ఎకరాల పొలం ఉంది.కానీ పొలాలకు సాగునీరు లేదు, వర్షాలపై ఆధారపడాల్సివస్తోంది. వర్షాలు లేకపోతే గ్రామమంతా వేరే ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సివస్తోంది.సోమశిల నుండి తెలుగుగంగ కాలువ మా గ్రామం నుండి కండలేరు డ్యామ్ కు వెళుతుంది.తెలుగుగంగ కాలువ నుండి కిలోమీటర్ దూరంలో మా గ్రామంలో చెరువుకు లిఫ్ట్ ద్వారా నీరు అందించాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేశారు.రూ.3వేల విలువైన వైరు కొనలేక లిఫ్టు ను మూలపెట్టిన దివాలా కోరు సీఎం జగన్.గత టిడిపి ప్రభుత్వం రైతులకు సాగునీరందరిందించేకు వేలకోట్లరూపాయల వెచ్చించి రాష్ట్రవ్యాప్తంగా లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుచేస్తే, వాటికి కరెంటుబిల్లులు, నిర్వహణ ఖర్చులు చెల్లించలేక పాడు బెట్టారు.తెలుగుగంగ పక్కనే ఉన్నా ఉయ్యాలపల్లి రైతులకు నీరందించకపోవడం దారుణం.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉయ్యాలపల్లి రైతుల సాగునీటి కష్టాలు తీరుస్తాం.

## కోటూరుపల్లి దళితులు...

వెంకటగిరి నియోజకవర్గం కోటూరుపల్లి గ్రామ దళితులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలోని 200 మంది దళితులు, 200మంది ముస్లింలు గత 40సంవత్సరాలుగా నివసిస్తున్నాం. గ్రామ శివార్లలో పోరంబోకు భూమిని సాగుచేసుకుని జీవిస్తున్నాం. అయితే మాకు ఈ భూమిపై ఎటువంటి హక్కులు గానీ, పట్టాలు గానీ లేవు.మీరు అధికారంలోకి వచ్చాక మేం సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇప్పించండి.

నారా లోకేష్ మాట్లాడుతూ...

ముఖ్యమంత్రి జగన్ కు దళితుల ఓట్లపై తప్ప దళితులపై ప్రేమలేదు.రాష్ట్రలో 12వేల ఎకరాల దళితుల భూమిని జగన్ ప్రభుత్వం లాక్కొని తీరని ద్రోహం చేసింది.టిడిపి ప్రభుత్వ హయాంలో భూమి కొనుగోలు పథకం కింద దళితులకు 5వేలఎకరాలు కొనుగోలు చేసి పేద దళితులకు అందజేశాం.టిడిపి అధికారంలోకి వచ్చాక కోటూరు పల్లిలో వాస్తవ అనుభవదారులను గుర్తించి పట్టాలు అందజేస్తాం.

## తెగచర్ల గ్రామస్తులు...

వెంకటగిరి నియోజకవర్గం తెగచర్ల గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామ పొలాల్లో వర్షాధారంపై ఆధారపడి పంటలు పండిస్తున్నాం.తీవ్ర అనావృష్టి పరిస్థితుల నేపథ్యంలో మా గ్రామస్తులు సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు.మా గ్రామం సమీపం నుండి వెళ్లే సోమశిల స్వర్ణముఖి లింక్ కెనాల్ ను ఆనుకొని వందలాది ఎకరాల భూమి ఉంది.ఎస్ఎస్ఎల్ సి ని పూర్తిచేసి లిఫ్ట్ ల ద్వారా మా పంచాయితీలోని చెరువులకు నీళ్లందించినట్లయితే మా ప్రాంతం సస్యశ్యామలమై వలసల నివారణ సాధ్యమవుతుంది.మా గ్రామ ఎస్సీ కాలనీలోని ఎంపిపిఎస్ పాఠశాలను పక్కనున్న పాఠశాలలో విలీనం చేయడం వల్ల, డ్రాపౌట్స్ పెరిగి విద్యకు దూరమవుతున్నారు.భూమిలేని పేదలకు భూమి కొనుగోలు పథకం కింద భూమి ఇవ్వాలి.గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉంది. ఈ సమస్య పరిష్కారానికి ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటుచేసి నీరందించాలి.

నారా లోకేష్ మాట్లాడుతూ...

సీమప్రజలకు తాగు, సాగునీరు అందించని రాయలసీమ ద్రోహి జగన్మోహన్ రెడ్డి.జగన్ నిర్వాకం కారణంగా గత నాలుగేళ్లుగా లక్షలాది రాయలసీమ ప్రజలు పొట్టచేత బట్టుకొని పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మిషన్ రాయలసీమను అమలుచేసి సీమ ప్రజల కష్టాలను తీరుస్తాం. అధికారంలోకి వచ్చాక సోమశిల-స్వర్ణముఖి లింక్ కెనాల్ పూర్తిచేసి, సమీప గ్రామాల ప్రజలకు నీరందిస్తాం.వాటర్ గ్రీడ్ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం.





చైతన్యరథం

### పి-4 తరహా విధానాలతో 2047 నాటికి

# విశ్వవిజేతగా భారత్!





హైదరాబాద్: సంపద సృష్టే కాకుండా దాన్ని అన్ని వర్గాలకు పంచడం ద్వారా పేదలు ధనికులుగా మారుతారు, పీ4 వంటి విధానాలతో ఇండియా 2047 నాటికి ప్రపంచ నెంబర్ 1 లేదా నెంబర్ 2 దేశంగా నిలుస్తుందని గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్ ఫర్మేషన్ (జిఎఫ్ ఎస్ టి)చైర్మన్, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. పాలసీల రూపకల్పన, రీసెర్చ్, నాలెడ్జి షేరింగ్ అనే అంశాలపై అధ్యయనం చేస్తున్న జిఎఫ్ఎస్ టి డీప్ టెక్నాలజీస్ పేరుతో హైదరాబాద్ ఐటీసి కోహినూర్ హెూటల్ లో శనివారం వివిధరంగాల ప్రముఖులతో సదస్సు నిర్వహించింది. సదస్సులో సంస్థ చైర్మన్ హెూదాలో పాల్గొన్న చంద్రబాబు మాట్లాడుతూ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ పూర్ టు రిచ్ అనేది నా మనసుకు దగ్గరైన కార్యక్రమం... నాడు పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ అనేది ఉంది. ఇప్పుడు నేను పీ4 అంటున్నాను. అంటే పీపుల్ పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ అనేది రావాలి.

టెక్నాలజీ సమర్థంగా వినియోగించుకుంటే వ్యక్తులు, ప్రభుత్వాలు, సంస్థలు.... ఎవరైనా సరే మంచి ఫలితాలు పొందుతారు. తాను మొదటి సారి ముఖ్యమంత్రి అయిన సమయంలో భవిష్యత్ లో ఐటీ లో ఉన్న అవకాశాలను గుర్తించానన్నారు. హైదరాబాద్ లో హైటెక్ సిటీ కట్టడంతో పాటు.... ప్రపంచ వ్యాప్తంగా తిరిగి వివిధ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడాను. భారతీయులకు ఉన్న సమర్థతల గురించి విస్తృతంగా ప్రచారం చేశాను. కంపెనీలకు ఇక్కడ ఉన్న మానవ వనరుల గురించి చెప్పాను. మనకు ఇంగ్లీష్ లో, మ్యాథ్స్‌లో ఉన్న సమర్థత, ప్రావీణ్యత గురించి వివరించాను. అదే సమయంలో ట్రిపుల్ ఐటీతో సహా పెద్ద సంఖ్యలో ఇంజనీరింగ్ కాలేజీలు ప్రారంభించాను. తద్వారా పెద్ద ఎత్తున ఐటీ రంగ నిపుణులు అందుబాటులోకి వచ్చారని చంద్రబాబు



అన్నారు. అయితే కొన్ని సమస్యలు తీవ్ర ఇబ్బంది కరంగా ఉండేవి. నాడు ఒక ఫోన్ కాల్ మాట్లాడాలి అంటే కూడా గంటలు, రోజులు పట్టేది.... ఇవన్నీ కంపెనీల ఏర్పాటుకు ఆటంకాలుగా ఉండేవి. అప్పుడే ప్రధాని వాజ్ పేయితో మాట్లాడి డీ రెగ్యులేషన్ ఇన్ టెలికమ్యూనికేషన్ విధానాన్ని తీసుకువచ్చాను.దాంతో సెల్ ఫోన్ ల రాకకు నాంది పడింది. తద్వారా ఫోన్లు అందరికీ అందుబాటులోకి వచ్చాయి. అనంతరం బిల్ గేట్స్ తో మాట్లాడి మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలను తీసుకువచ్చానని చంద్రబాబునాయుడు చెప్పారు.

**2047 నాటికి ప్రపంచ నెంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా భారత్**

భారత దేశానికి ఉన్న అనేక బలాల కారణంగా 2047 నాటికి ప్రపంచ నెంబర్ 1 ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా మారుతుంది. విధాన నిర్ణేతలు సాంప్రదాయ పద్ధతుల్లో ఆలోచిస్తే మంచి ఫలితాలు రావు. చాట్ జిపిటి, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి సాంకేతికతను మనం సమర్థ వంతంగా ఉపయోగించుకోవాలి. మితిమీరిన టెక్నాలజీ వల్ల ఉద్యోగ భద్రతకు ప్రమాదం అనే వాదన తప్పు. ఉద్యోగ కల్పనలకు సాకేంతిక కొత్త మార్గాలను, అవకాశాలను సృష్టిస్తుంది. ఇటువంటి టెక్నాలజీ వల్ల కొన్ని సమస్యలు ఉన్నాయి అని వాటిని మనం దూరంగా పెట్టలేం. వాటిని నిలువరించే ప్రయత్నం చేసినా అది ఫలించదు. బయోటెక్నాలజీని నేను ప్రమోట్ చేసినప్పుడు కూడా అనేక ప్రశ్నలు వేశారు. కానీ నాడు దాన్ని ప్రమోట్ చేయడం వల్లనే నేడు కోవిడ్‌కు వ్యాక్సిన్ తీసుకురాగలిగారు. నేను విజనరీగా ఉండడం వల్ల సమాజానికి మంచి జరుగుతుంది...కానీ నన్ను అప్పుడు అర్థం చేసుకోకపోవడం వల్ల నాకు మాత్రం రాజకీయంగా నష్టం జరిగింది. పాలసీల ద్వారా లబ్దిపొందిన వర్గాలు, ప్రజలు.....సమాజానికి తిరిగి ఇవ్వడంలో భాగస్వాములు కావాలి. కానీ ఎందుకో లబ్ది పొంది ఆయా వర్గాలు ఆమేర చొరవ చూపడం లేదు. డిజిటల్ కరెన్సీ రావాలి అనేది నా బలమైన కోరిక. పెద్ద నోట్లను రద్దు చేయాలి. తద్వారా మనీ లాండరింగ్, బ్లాక్ మనీ సహా అన్నిటికీ చెక్ పడుతుంది. అప్పుడు ప్రభుత్వాల ఆదాయాలు పెరుగుతాయి. తద్వారా పేద ప్రజలపై ప్రభుత్వాలు పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు పెట్టవచ్చు. సమర్థవంతమైన నాయకత్వంతోనే కుటుంబంలో అయినా, రాష్ట్రంలో అయినా, దేశంలో అయినా మార్పు వస్తుంది. రాజకీయాల్లోకి మంచి వ్యక్తులు రావాలి..... అన్ని వర్గాల ప్రజలు ఓటింగ్ కు రావాలి. ఓటింగ్ పెరగడానికి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. తద్వారా దేశానికి మంచి నాయకత్వం అందుతుంది. మంచి ఫలితాలు వస్తాయి. పూర్ టు రిచ్ అనేది నా మనసుకు దగ్గరైన కార్యక్రమం. నాడు పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ అనేది ఉంది...ఇప్పుడు నేను పీ4 అంటున్నాను. అంటే పీపుల్ పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ అనేది రావాలి. సంపద సృష్టే కాకుండా దాన్ని అన్ని వర్గాలకు పంచేలా పాలసీ లు ఉండాలి. తద్వారా పేదలు ధనికులుగా మారుతారు. పీ4 వంటి విధానాలతో ఇండియా 2047 నాటికి ప్రపంచ నెంబర్ 1 లేదా నెంబర్ 2 దేశంగా నిలుస్తుంది. పేదలకు అండగా నిలవడం అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా మారాలి. అందుకు అవసరమైన పాలసీలు ప్రభుత్వాలు తీసుకురావాలి. తద్వారా పేదరికం లేని సమాజం సిద్ధిస్తుంది. సాంకేతికత మిళితంగా వివిధ రంగాలకు సంబంధించి 10 పబ్లిక్ పాలసీలు తీసుకు రావాలి. ఆరోగ్యం, విద్య, విద్యుత్, వ్యవసాయం, ఏఐ, ఐఓటీ, క్వాంటమ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, సర్వర్ పాలసీ వంటి రంగాల్లో కొత్త పాలసీల రూప కల్పన జరగాలని చంద్రబాబునాయుడు ఆకాంక్షించా రు. ఈ కార్యక్రమంలో స్పాట్ ఫ్లోక్ సీఈఓ శ్రీధర్ శేషాద్రి,గోనార్త్ వెంచర్స్ సీఈఓ సంజయ్ జస్రాని, ఇ అండ్ వై డైరెక్టర్ శ్రీరాం అయ్యర్, ఇ అండ్ వై పార్టనర్ రాందేశ్ పాండే, విజ్ గ్లోబల్ హెడ్ సతీష్ లక్కరాజు చర్చలో పాల్గొన్నారు. మారిటైం గేట్ వే పబ్లిషర్ రాం ప్రసాద్ కార్యక్రమానికి సమన్వయ కర్తగా వ్యవహరించారు. చంద్రబాబునాయుడు చైర్మన్‌గా వ్యవహరిస్తున్న జీఎఫ్ఎస్టీ సంస్థ.. విధానాల రూపకల్పన, పరిశోధన, నాలెడ్జ్ షేరింగ్ అనే అంశాలపై పనిచేస్తోంది. మన దేశం స్వాతంత్ర్యం సాధించుకుని 2047కి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా అప్పటికి భారత దేశాన్ని ప్రపంచంలో నెంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి తీసుకురావాల్సిన పాలసీలు, టెక్నాలజీ పాత్రపై సదస్సులు, చర్చలు నిర్వహిస్తోంది. అందులో భాగంగానే శనివారం డీప్ టెక్నాలజీస్ అం శంపై సదస్సు నిర్వహించారు. ఈ ఏడాది ఇంకా లాజిస్టిక్స్, ఫార్మా అండ్ హెల్త్ కేర్ సెక్టార్లపై సదస్సులు జరపనుంది.

## ఐటీ విప్లవాన్ని అందిపుచ్చుకున్న తెలుగు యువత



నాడు ఐటీ విప్లవాన్ని తెలుగు జాతి సమర్థవంతంగా ఉపయోగించుకుంది. మరోవైపు మెరికల్లాంటి యువత అవకాశాలను అందిపుచ్చుకుని దేశ విదేశాల్లో విస్తరించారు. నేడు విదేశాల్లో నాలెడ్జ్ ఎకానమీ ద్వారా భారతీయులు, తెలుగు వారు ఉన్నత స్థానాల్లో ఉన్నారు. ఒకప్పుడు మైక్రోసాఫ్ట్ లో ఉద్యోగిగా ఉన్న సత్య నాదెళ్ల...నేడు ఆ సంస్థకు సీఈవో అయ్యారు. ఇప్పుడు టెక్నాలజీ ఉన్నత స్థితిలో ఉంది. దీన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి.

పేదరిక నిర్మూలనకు సాంకేతికతను ఎలా సద్వి నియోగం చేసుకోవాలి అనేది చర్చించాలి. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి కృషి జరగాలి. ఇటువంటి సదస్సులు, జిఎఫ్ఎస్టీ వంటి వేదికలు దానికి ప్రణాళికలు రూపొందించాలి. 1991లో తెలుగు వ్యక్తి, నాటి ప్రధాని పీవీ నరసింహారావు ప్రారంభించిన ఆర్థిక సంస్కరణలు ద్వారా దేశం అనేక అవకాశాలను అందిపుచ్చుకుంది. నేను ముఖ్యమంత్రి అయిన తరువాత పీపీపీ విధానాన్ని ప్రమోట్ చేశాను. మలేషియాలో రోడ్లు చూసి జాతీయ రహదారుల నిర్మాణానికి నాటి ప్రధానికి ప్రతిపాదనలు ఇచ్చాను. కేంద్రం డబ్బులు వెచ్చించే అవసరం లేకుండా రోడ్ల నిర్మాణంపై ప్రతిపాదనలు ఇచ్చి ప్రధానిని ఒప్పించాను. స్వర్ణ చదుర్భుజి ప్రాజెక్ట్ ద్వారా తడ నుంచి చెన్నై వరకు మొట్టమొదట పీపీపీ విధానంలో రోడ్లు వేశాం. తరువాత కాలంలో ఈ విధానంతో జాతీయ రహదారుల రూపురేఖలే మారిపోయాయి. ఇదే విధానాన్ని రాష్ట్ర రహదారుల నిర్మాణంలో కూడా తీసుకువచ్చాం. మంచి ఫలితాలు వచ్చాయి. అనేక సవాళ్లను ఎదుర్కొని విద్యుత్ రంగంలో సంస్కరణలను తీసుకువచ్చాను. టెక్నాలజీ కారణంగా ఎండ్ల బండ్ల నుంచి డ్రైవర్ లెస్ కార్‌ల వైపు మనం ప్రయాణం చేస్తున్నాం. టెక్నాలజీ, పాలసీల సమర్థ అమలు ద్వారా పేదరికం లేని సమాజం నిర్మించవచ్చు. సమాజంలో సమూల మార్పులు తేవచ్చు. అదే తన జీవిత లక్ష్యమని చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు.

చైతన్యరథం

# యువగళం చిత్రమాలిక















చైతన్యరథం

## దశావతారాన్ని మించిన..

# కరకట్ట కమల్ యాక్షన్!

కరకట్ట కమల్ వేషం..
**వందల కోట్లకి మోసం**



- మంగళగిరిలో వైసీపీ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి నిల్-అవినీతి ఫుల్
- అడ్డంగా దోచేసి తాడేపల్లి ప్యాలెస్‌కి కప్పం కట్టని కరకట్ట కమల్
- ఎమ్మెల్యేని దూరం పెట్టిన ముఖ్యనేత.. మొఖం చాటేసిన సలహాదారుడు

మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి. ఆయన వేషాలు చూసి బయట ప్రాంతాల వాళ్లు మోస పోతుంటారు. ఆవులు కాస్తూ, బర్రెలు మేపుతూ, గొర్రెలని ఎత్తుకుంటూ ఆయన వేసే వేషాలన్నీ వందల కోట్లలో చేసే మోసాలకి కవరింగ్ అనేది మంగళగిరి నియోజకవర్గంలో ప్రజలకి తెలిసిన వాస్తవం. మంగళగిరి నియోజక వర్గం ఎమ్మెల్యేగా రెండోసారి ఎన్నిక కావడం, తన పార్టీ అధికారంలోకి రావడంతో దోచి దాచుకోవడంలో బిజీ అయిపోయారు ఆర్కే. అభివృద్ధి పనులను మరిచిన ఎమ్మెల్యే విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతూ నియోజక వర్గంలో అవినీతికి బ్రాండ్ అంబాసిడర్‌గా నిలివారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అయితే వందలకోట్లు దోపిడీకి పాల్పడుతూ, తాడేపల్లి ప్యాలెస్‌లోని ముఖ్యనేతకి ఇవ్వాల్సిన వాటా ఇవ్వకపోవడంతో వారు దూరం పెట్టారు. అయినా అంతా నా ఇష్టం. దోచిందంతా నా కష్టం అంటూ చెలరేగిపోతున్నాడు. నామ మాత్రపు అనుమతితో ఉండవల్లి కొండను తొలిచేసి వంద కోట్లకి పైగానే దోపిడీకీ పాల్పడ్డారు. ఉండవల్లి క్వారీలో అక్రమాలపై ఆధారాలతో ఫిర్యాదులు చేసినా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అవినీతి అనకొండ ఆర్కే అనుచరులు నీరుకొండలో అక్రమ మట్టి తవ్వకాలలో వాటాలు కుదరక కొట్టు కున్నారు. దీనిపై కేసులు నమోదైనా, ఎమ్మెల్యే ఆదేశాలతో ఎక్కడి కేసులు అక్కడే గప్ చుప్ అయిపోయాయి. సీజ్ చేసిన ట్రాక్టర్లు ఏమయ్యాయో! కోట్లలో తవ్వుకుపోయిన మట్టి కోట్ల కట్టలు ఏ కరకట్ట కమల్ ఇంటికి చేరాయో అంతా మౌనం దాల్చేశారు. చక్కగా ఉన్న మంగళగిరి గౌతమ బుద్ధా రోడ్డు వెడల్పు పేరుతో జరిగింది అభివృద్ధి కాదు, అతి పెద్ద స్కామ్ అని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. టెండర్ లేకుండా డివైడర్ తొలగింపు పనులు చేపట్టడం, మట్టి మాయం చేయడం, బినామీ కాంట్రాక్టరుని పెట్టి ఎమ్మెల్యే పనులు చేయించడంతో కోట్ల రూపాయలు అవినీతి జరిగిందనే మంగళగిరిలో జోరుగా చర్చ సాగుతోంది. గౌతమ బుద్ధా రోడ్డు వెడల్పు పనుల్లో చేతివాటంకి నిదర్శనం ఎమ్మెల్యే ఆఫీసు ముందు రోడ్డు అధ్వానంగా వేయడమే. సొంత ఆస్తుల విలువ పెంచడం కోసమే ముడుపులు తీసుకొని ఆత్మకూరులో 70కి పైగా గృహాలు తొలగించడం, కుంచనపల్లి-ప్రాతూరు రోడ్డు వెంబడి కుటుంబాలను బయటకు నెట్టి ఆ చుట్టూ ఉన్న వెంచర్ల వారి వద్ద నుంచి కోట్లలో వసూలు చేయడం ఎమ్మెల్యే అవినీతికి పరాకాష్ట. రామకృష్ణా వెంచర్ పై కేసులు పెట్టి ముడుపులు అందాక ఆ కేసులు వెనక్కి తీసుకోవడం ఆర్కే స్టైల్ దందా. ప్రకాష్ నగర్ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ల విలువలు పెంచడానికి స్పెన్సర్ వద్ద నుండి తాడేపల్లి వరకు ఆక్రమణ తొలగింపు పేరుతో కోట్లలో వసూలుకి పాల్పడింది కరకట్ట కమల్ గ్యాంగ్. ఇప్పటం గ్రామంలో ఒట్టి మట్టి తవ్వకాల్లోనే కోట్లు కమీషన్ దండుకున్న ఎమ్మెల్యే బాగోతం వైసీపీ నేతలే బట్టబయలు చేశారు. గిరి ప్రదక్షిణ కోసం రోడ్డు వేస్తున్నామని ప్రచారం చేసుకుని ..ఎర్రమట్టిని కోట్లకి అమ్ముకున్న మహానటుడు మంగళగిరి ఎమ్మెల్యే. కాజ గ్రామంలో 20 ఎకరాలలో మట్టిని తవ్వించిన ఎమ్మెల్యే రూ.10 కోట్ల అవినీతికి పాల్పడ్డారు. గొడవర్రు, గుండిమెడ గ్రామాల్లో ఆర్కే గ్యాంగ్ సాగించిన ఇసుక దందాతో కోట్లు వెనకేసుకుంటే... వీరు తవ్విన గుంతల్లో పడి అనేక మంది పిల్లలు చనిపోయినా.. కరకట్ట కమల్ ఇసుక మాఫియా కార్యకలాపాలు ఆగలేదు. చివరికి ఎమ్మెల్సీ పదవి కూడా కోట్లకి అమ్ముకున్న ఘనచరిత్ర ఎమ్మెల్యే సొంతం. ఇసుక, మట్టి, గ్రావెల్ మాఫియాలు ఎమ్మెల్యే కనుసన్నల్లో నడుస్తున్నాయని, వందల కోట్లు కొల్లగొట్టారని ముఖ్యనేతకి వైసీపీ నేతలే ఉప్పందించారు. దీంతో తాడేపల్లి కప్పం చెల్లించాలని మంగళగిరి ఎమ్మెల్యేకి తాఖీదులు అందాయి. అప్పటి నుంచే అటువైపే చూడకుండా..దోపిడీని మరింత తీవ్రం చేసి దాచుకునే పనిలో నిమగ్నమయ్యారు మంగళగిరి మహానటుడు ఎమ్మెల్యే ఆర్కే.

















# టిడ్కో ఇళ్ళు నేనే కట్టించానని బైబిల్‌పై జగన్ ప్రమాణం చెయ్యగలరా?

ఎన్టీఆర్ పుట్టిన గడ్డ అయిన గుడివాడకు చంద్రబాబు ఏమీ చేయలేదు. గుడివాడలో పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టించలేదు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో 8,912 టిడ్కో ఇళ్లను నిర్మించి ఇచ్చినట్లు సీయం జగన్ రెడ్డి గుడివాడ సభలో చెప్పడం ప్రపంచ మంత అబద్ధం.నిజంగా గుడివాడలోనే కాదు రాష్ట్రంలో కట్టించిన టిడ్కో ఇళ్ళను అన్నిటిని నేనే కట్టించానని తాను కొలిచే పవిత్ర గ్రంధం బైబిల్ ప్రమాణం చేసి జగన్ రెడ్డి చెప్పగలరా? నిజంగానే తెలియని వారు జగన్ ప్రభుత్వం నాలుగేళ్లలోనే టిడ్కో ఇళ్లు కట్టించిందని నమ్మవచ్చు.అబద్ధాలతో జనాన్ని బురిడి కొట్టించడంలో జగన్ నైపుణ్యం అనితర సాధ్యం. కూల్చడం, విడగొట్టడం, చెడగొట్టడం, విధ్వంసం చెయ్యడం, అబద్ధాలు, అహంకారం, అరాచకం, అవినీతి జగన్ రెడ్డి ఆభరణాలు. అధికారం కోసం ఏ అడ్డమైన అబద్ధాల గడ్డి తినడానికి అయినా వెనకాడడు. జగన్మాయలు, అబద్ధాలను ఎప్పటి కప్పుడు విపులంగా ప్రజలు విశ్లేషించు కోవాలి. ఎందుకంటే అబద్ధాన్ని అబద్ధం అని విసుగు లేకుండా చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది జగన్ పాలనలో..ఇటువంటి అబద్ధాలను అడ్డుకోక పోతే ప్రజల భవిష్యత్తు మరోసారి అంధకార మౌతుంది.కావునా రాబోయే ప్రమాదాన్ని పసిగట్టి సామాన్య పౌరులు తమ ఇంగిత జ్ఞానాన్ని ఉపయోగించి. విజ్ఞత ప్రదర్శించాల్సిన సమయం వచ్చింది. ప్రజల్లో మార్పు వస్తే తప్ప ఇటువంటి మాయలు, అబద్ధాలు అడ్డుకోవడం సాధ్యపడదు. సియం జగన్మోహన్ రెడ్డి తన అధికారాన్ని కాపాడుకోవడానికి నానా అవస్థలు పడుతూ బరితెగించి నగ్నంగా అబద్ధాలు చెబుతున్నారు. అబద్ధాలే జగన్ రాజకీయ ప్రాణ వాయువు. అబద్ధాలు,ఏడుపుల తో తప్ప ఒడుపుగా ఓట్లు రాబట్టిన చరిత్ర జగన్ కి లేదు.ఆయన ఒక శాపం వుంది నిజం చెబితే తల వెయ్యి ఒక్కలు అవుతుందని అందరూ అంటుంటారు. గత తెలుగుదేశం ప్రభుత్వం టిడ్కో ఇళ్లను 80శాతం నుంచి 90 శాతం వరకు పూర్తి చేసింది. కానీ జగన్ రెడ్డి టిడ్కో ఇళ్లను నేనే నిర్మించానని జగన్ చెప్పుకొవడం చూస్తే ఎవడికో పుట్టిన బిడ్డను తన బిడ్డగా చెప్పుకొన్నచందంగా వుంది. గత ప్రభుత్వం పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని చెప్పడం అంటే అది నాలుకనా, ఇంకా ఏదన్నా అన్న అనుమానం వస్తుంది. నాలుగేళ్ల జగన్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క టిడ్కో ఇల్లు నిర్మించలేదు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కట్టిన ఇళ్లను ప్రారంభిస్తూ ఆ ఇళ్లను నేనే కట్టాను అని జగన్ చెప్పుకోవడం ఆయన మరుగుజ్జు రాజకీయానికి నిదర్శనం. సిగ్గు విడిచిన వాడు సిగ్గెరగడట? బరితెగించిన వాడు బతుకేరగడట ఆ సామెతగా వుంది జగన్ రెడ్డి తీరు. రాష్ట్రంలో పట్టణ పేదలకు పక్కా భవనాలను నిర్మించి ఇవ్వాలని గత తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయించి, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతోపాటు వీటిని చేపట్టింది. అప్పటి మునిసిపల్ మంత్రి టిడ్కో ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ చూపించి పట్టణాల శివార్లలో షీర్ వాల్ టెక్నాలజీతో అపార్ట్‌మెంట్లు నిర్మించడం జరిగింది. వాటిని టౌన్ షిప్ లా మార్చేందుకు గత ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేసింది. శాచురేషన పద్ధతిలో దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుడికి ఇల్లు మంజూరు చేసింది. వీటిని మూడు కేటగిరీల్లో నిర్మించారు. 300 చదరపు అడుగుల విస్తీర్ణమున్న ఇంటికి రూ.500 డిపాజిట్ చెల్లిస్తే చాలు.ఇక కొంత సొంత డబ్బు ఖర్చు పెట్టుకోగలిగే శక్తి ఉన్న వారు రూ.50వేలు భరిస్తే 365 చదరపు అడుగుల ఇంటిని,రూ.లక్ష కడితే 430 చదరపు అడుగుల విస్తీర్ణమున్న ఇంటిని ఇవ్వాలని నిర్ణయించారు.గత ప్రభుత్వం 1.43 లక్షల 300 చ.అడుగుల ఇళ్లు పూర్తి చేసింది. 365 చ.అ. ఇళ్లు 44వేలు, 430 చ.అ. విస్తీర్ణమున్న ఇళ్లు 74వేలు నిర్మించింది. మొత్తం 2,.62,216 లక్షల ఇళ్ల నిర్మాణాలు గత ప్రభుత్వం హయాంలోనే వందశాతం పూర్తయ్యాయి. మరో 8 లక్షల టిడ్కో ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో 80 శాతం 90 శాతం వరకు పనులు పూర్తయ్యాయి. జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే చేసింది ఏమిటంటే రివర్స్ టెండరింగ్ పేరుతో టిడ్కో ఇళ్ల పనులు నిలిపివేసి, అందంగా తన పార్టీ రంగులు వేశారు. 80నుంచి 90 శాతం పనులు జరిగిన టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి పంపిణీ చేస్తే గత ప్రభుత్వానికే మంచి పేరు వస్తుందన్న దుర్బుద్ధితో టిడ్కో ఇళ్ల ప్రాజెక్టును రివర్స్ చేశారు. షీర్‌వాల్ టెక్నాలజీతో నాణ్యమైన పనులు చేయబట్టి ఇళ్లు గట్టిగా అలాగే ఉన్నాయి. లేకపోతే.ఈ నాలుగేళ్లలో అవి ఎప్పుడో శిథిలమయ్యేవి. టిడ్కో ఇళ్ల సముదాయాల్లో ఇప్పటికీ మౌలిక సదుపాయాలు పూర్తి చేయలేదు. గుడివాడలో నిర్మించిన 8 వేల టిడ్కో ఇళ్లలో 6 వేల ఇళ్లకు కనీసం వాటర్ సప్లయి కూడా లేదు.అయినా సరే. నాలుగు ఇళ్ళు పంచిపెట్టి.ఆ పేరుతో ఒక సభ పెట్టి. వంద అబద్ధాలు చెప్పి, చంద్రబాబును బూతులు తిట్టి కొందరినైనా నమ్మించి అధికారంలోకి రావాలని ఆరాట పడ్డాడు జగన్ రెడ్డి. అధికారంలోకి రావడమే లక్ష్యంగా జగన్ రెడ్డి టిడ్కో ఇళ్లపైనా అనేక హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక అన్నీ అటకెక్కించారు. సెంటు పట్టా పేరుతో ప్రవేటు భూములు కొనుగోలు చేసి రూ 7 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారు. అయిదేళ్లలో 25 లక్షల ఇళ్ళు కడతామని ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి ఈ నాలుగేళ్లలో నాలుగులక్షల ఇళ్ళు కట్టిన దాఖలాలు. రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ళు కాదు వూళ్లు కడుతున్నామని సొంత మీడియాలో డబ్బాలు కొట్టుకొన్నారు. రాష్ట్రంలో 17 వేల జగనన్న కాలనీలు నిర్మాణం వున్నాయన్నారు. ఎక్కడ ఏ ఏకాలనీ నిర్మించారో చూపించగలరా జగన్ రెడ్డి? తన జగన్మాయలు తెలుసుకోకుండా తాను చెప్పిన అబద్ధాలు నమ్మి తనకు ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టిన ప్రజలంటే జగన్ కు లోకువగా కనిపిస్తున్న ట్లుంది. తన నిజ స్వరూపం తెలుసుకోకుండా ముఖ్యమంత్రిని చేసిన అమాయక ప్రజలకు ఏమైనా చెప్పవచ్చునన్న ధీమా జగన్ రెడ్డిలో పెరిగిపోయింది. అందులో భాగంగానే పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం అంటూ పేద ప్రజలను రెచ్చగొట్టి వెర్రివెంగళప్పలను చేద్దామను కొంటున్నారు జగన్ రెడ్డి. అందుకే ఆయన ప్రతి బహిరంగ సభలో పచ్చి అబద్ధాల వరద పారిస్తున్నారు. కానీ జనం ఎల్లకాలం వెర్రి వాళ్ళు కాదు .ప్రతిపక్షనాయకుడుగా ఉన్నప్పుడు చెప్పిన మాటలను ప్రజలు మర్చిపోయి ఉంటారని, మరోసారి ముఖ్యమంత్రిగా ప్రజలను దగా చేసే ప్రయత్నాలు మొదలెట్టారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి నోటికొచ్చిన అబద్ధాలు చెబుతూ, చంద్రబాబు పై పిచ్చి విమర్శలు చేస్తున్నారు. ఉత్తుత్తి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. ఎన్నికలు దగ్గరకు వస్తుండటంతో గత ప్రభుత్వం కట్టిన టిడ్కో ఇళ్లను తాను కట్టినట్లు చెప్పుకొని లబ్ధిదారులకు అప్పగిస్తున్నారు. ఎక్కడ సభ పెట్టినా ప్రతి పక్ష నాయకుడు చంద్రబాబు ను తిట్టడం తప్ప తన నాలుగేళ్ల పాలనలో తాను ఏం చేశానన్నది మాత్రం చెప్పలేని దుస్థితి జగన్ రెడ్డిది. పైగా తాను పాలనలో విప్లవాత్మక మార్పులు తెచ్చాడట.మరి విప్లవాత్మక మార్పులు తెస్తే తమరు బయటికి వస్తే దుకాణాలు మూసివెయ్యడం,పరదాలు కట్టడం,చెట్లు నరికి వెయ్యడం, రోడ్లు మూసివెయ్యడం, వూళ్లను, పట్టణాలను దిగ్బంధిస్తూ కర్ఫ్యూ వాతావరణాన్ని కల్పిస్తూ పోలీసులు జనజీవనాన్ని ఎందుకు నరక ప్రాయం చేస్తున్నారో జగన్ రెడ్డి సమాదానం చెప్పాలి.గతంలో చాలా మంది ముఖ్యమంత్రులు రాష్ట్రాన్ని పరిపాలించారు. తమరి లాగా దుకాణాలు మూసివేసి,చెట్లు నరికి వేయించి, పరదాలు కట్టుకొని జనంలో తిరగలేదు.పరదాలు కట్టుకొని జనంలో తిరగడానికి జగన్ రెడ్డి సిగ్గు పడాలి. పరదాలు ఎందుకు ఒక బురకా వేసుకొని తిరిగితే పోలేదా అంటున్నారు ప్రజలు. ఏది ఏమైనా ఒకటో నెంబర్ నేరస్థుడు పాలకుడైతే పరిపాలన ఇలానే వుంటుంది.టిడ్కో ఇళ్ల పై అబద్ధాలు చెప్పి వెళ్ళి పోవడం కాదు. ధైర్యం వుంటే నిజంగా గుడివాడలోనే కాదు రాష్ట్రంలో కట్టించిన టిడ్కో ఇళ్ళను నేనే కట్టించానని తాను కొలిచే పవిత్ర గ్రంధం బైబిల్ ప్రమాణం చేసి జగన్ చెప్పాలిన అవసరం వుంది ?



## రాష్ట్ర సహకారరంగంలో...

# రూ.5వేల కోట్ల దోపిడీ

- కిందిస్థాయి వైసీపీ నేతనుంచి ముఖ్యమంత్రి వరకూ భాగస్వాములే
- రైతుల సొమ్ముని విచ్చలవిడిగా దోచుకుంటున్నారు
- దర్యాప్తు జరిపించాలని కేంద్ర సహకార మంత్రి అమిత్ షాకు ఫిర్యాదు చేశాం
- అధికార పార్టీ దుర్మార్గాలు, అక్రమాలకు కాపలాగా ఏపీ పోలీస్ వ్యవస్థ
- రాష్ట్రంలో అంతాబాగుందని డీజీపీ చెప్పడం ఎంతమాత్రం సరి కాదు



రాష్ట్రంలో సహకార రంగాన్ని వైసీపీ ప్రభుత్వం దోపిడీ కి అడ్డాగా మార్చుకుందని టీడీపీ నేత, మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా కింది స్థాయి వైసీపీ నేతనుంచి ముఖ్యమంత్రి వరకు అందరూ కలిసి సహకార రంగంలో రూ.5వేల కోట్లు కాజేశారన్నా రు. దీనిపై దర్యాప్తు జరిపించాలని ఇప్పటికే కేంద్రహోం, సహకార శాఖల మంత్రి అమిత్ షాకు ఫిర్యాదు చేశామన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రసహకారరంగంలో జరిగే అవినీతిపై అమిత్ షాతో పాటు, ఈడీకి, అలానే నాబార్డ్ ఛైర్మన్‌కు కూడా ఫిర్యాదుచేశామన్నార. అందరికోసం పనిచేయాల్సిన సహకార వ్యవస్థలో జవాబుదారీతనం లేకుండాచేసి, జేబుదొంగలకు అప్పగించారన్నారు. ఇసుకదందాలో ఎలాగైతే పాలెగాళ్లను నియమించి దోచుకుంటున్నారో, అలానే త్రిసభ్యకమిటీలను నియమించి సహకారసంఘాల్లోని సొమ్మును అధికార పార్టీనేతలు విచ్చలవిడిగా దోచేస్తున్నారు. నాబార్డ్, కేంద్రప్రభుత్వం, ఎన్.సీ.డీ.సీ లు రైతుల కోసం ఇచ్చే సొమ్ము మొత్తం రాష్ట్రంలో పక్కదారి పడుతోంది. కొన్నిజిల్లాల్లో జరిగే దోపిడీపై ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వాన్ని, పాలకుల్ని ప్రశ్నించామన్నారు.

సహకారరంగంలో వందల కోట్ల అవినీతి జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. కిందిస్థాయి వైసీపీనేతలనుంచి అధికారులు, ముఖ్యమంత్రికి వాటాలు వెళ్తు న్నందునే సహకారరంగంలో దోపిడీ ఎక్కువైంది. ఏలూరుజిల్లా టీ.నరసాపురం, చింతల పూడి, కామవరపుకోట, రంగాపురం, సరిపల్లితోపాటు, పలుసొసైటీల్లో దగ్గరదగ్గర రూ. 400 కోట్ల అవినీతి జరిగింది. ఏలూరుసెంట్రల్ బ్యాంక్ లో రూ.17కోట్లు అన్యాక్రాంతం అయ్యాయి. ఏలూరు జిల్లా చింతలపూడి సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, 15సెంట్ల స్థలం తనఖా పెట్టి, 1.5కోట్ల రుణం తీసుకున్నాడు. ఇటీవల గుంటూరు సెంట్రల్ బ్యాంక్ లో డ్వాక్రా మహిళల పేర్లుమార్చి రూ.500 కోట్ల వరకు కాజేసిన వ్యవహారం బయటపడింది.

ముఖ్యమంత్రి సొంతజిల్లాలో విపరీతమైన అవినీతి జరిగింది. కృష్ణాజిల్లా పెడనలో ఒక మహిళ పేరుతోఉన్న 1.80 ఎకరాల భూమిని తనఖాపెట్టి, ఆమెకే తెలియకుండా రుణం తీసుకున్నారు. విశాఖపట్నం సెంట్రల్ బ్యాంక్ లో కోటి రూపాయాలు, వినుకొండలో రూ.2కోట్లు, తూర్పుగోదావరిజిల్లా గండేపల్లి సహకారసంఘంలో రూ.23కోట్లు, కాకినాడ జయలక్ష్మి సహకార బ్యాంకులో రూ.560కోట్లు కాజేశారు. ఈ విధంగా రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నేతలు కొట్టేసిన మొత్తం రూ.5వేల కోట్లకుపైనే ఉండొచ్చునన్నారు. రైతుల సంక్షేమానికి వినియోగించాల్సిన సొమ్ముని తమ సంక్షేమంకోసం వినియోగించుకున్న వైసీపీ దొంగల ఆటకట్టించాల్సిందేనన్నారు.

రాష్ట్రంలోని సహకార సంఘాల్లో జరిగే వేలకోట్ల రూపాయల లావాదేవీలపై ప్రభుత్వం తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏరైతుకి ఎంతరుణమిచ్చారు.. వారు తిరిగి ఎంత చెల్లించారనే వివరాల్ని ప్రభుత్వం తక్షణమే ప్రజలముందు ఉంచాలి. సహకారసంఘాల్లో అక్రమాలకు పాల్పడిన అధికారుల్ని సస్పెండ్ చేసి, విచారణ జరిపించి, తప్పుచేసిన వారిని జైళ్లకు పంపాలని, కేంద్రస్థాయిలో శాఖాపరమైన దర్యాప్తు జరిపించాలని, అలానే ఏళ్లతరబడి సహకారసంఘాల్లో తిష్టవేసిన అధికారుల్ని తక్షణమే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను కేంద్రసహ కారశాఖ మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లాము. తాము లేవనెత్తిన డిమాండ్లపై కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు స్పందించకుంటే, రైతులతోకలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని కన్నా హెచ్చరించారు. సహకార సంఘాల్లో రైతులుఎన్నుకున్న సభ్యులు, కమిటీలు ఉండాలి. కానీ ప్రభుత్వం ఎంపిక చేసిన సభ్యులు, కమిటీలు ఉండటంవల్ల సహకార సంఘాల సొమ్ము పక్కదారి పడుతోంది. రైతులు కూడా వారిభూములు సురక్షితంగా ఉన్నాయోలేదో ఎప్పటికప్పుడు పరిశీలించు కోవాలి. గతంలో తాము కూడా మంత్రులుగా పని చేశామని. ఆనాడు పత్రికల్లో ఏవైనా కథనాలువచ్చినా, ఎవరైనా ఫిర్యాదుచేసినా వెంటనేస్పందించి చర్యలు తీసుకునే వాళ్లమన్నారు. కానీ ఈ ప్రభుత్వంలో ఏం జరిగినా, ఎవరు దోచుకుంటున్నా పాలకుల్లో చలనం లేదన్నారు. రాష్ట్ర సహకారరంగాన్ని ఒక గాడిలోపెట్టి, దాన్ని పూర్తిగా పునర్నిర్మించి, పునరుద్ధరించింది తానేనని గర్వంగా చెప్పుకుంటానన్నారు. సహకార రంగంలో జరుగుతున్న దోపిడీపై కొన్ని పత్రికల్లో కథనాలు కూడా వచ్చాయి. కానీ ఈ ప్రభుత్వం ఎక్కడాదేనిపై స్పందించి, చర్యలు తీసుకున్నది లేదు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా సహకారసంఘాల్లో జరిగే దోపిడీపై దర్యాప్తు జరిపించా లని కేంద్రమంత్రి అమిత్ షాకు లేఖరాశామని కన్నా తెలిపారు.

## దిగజారిన పోలీసు వ్యవస్థ

రాష్ట్రంలో గన్మోహన్‌రెడ్డి పాలనలో పోలీస్ వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందని, అధికార పార్టీ నేతలు, కార్యకర్తల అక్రమాలు, అరాచకాలు, అవినీతి, దోపిడీకి కాపలా కాయడమే పోలీసుల పనిగా మారిందని కన్నా లక్ష్మీ నారాయణ విమర్శించారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలరక్షణ పోలీస్ విభాగానికి అసలు పట్టడం లేదన్నారు. అవినీతిని ప్రశ్నించినవారిపై అక్రమ కేసులు పెడుతూ, వైసీపీ నేతలు, కార్యకర్తల రక్షణే తమ విధి నిర్వహణ అన్నట్టుగా రాష్ట్రపోలీస్ వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వ, పాలకుల అక్రమాలు అవినీతిని ప్రశ్నించినవారిపై అక్రమ కేసులు పెట్టి అకారణంగా అరెస్ట్ చేయడం పోలీస్ వ్యవస్థకు సిగ్గుచేటు. విశాఖపట్నంలో సాక్షాత్తూ అధికార పార్టీ ఎంపీ కుటుంబాన్ని కిడ్నాప్ చేయడం రాష్ట్రంలోని పోలీస్ వ్యవస్థ పనితీరుకి నిదర్శనం. సొంత పార్టీ ఎంపీ కుటుంబాన్ని కాపాడలేని ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రే అక్రమాలు, దోపిడీలు పెంచిపోషిస్తూ, మాఫియాడాన్‌లా తయారవ్వడం నిజంగా దురదృష్టకరమన్నారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలంలో తన సోదరిని ఏడిపించిన వారిని ప్రశ్నించినందుకు పదోతరగతి విద్యార్థిని పెట్రోల్ పోసి తగలబెట్టడం శాంతి భద్రతల వైఫల్యానికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. మహిళలపై జరిగే అత్యా చారాలు, ఇతర దారుణాల్ని నిరోధించాల్సిన రాష్ట్రహోం మంత్రే బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఎక్కడో ఒకటీఅరా జరుగుతున్నాయని జరిగే దారుణాల్ని ఆమె తక్కువచేసి మాట్లాడటం ఎంతమాత్రం సరైంది కాదన్నారు. గతంలో తాను విశాఖపట్నం ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్నప్పుడు నగరంలోకి సంఘవిద్రోహశక్తులు ప్రవేశించాయని తెలియగానే, పోలీస్ శాఖను అప్రమత్తం చేసి, ఇద్దరు క్రిమినల్స్‌ను ఎన్‌కౌంటర్ చేయించా మన్నారు. రాష్ట్రప్రభుత్వంలోని వారే దోచుకోగాలేనిది, తాముదోచుకుంటే తప్పే మిటన్న ధీమాతోనే రాష్ట్రవ్యాప్తంగా సంఘవిద్రోహశక్తులు పేట్రేగిపోతున్నాయన్నారు.ఒక వైసీపీ ఎమ్మెల్యే ఒక పాత్రికేయుడితో పిచ్చాపాటిగా మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడంకోసం తాముపెట్టుబడి పెట్టామని, ఆయన దోచుకుంటుంటే తాముచూస్తూ ఎలాకూర్చుంటామని అనటం రాష్ట్రంలో పరిస్థితికి అద్దం పడుతోందన్నారు. అధికారపార్టీ ఎమ్మెల్యే మాటల్ని బట్టే రాష్ట్రంలో జరిగే దోపిడీ ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. అంతా బాగుందని డీజీపీ అనుకుంటే అంత కంటే మూర్ఖత్వం మరోటి లేదన్నారు. సత్తెనపల్లి డీఎస్పీపై ఫిర్యాదు చేయడానికి తానే డీజీపీని కలుద్దామనుకుంటు న్నాను. ప్రతిపక్ష నేతగా తాము ఎప్పుడు ఫోన్ చేసినా, సదరు డీఎస్పీ స్పందించటం లేదన్నారు.

# జగన్మోహన్‌రెడ్డి నుంచి విజయసాయిరెడ్డికి ప్రాణహాని ఉంది

- వైసీపీ ఎంపీ కిడ్నాప్‌పై కేంద్రం స్పందించి... సీబీఐ విచారణ చేపట్టాలి
- సీబీఐ విచారణ జరిపితే వాస్తవాలు బయటకు వస్తాయి
- కొడాలి నాని దోపిడీపై టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమగ్ర విచారణ చేపడతాం
- మాజీఎమ్మెల్సీ, ఉత్తరాంధ్ర ప్రాంత టీడీపీ ఇన్‌ఛార్జ్ బుద్దా వెంకన్న

జగన్మోహన్‌రెడ్డి నుంచి ఎంపీ విజయసాయిరెడ్డికి ప్రాణహాని ఉందని, వైసీపీ ఎంపీ కిడ్నాప్ ఉదంతంపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని మాజీ ఎమ్మెల్సీ, ఉత్తరాంధ్ర ప్రాంత టీడీపీ ఇన్‌ఛార్జ్ బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలో మొన్న వైసీపీ లోక్‌సభ సభ్యుడి కుటుంబ సభ్యుల కిడ్నాప్ కలకలం రేపిందని, దానికి కొనసాగింపుగా త్వరలోనే వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కిడ్నాప్ జరిగే అవకాశం ఉందన్నారు. జగన్మోహన్‌రెడ్డి నుంచి విజయసాయిరెడ్డికి, అతని కుటుంబసభ్యులకు ప్రాణహాని ఉందని, ఈ కిడ్నాప్‌లు, ప్రాణాలు తీయడానికి వెనుకాడకపోవడం లాంటి వాటికి ప్రధాన కారణం విశాఖపట్నం కేంద్రంగా జరిగిన భూకబ్జాలేనన్నారు. వైసీపీ ఎంపీ కుటుంబసభ్యుల కిడ్నాప్ ఉదంతాన్ని కేంద్రప్రభుత్వం సుమోటాగా తీసుకొని, తక్షణమే సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వివే కాహత్యకేసుని ఎలాగైతే సీబీఐకి



ఇచ్చారో, అలానే కిడ్నాప్ ఉదంతాన్ని విచారించాలని బుద్దా వెంకన్న కోరారు.

### దోచుకున్న సొమ్ము వాటాల్లో తాడే రావడం వల్లే ఎంపీ కుటుంబ సభ్యుల కిడ్నాప్

సెప్టెంబర్ నుంచి విశాఖలో ఉంటాను అని జగన్ అనడానికి కారణం, అక్కడిప్రజలపై ప్రేమ ఉండికాదు. అక్కడి భూములపై ఆయనకున్న వ్యామోహమేనని బుద్దా వెంకన్న వ్యాఖ్యానించారు. "విశాఖపట్నం చాలాప్రశాంతమైన నగరం. అలాంటి నగరంలో తామేం చేసినా ఎవరూ అడగరన్న ధైర్యంతోనే విజయసాయిరెడ్డి, ఇతర వైసీపీ నేతలు అడ్డగోలుగా దోపిడీ చేశారు. దోపిడీ చేసిన భూములు, ఆస్తుల పంపకాల్లో తేడాలు రావడంవల్లే వైసీపీ ఎంపీ కుటుంబ సభ్యుల కిడ్నాప్ జరిగింది.

పార్లమెంట్ సభ్యుడి కుటుంబ సభ్యుల్ని కిడ్నాప్ చేస్తే డీజీపీ హుటాహుటిన అక్కడికి తరలివెళ్లాలి. కానీ రాష్ట్రడీజీపీ తన కార్యాలయం దాటి బయటకు రాలేదు. జగన్మోహన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, ఎంపీ సత్యనారాయణ ఇతర వైసీపీ పెద్దలు కలిసి విశాఖ కేంద్రంగా రూ.60వేల కోట్ల భూదందాకు పాల్పడ్డారు. భూములకబ్జా, ఆస్తుల లూటీలో అభిప్రాయ బేధాలు తలెత్తే వ్యవహారం వ్య క్తుల్ని అపహరించేవరకు వెళ్లింది. ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు, దాని ప్రభావం ప్రజలపై ప్రభుత్వంపై తీవ్రంగా ఉంటుందని భావించినప్పుడు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, అవసరమైతే క్షేత్రస్థాయికివెళ్లాలి. విశాఖపట్నం ఎంపీ కిడ్నాప్ ఉదంతాన్ని తక్కువగా చూపే ప్రయత్నం జరుగుతుందని. గతంలో బాబాయ్‌ని హత్య చేసిన ప్పుడు కూడా ముఖ్యమంత్రి, విజయసాయిరెడ్డి ఇలానే ప్రవర్తించారు. అసలేం జరగనట్టే ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేశారు. కిడ్నాప్ వ్యవహారాన్ని డీజీపీ, టీడీపీకి ఆపాదించి, ఒకరోఇద్దరో నేతల్ని అరెస్ట్ చేయనందుకు సంతోషిస్తున్నాం. ఎన్నికలు సమీపిస్తున్నాయనే డీజీపీ ఆ సాహసం చేయలేదనుకుంటున్నాం. ప్రజలు జగన్‌కు అధికారమిచ్చింది ఇష్టమొచ్చినట్టు భూములు దోచుకోవడానికి, ప్రజల్ని హింసించడానికి, ప్రశ్నించేవారిని తప్పుడు కేసులతో వేధించడానికి, కిడ్నాప్ లు చేయడానికి కాదు. దర్యాప్తు ముమ్మరం చేయాలి" అని బుద్దా వెంకన్న కోరారు.

### టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కొడాలి నానిపై విచారణ చేపడతాం

టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గుడివాడ ఎమ్మెల్యే కొడాలినాని చేపట్టిన అరాచకాలపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని వెంకన్న వ్యాఖ్యానించారు. "అధికారాన్ని అడ్డుపెట్టుకుని సెంటు పట్టా పేరుతో నానీ పెద్దఎత్తున భూములు దోచుకున్నారు. వాటిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. గుడివాడ ప్రజలు నానికి ఎప్పుడో ఘోరీ కట్టారు. ఒళ్లు కొవ్వెక్కి అధికారమదంతో విర్రవీగుతున్న నానికి సరైన బుద్ధి చెబుతాం. జగన్ సభలో నల్లబెలూన్లు ఎగరేసేహక్కు ప్రజలకు లేదా? బెలూన్లు ఎగరేశారని దళిత మహిళల్ని అరెస్ట్ చేసి, రాత్రిపూట పోలీస్ స్టేషన్లో ఉంచుతారా? ఇదేనా జగన్ మహిళలకు ఇచ్చేగౌరవం? చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే ఇప్పుడు జగన్ అండతో ఎగిరిపడే వారందరికీ దబిడి దిబిడే." అని బుద్దా వెంకన్న హెచ్చరించారు.

### గుడివాడ సభలో నాని చెప్పినవన్నీ అబద్ధాలే

"2005లో వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నానికి రాజ శేఖర్‌రెడ్డి మేలు చేస్తే, మరలా సిగ్గులేకుండా 2009లో చంద్రబాబు కాళ్ల దగ్గరకు ఎందుకు చేరాడు? నాని గుడివాడ సభలో చెప్పినవన్నీ అబద్ధాలే. రాజశేఖర్‌రెడ్డి 2005లో నానీని ఆదరించి అక్కున చేర్చుకుంటే, మరలా సిగ్గులేకుండా 2009లో చంద్రబాబు కాళ్ల దగ్గరకు ఎందుకు చేరాడు. లోకేశ్, పవన్ కల్యాణ్‌లు ఓడిపోయినా ధైర్యంగా ప్రజల్లో తిరుగుతున్నారు. జగన్ లాగా డేరాబాబామాదిరి డేరాల్లో దాక్కొని, పరదాల మాటున నక్కడం లేదు." అని బుద్దా వెంకన్న మండిపడ్డారు. కొడాలినాని నిన్న గుడివాడలో మాట్లాడింతా పచ్చిఅబద్ధమే. దివంగ తనేత, నంద మూరి హరికృష్ణ 2004లో తనకు టీడీపీ టిక్కెట్ ఇప్పించాడని చెప్పడం శుద్ధఅబద్ధం. హరికృష్ణ 2006 లో టీడీపీలో చేరితే, నానికి 2004లో టిక్కెట్ ఎలా ఇప్పించారు? ఒకవేళ నాని చెప్పిందే నిజమైతే హరికృష్ణ టీడీపీలో లేకపోయినా, ఆయన మాట గౌరవించి చంద్ర బాబు టిక్కెట్ ఇచ్చారనే భావించాలి. నాని గుట్కాలు తింటాడు.. ఆ మత్తులో పచ్చిఅబద్ధాలు మాట్లాడు తున్నాడు" అని బుద్దా వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఓట్ల తొలగింపుపై అప్రమత్తంగా ఉండండి

## మాజీమంత్రి కాలవశ్రీనివాసులు హెచ్చరిక

ప్రజాభిమానం కోల్పోయిన వైసీపీ నాయకులు టీడీపి మద్దతుదారుల ఓట్లను తొలగించేందుకు కుట్రలు చేస్తున్నారని మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక టిడిపి కార్యాలయంలో రాయదుర్గం రూరల్ మండల పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బొమ్మనహాల్, ఎల్బీ నగర్ గ్రామాల్లో టిడిపి వారి ఓట్లను తొలగించాలని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఇటీవల ఆ మండలంలోని కొంతమంది అధికారులపై ఒత్తిడి తెచ్చినట్లు తనకు స్పష్టమైన సమాచారం ఉందన్నారు. నియోజకవర్గంలోని మిగతా ప్రాంతాల్లో కూడా ఇలాంటి కుయుక్తులు చేస్తుంటారన్నారు. అందువల్ల అన్ని గ్రామాల్లో ఓటర్ల జాబితాను ఒకటికి నాలుగుసార్లు ఒడపోసుకోవాలన్నారు.

గత ఎన్నికల ఓటరులిస్టుతో ప్రస్తుత జాబితాను సరిచూసుకోవాలన్నారు. ఎవరి ఓట్లయినా గల్లంతై ఉంటే సదరు సమాచారాన్ని తమకు చేరవేయాలని కాలవ సూచించారు. ఓటర్ల జాబితా పరిశీలన



విషయంలో ఎటువంటి తాత్సారం తగదన్నారు. రాజమండ్రి మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. యువనేత నారా లోకేష్ రాయలసీమ అభివృద్ధిపై చేసిన ప్రకటన అంశాలను కూడా తెలియజేయాలన్నారు. గ్రామాల్లో చిన్నపాటి అభిప్రాయభేదాలతో స్తబ్దుగా ఉన్న నాయకులను గుర్తించి టీడిపి అధికారంలోకి రావాల్సిన చారిత్రక అవసరాన్ని వారికి తెలియజెప్పాలన్నారు. అటువంటి వారందరినీ తిరిగి క్రియాశీలం చేయాల్సిన బాధ్యత మండల నాయకులపై ఉందన్నారు. అందరం కలిసి కట్టుగా శ్రమిస్తే అత్యధిక మెజారిటీతో రాయదుర్గంలో విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ బలహీనంగా ఉన్న గ్రామాలపై తాను ఇకనుంచి ప్రత్యేక శ్రద్ధ చూపుతానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతు, జిల్లా రైతు ఉపాధ్యక్షుడు కాటా వెంకటేశులు, పోట్ల రవి, సర్పంచులు రాజశేఖర్, ఆశోక్, మల్లేశప్ప, వన్నూరుస్వామి క్లస్టర్ ఇంఛార్జి గొల్ల నాగరాజు, కదిరంపల్లి సోము, జుంజురాంపల్లి వీరేష్ స్వామి,నాగిరెడ్డి పల్లి హనుమంతు, సిద్ధప్ప, ఆంజనేయులు, తిమ్మా రెడ్డి, గోవిందరాజులు, బానేపల్లి ఆశోక్,తిమ్మారెడ్డి, జోగప్ప తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# నాలుగేళ్లలో వ్యాపార, వాణిజ్య వర్గాలను దారుణంగా దోచుకున్నారు

- వైసీపీ ప్రభుత్వ విధానాలు, జగన్ దోపిడీతో వ్యాపారులు రూ.1,27,000 కోట్లు నష్టపోయారు
- 'వ్యాపారుల నుంచి కొట్టేసిన కమీషన్లతో తాడేపల్లి ప్యాలెస్ ఫుల్ - వ్యాపారుల జేబులకు చిల్లు' పేరుతో కరపత్రాలు
- రాష్ట్రవ్యాప్తంగా వ్యాపార, వాణిజ్య వర్గాల్ని చైతన్యం చేస్తాం
- జగన్మోహన్‌రెడ్డిని శాశ్వతంగా తాడేపల్లి ప్యాలెస్‌కు పరిమితంచేయడమే వ్యాపారుల ధ్యేయం
- టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండీ రాకేష్

రాష్ట్రంలోని వ్యాపార, వాణిజ్యవర్గాలపై జగన్మోహన్ రెడ్డి కక్ష కట్టారని టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్రఅధ్యక్షుడు డూండీ రాకేష్ ఆరోపించారు. వారిని దోచుకోవడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారని, వాస్తవానికి ఈ నాలుగేళ్లలో కమీషన్లతో జగన్ తన తాడేపల్లి ప్యాలెస్ ఖజానా నింపుకొని, వ్యాపారుల జేబులకు చిల్లుపెట్టాడని రాకేష్ విమర్శించారు.

మంగళగిరిలోని పార్టీజాతీయ కార్యాలయంలో శనివారం టీడీపీ వాణిజ్య విభాగం సభ్యులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ముందుగా జగన్ నిర్వాకంతో రాష్ట్రంలోని వాణిజ్య, వ్యాపార వర్గాలకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ ప్రచురించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ పాలనలో వాణిజ్య, వ్యాపారవర్గాలకు అక్షరాలా రూ.లక్షా 27వేల కోట్లపై చిలుకు నష్టం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సందర్భాల్లో వ్యాపారుల నుంచి అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు వసూలు చేసిన జే ట్యాక్స్‌లు, వ్యాపార వాణిజ్య వర్గాలపై ముఖ్యమంత్రి వేసిన వివిధ రకాల పన్నులు అన్నీ కలిపి 1,27,000 కోట్లకు పైచిలుకు ఉంటామన్నారు. ఆఖరికి కోవిడ్ సమయంలో ప్రజలకు సాయం చేస్తామంటూ, అధికార పార్టీ నేతలు వ్యాపారుల్ని అడ్డగోలుగా దోచుకున్నారన్నారు. వ్యాపారుల్ని భయపెట్టి, వారి నడ్డి విరిచేలా వసూళ్లకు పాల్పడి, ఉత్తుత్తి రసీదులు వారి చేతిలో పెట్టి, రూ.32 వేల కోట్ల వరకు కాజేశారు. వ్యాపారులు ప్రభుత్వానికి కట్టే పన్నుల కాకుండా, అధికార పార్టీ నేతలు వారిని భయపెట్టి, ఈ మొత్తం దోచుకున్నారు.

## 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్ వ్యాపారులపై రూ.7వేల కోట్ల భారం మోపారు

చిరువ్యాపారులు, తోపుడుబండ్లవాళ్లు, బట్టలకొట్లు, కిరాణా దుకాణాల వ్యాపారుల నుంచి 6 నుంచి 7సార్లు విద్యుత్ ఛార్జీలరూపంలో వేసిన భారం రూ.7 వేలకోట్లు వరకూ ఉందని రాకేష్ తెలిపారు. టీడీపీ ప్రభుత్వం ఏ నాడూ వ్యాపారులపై అదనపు పన్నులు వేయలేదన్నారు. గత ప్రభుత్వాలు వసూలుచేసిన పన్నులే టీడీపీ ప్రభుత్వం వసూలు చేసింది తప్ప, ఒక్క వ్యాపారి నుంచి ఒక్క రూపాయి కూడా అదనంగా వసూలు చేయలేదన్నారు. కానీ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చీరాగానే వ్యాపారులపై పన్నుల భారం తీవ్రంగా పెంచేశారన్నారు. 4 ఏళ్లలో మూడు సార్లు మున్సిపల్ ట్యాక్సులు పెంచి, రూ.3వేలకోట్లు వసూలుచేశారు. మున్సిపల్ ట్యాక్సులతో పాటు అదనంగా ప్రాపర్టీట్యాక్స్ అని, కరెంట్ ఛార్జీలని, బోర్డులపై పన్ను అని వ్యాపారులపై భారం వేశారు. ప్రాపర్టీట్యాక్స్ పెంచితే, ఆ భారం వ్యాపారులపై పడుతుందని ముఖ్యమంత్రికి తెలియదా అని ప్రశ్నించారు. జగన్ వచ్చాక ఎం.ఎస్.ఎం.ఈలు చితికిపోయాయి. రీస్టార్ట్ ప్యాకేజీ పేరుతో పెద్దపెద్ద బొమ్మలేసిన బోర్డులుపెట్టిన జగన్, వ్యాపారుల్ని ఉద్ధరిస్తున్నట్టు ఉత్తుత్తి బటన్ నొక్కారు. క్షేత్రస్థాయిలో ఒక్కవ్యాపారికి కూడా ప్రభుత్వం ఎలాంటి రాయితీ ఇచ్చిందిలేదన్నారు. జగన్ నిర్వాకంతో చాలావ్యాపారాలు మూతపడి, వందలాది వ్యాపారులు రోడ్డునపడ్డారు. వైసీపీప్రభుత్వం వ్యాపారులకు ఇవ్వాల్సిన రాయితీలు ఇవ్వకపోవడంతో ఎన్ని వ్యాపారాలు మూతపడ్డాయో వైసీపీ నేతలకు చూపించడానికి తాను సిద్ధమన్నారు.

రియల్‌ఎస్టేట్ రంగాన్ని దెబ్బతీసి, రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రానీయకుండా ఉన్న పరిశ్రమల్ని తరిమేసిన జగన్ దుర్మార్గాలతో వ్యాపారులకు రూ.8వేల కోట్ల నష్టం వచ్చిందన్నారు. జగన్ తీసుకొచ్చిన దిక్కుమాలిన ఇసుక విధానంతో రూ.18వేల కోట్లు, లైసెన్స్ ఫీజులు, చెత్త పన్ను, మరుగుదొడ్డి పన్ను పేరుతో రూ.4.200 కోట్లు వ్యాపారులు నష్టపోయారన్నారు. రియల్‌ఎస్టేట్ రంగంపై కన్నేసిన జగన్, ప్రతి వెంచర్‌లో ఇంతశాతం సొమ్ము ప్రభుత్వానికి కట్టాలని జీవో తెచ్చారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 6సార్లు మార్కెట్ వ్యాల్యూ పెంచారు. దాంతో రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా కుదేలైంది. దానికి తోడు రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకపోవడం, ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోవడంతో వ్యాపారులకు రూ.8వేల కోట్ల నష్టం వాటిల్లింది. కొత్త పరిశ్రమలు వస్తే అనుబంధ సంస్థలు, వ్యాపారాలు, ఉద్యోగాలు పెరిగేవనే ఆలోచనను జగన్ పూర్తిగా విస్మరించారన్నారు. చివరికి నగరాలు, పట్టణాలకు దూరంగా ఉండే ఆటోనగర్లను కూడా జగన్ వదల్లేదన్నారు. ముఖ్యమంత్రి అవ్వగానే జగన్ తీసుకొచ్చిన కొత్త ఇసుకవిధానం అనేక వ్యాపారాల్ని కోలుకోలేని విధంగా దెబ్బతీసిందన్నారు. దాంతో చిరువ్యాపారులకు రూ.18వేల కోట్ల నష్టం వాటిల్లింది. ఇసుక అందుబాటులో లేకుండా చేయడంవల్ల సిమెంట్, పెయింట్స్, ఐరన్, ఎలక్ట్రికల్స్, ప్లైఉడ్, వంటి అనుబంధ వ్యాపారాలన్నీ దెబ్బతిన్నాయి. గ్రీన్ ట్యాక్స్ పేరుతో ట్రాన్స్‌పోర్టర్ల నడ్డివిరిచేలా వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. లైసెన్స్ ఫీజులు పెంచడం, చెత్తపన్ను, మరుగుదొడ్డి పన్నుపేరుతో వైసీపీ ప్రభుత్వం రూ.4.200కోట్లు కాజేసింది. జగన్ దోపిడీ విధానాలతో సర్వం కోల్పోయి, ఈ నాలుగేళ్లలో 400మంది వ్యాపారులు ఆత్మహత్యలు చేసుకున్నారు.

ప్రభుత్వం అభివృద్ధిలో భాగంగా చేయాల్సిన పనులన్నింటినీ నిలిపేయడం కూడా వ్యాపారవర్గాలపై తీవ్రప్రభావం చూపింది. గత ప్రభుత్వంలో మొదలైన వివిధరకాల అభి వృద్ధిపనుల్ని నిలిపేయడంతో రాష్ట్రవ్యాప్తంగాఉన్న చిరువ్యాపారులు రూ.6వేలకోట్ల వరకు నష్టపోయారు. జగన్ తలతిక్క నిర్ణయాలతో ఎందరో వ్యాపారాలు బలవన్మరణా లకు పాల్పడ్డారు. జగన్ పార్టీమనుషుల భూకబ్జాలకు తట్టుకోలేక అనంతపురంలో ఒక ప్రింటింగ్ ప్రెస్ యజమాని ఆత్మహత్యచేసుకున్నాడు. నూజివీడులో శ్రీను అనేవ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బెల్లంవ్యాపారులపై అకారణంగా తప్పు డు కేసులుపెట్టించడంతో ముగ్గురు చిరువ్యాపారులు రైలు కిందపడి చనిపోయారు. రామకృష్ణారెడ్డి అనే రెస్‌మిల్ యజమాని కూడా జగన్ దుర్మార్గానికి బలైపోయాడు. ఎన్.ఆర్.బి సంస్థ చేసినసర్వేలో జగన్ ప్రభుత్వంలో 400మంది వ్యాపారులు బలవన్మరణాలకు పాల్పడ్డారని తేల్చింది. ఈ లెక్కలన్నీ అధికారికంగా నిర్ధారించినవే..కల్పించి చెబుతున్నవికావు. కడపజిల్లా నా అడ్డా అంటున్న ముఖ్యమంత్రి, తన జిల్లాకు చేసినమేలు శూన్యం. ఎవరూ సంతోషంగా సొంతంగా వ్యాపారాలు చేసుకోవడం జగన్ జీర్ణించుకోలేరు. కడపలో వ్యాపారులపై అవలంబించిన విధానాలే జగన్ ఈ నాలుగేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా అమలుచేశారు. అందరూ తనకాళ్లకింద బతకాలన్న దుర్మార్గపు ఆలోచనల్ని జగన్ తక్షణమే మానుకోవాలి. వ్యాపారుల్ని నానారకాలుగా ఇబ్బందిపెట్టిన జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపుపాలన ప్రజలకుఅర్థమయ్యేలా చెబుతాం. ' కమీషన్లతో తాడేపల్లి ప్యాలెస్ ఫుల్ - వ్యాపారుల జేబుకు చిల్లు' అంటూ ముద్రించిన కరపత్రాల్లోని సమాచారం రాష్ట్రవ్యాప్తంగా తెలియచేసి, జగన్మోహన్‌రెడ్డి శాశ్వతంగా తాడేపల్లి ప్యాలెస్ కే పరిమితమయ్యేలా చేస్తాం." అని రాకేశ్ తేల్చి చెప్పారు



## కరోనా సమయంలో అడ్డగోలు దోపిడీతో వ్యాపారులు రూ.45వేల కోట్లు నష్టపోయారు

కరోనా సమయంలో ప్రభుత్వం మద్యం దుకాణాల నిర్వహణపై శ్రద్ధపెట్టి, సాదాసీదా వ్యాపారులపై మాత్రం నిర్దాక్షిణ్యంగా ఉక్కుపాదం మోపిందని రాకేష్ ఆరోపించారు. మద్యం దుకాణాలు నడిపిన ప్రభుత్వం, వ్యాపారస్తులకు ఇవ్వాల్సిన రాయితీలు ఇవ్వకుండా వారిని వేధించింది. కరోనాసమయంలో ప్రభుత్వ వసూళ్లు ఏమాత్రం తగ్గలేదు అనడానికి ప్రభుత్వానికి వచ్చిన ఆదాయమే నిదర్శనమన్నారు. కోవిడ్ సమయంలో వ్యాపారులకు ప్రభుత్వం అండదండలు అందించని కారణంగా వారికి జరిగిన నష్టం రూ. 45వేల కోట్లుగా పేర్కొన్నారు.

# టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు గ్యారెంటీ

శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో చర్చ వేదిక

టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు అని, రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ చంద్రబాబేనని, టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వ్యాఖ్యానించారు. శనివారం వత్సవాయి మండలం, వత్సవాయి గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు ఆధ్వర్యంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ చర్చ వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాతయ్య మాట్లాడుతూ... రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయని కానీ, పరిష్కారం ఒకటేనని, అది సైకో జగన్ పోవాలి విజన్ చంద్రబాబు రావాలి అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మణిపూర్‌లో కొనసాగుతున్న
# హింసాజ్వాలలు

### గుంపులుగా వచ్చి దాడులకు తిరుగుబాటుదారుల యత్నం

**పోలీసుస్టేషన్ లూటీకి, బీజేపీ నాయకురాలి ఇల్లు ధ్వంసానికి యత్నం ◆ కాల్పులతో తిప్పికొట్టిన సైన్యం, పోలీసులు**



ఇంఫాల్: మణిపూర్‌లో హింసాజ్వాలలు కొనసాగుతూనే ఉన్నాయి. బిష్ణుపూర్ జిల్లాలో క్వాక్తా, చురచంద్‌పూర్ జిల్లాలోని కంగ్వాయ్ ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి తిరుగుబాటుదారులు జరిపిన దాడులను తిప్పి కొట్టేందుకు పోలీసు, ఆర్మీ వర్గాలు భారీ స్థాయిలో కాల్పులు జరపాల్సి వచ్చింది. శనివారం ఉదయం వరకు అడపాదడపా కాల్పులు జరుగుతూనే ఉన్నాయి. తిరుగుబాటుదారులు గుంపులుగా విధ్వంసానికి ప్రయత్నించడం, దహనాలకు పాల్పడటం వంటి సంఘటనలు జరిగాయి. ఆర్మీ, అస్సాం రైఫిల్స్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, రాష్ట్ర పోలీసుల సంయుక్త బలగాలు ఇంఫాల్ తూర్పు జిల్లాలో అర్ధరాత్రి వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. అడ్వాన్స్ హాస్పిటల్ సమీపంలోని ప్యాలెస్ కాంపౌండ్‌కు నిప్పు పెట్టేందుకు శుక్రవారం రాత్రి సుమారు 1,000 మంది తిరుగుబాటుదారులు ప్రయత్నించారు. గుంపును చెదరగొట్టడానికి సాయుధ బలగాలు టియర్ గ్యాస్ , రబ్బరు బుల్లెట్లను ప్రయోగించాయి. ఈ సందర్భంగా ఇద్దరు పౌరులు గాయపడ్డారు.

రాత్రి 10.40 గంటలకు తొంగ్జు సమీపంలో 200 నుంచి 300 మంది ప్రజలు గుమిగూడి స్థానిక ఎమ్మెల్యే నివాసాన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించగా సాయుధ బలగాలు సకాలంలో అక్కడకు చేరుకుని వారిని చెదరగొట్టారు. అదే విధంగా ఇంఫాల్ పశ్చిమ జిల్లాలోని ఇరింగ్‌బామ్ పోలీస్ స్టేషన్ ఆయుధశాలను కొల్లగొట్టేందుకుందుకు మరో గుంపు ప్రయత్నించింది. రాత్రి 11.40 గంటలకు 300 నుంచి 400 మంది పోలీసు స్టేషన్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించగా వారి ప్రయత్నాన్ని సాయుధ బలగాలు తిప్పికొట్టాయి. అదే విధంగా సింజెమై వద్ద అర్ధరాత్రి దాటిన తర్వాత 200 నుండి 300 మంది తిరుగుబాటుదారులు స్థానిక బిజెపి కార్యాలయాన్ని చుట్టుముట్టగా సైన్యం అడ్డుకుంది. అదే గుంపు అర్ధరాత్రి ఇంఫాల్ వెస్ట్‌లోని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు శారదా దేవి నివాసం వద్ద విధ్వంసానికి ప్రయత్నించగా దానిని సైన్యం అడ్డుకుంది. గత కొద్ది రోజులుగా మణిపూర్‌లో రెండు వర్గాల మధ్య జరుగుతున్న హింసాకాండ తీవ్ర రూపం దాల్చింది. రాజకీయ నేతల ఆస్తులపై దాడులు జరుగుతున్నాయి. శాంతిభద్రతల పరిస్థితి ప్రస్తుతం చాలా అస్థిరంగా ఉన్నప్పటికీ. శాంతి ప్రణాళికను అమలు చేయడానికి కేంద్రం తీవ్రంగా ప్రయత్నిస్తోంది.

## ముగ్గురు పిల్లల్ని కాల్చి చంపిన తండ్రి

### అమెరికాలో దారుణం

ఒహియో: అమెరికాలోని ఒహియో రాష్ట్రంలో దారుణం చోటుచేసుకుంది. కన్నతండ్రే తన ముగ్గురు పిల్లల్ని కాల్చి చంపేశాడు. వారు పారిపోతుంటే వెనక్కి లాక్కొచ్చి మరీ కాల్చి చంపటం దారుణం. ఒహియో లోని కెర్మాంట్ కౌంటీలో నివసించే డోరేమన్ దంపతులకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. గత గురువారం డోరేమన్ భార్యా, పిల్లలపై దాడికి పాల్పడ్డాడు. వారిని ఇంటి వెనకకు తీసుకెళ్లి తుపాకీతో కాల్చబోయాడు. ఒక కుమారుడు తప్పించుకుని పక్కింటి వైపు పరిగెత్తగా వెంటపడి మరీ తీసుకొచ్చి ముగ్గురు కొడుకులనూ వరుసగా నిలబెట్టి కాల్చేశాడు. కుమార్తె మాత్రం తప్పించుకుని పరుగులు తీసింది. ఆమె అరుపులు విన్న స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చింది. ఈ కాల్పుల్లో డోరేమన్ భార్య కూడా గాయపడింది. పోలీసులు వచ్చేసరికి డోరేమన్ అక్కడే కూర్చుని ఉన్నాడు. అతడిని అరెస్ట్ చేసి, గాయపడ్డ అతడి భార్యను ఆసుపత్రికి తరలించారు. ఈ హత్యలకు చాలా కాలం నుండి పథకం రూపొందిస్తున్నట్లు అతడు పోలీసు విచారణలో అంగీకరించాడు. ఈ హత్యలకు కారణం మాత్రం తెలియరాలేదు.

## ఉగాండాలో పాఠశాలపై దాడి

### 38 మంది విద్యార్థులు సహా 41 మంది మృతి

కంపాలా: ఉగాండాలో సాయుధ తిరుగుబాటుదారులు మారణహోమం సృష్టించారు. కాంగో సరిహద్దుల్లోని పశ్చిమ ఉగాండాలోని కసేసే జిల్లాలోని పాఠశాలలో శుక్రవారం రాత్రి అలైడ్ డెమొక్రటిక్ ఫోర్సెస (ఏడీఎఫ్)కు చెందిన సాయుధ తిరుగుబాటుదారులు జరిపిన దాడిలో 38 మంది విద్యార్థులు సహా 41 మంది మృతి చెందారు. ఈ దాడిలో పలువురిని తిరుగుబాటుదారులు బందీలుగా పట్టుకెళ్లినట్టు సమాచారం. 25 మందికి పైగా తిరుగుబాటు ఓదారులు పట్టణంలోని లుబిరిరా సెకండరీ పాఠశాలపై దాడి చేసినట్లు జాతీయ పోలీసు ప్రతినిధి ఫ్రెడ్ ఎనంగా తెలిపారు. వసతిగృహానికి కూడా నిప్పుపెట్టినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 41 మృత దేహాలను వెలికి తీశామన్నారు. దాడుల్లో గాయపడ్డ పలువురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. ఆహారశాలను కూడా తిరుగుబాటు దారులు దోచుకున్నారన్నారు. ఉగాండాలో 1986 నుంచి అధికారంలో ఉన్న అధ్యక్షుడు యోవేరి ముసావెని పాలనకు వ్యతిరేకంగా ఏడీఎఫ్ తిరుగుబాటుదారులు సుదీర్ఘ కాలంగా సాయుధ పోరాటం చేస్తున్నారు. ఏడీఎఫ్‌కు ఇస్లామిక్ స్టేట్ గ్రూపు తోనూ సంబంధాలున్నట్లు సమాచారం.

## ఉక్రెయిన్ డ్రోన్‌లను ధ్వంసం చేశామన్న రష్యా

మాస్కో: దక్షిణ సరిహద్దు ప్రాంతంలోని బ్రయాన్స్క్‌లో చమురు శుద్ధి కర్మాగారాన్ని లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్ ప్రయోగించిన మూడు డ్రోన్‌లను ధ్వంసం చేసినట్లు రష్యా శనివారం తెలిపింది. నొవోజిబ్కోవ్ జిల్లాలోని ద్రుజ్బా చమురు శుద్ధి కర్మాగారంపై ఉక్రేనియన్ సాయుధ దళాలు శుక్రవారం రాత్రి జరిపిన దాడిని రష్యా వాయు రక్షణ వ్యవస్థలు తిప్పికొట్టాయి అని బ్రయాన్స్క ప్రాంతం గవర్నర్ అలెగ్జాండర్ బోగోమాజ్ చెప్పారు. తమ మిలిటరీ దళాలు సకాలంలో స్పందించి ఉక్రెయిన్ ప్రయోగించిన మూడు ఏరియల్ డ్రోన్లను ధ్వంసం చేశారన్నారు. ఇటీవలి నెలల్లో డ్రోన్ దాడులు రెట్టింపు అయ్యాయి. చాలాసార్లు తిప్పికొట్టాయని పేర్కొన్నాయి. గత వారం, రష్యాలోని దక్షిణ నగరమైన వొరోనెజ్‌లోని నివాస భవనాన్ని డ్రోన్ ఢీకొట్టింది. ఆఫ్రికా నేతల పర్యటన సమయంలోనే రష్యా క్షిపణి దాడులు

రష్యా, ఉక్రెయున్‌ల మధ్య శాంతి ప్రయత్నాల్లో భాగంగా ఆఫ్రికా దేశాల నేతలు ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో పర్యటిస్తున్న సమయంలోనే రష్యా క్షిపణి దాడులతో విరుచుకు పడింది. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామ్‌పోసో, జాంబియా, ది రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఈజిప్ట్, సెనెగల్, ది కొమెరోస్, ఉగాండా నేతలు ఈ శాంతి చర్చల్లో భాగస్వాములుగా ఉన్నారు. ఉక్రెయిన్‌తో చర్చల అనంతరం వీరు రష్యా వెళ్లి అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలు జరుపుతారు.

**ఆక్రమిత ప్రాంతాల్లో ఎన్నికలు: రష్యా**

ఇలా ఉంటే ఉక్రెయిన్‌లోని ఆక్రమిత ప్రాంతాల్లో త్వరలో ఎన్నికలు జరుపుతామని రష్యా ప్రకటించింది. ఇప్పటికే ఉక్రెయిన్ ఎదురుదాడులతో చాలా చోట్ల రష్యా దళాలు వెనుకంజ వేస్తున్న పరిస్థితుల్లో ఈ ప్రకటన రావటం గమనార్హం. మరోవైపు ఉక్రెయిన్ కూడా వెనుతిరిగేది లేదనే అంటోంది.

చైతన్యరథం

## భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సుయాత్రపై

- ఉమ్మడి అనంతపురం జిల్లా నేతల సమావేశం -




ఉమ్మడి అనంతపురం జిల్లాలో భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సుయాత్ర పై తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నేతలు సమావేశం నిర్వహించారు. జూన్ 23వ తేదీ నుండి జూలై 2వ తేదీ వరకు జరిగే భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సుయాత్ర గురించి సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో బస్సుయాత్ర వివరాలను సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె. పార్థసారధి, కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, పల్లె రఘునాథ్ రెడ్డి, గుండుమలతిప్పేస్వామి, ప్రభాకర్ చౌదరి, మాదినేని ఉమామహేశ్వర నాయుడు, కందికుంట వెంకట ప్రసాద్, ఆలం నరస నాయుడు, శ్రీధర్ చౌదరి, డాక్టర్ శ్రీనివాసమూర్తి, నెట్టెం వెంకటేశులు, తదితరులు వివరించారు.

### బస్సు యాత్ర వివరాలు:

| | |
|---|---|
| 23-6-2023 - కదిరి | 29-6-2023 -ఉరవకొండ |
| 24-6-2023 -పుట్టపర్తి | 30-6-2023 - అనంతపురం |
| 25-6-2023 -పెనుకొండ | 31-6-2023 -రాప్తాడు |
| 26-6-2023 -మడకశిర | 01-7-2023 - శింగనమల |
| 27-6-2023 - కళ్యాణదుర్గం | 02- 7-2023 - గుంతకల్ |

## అన్ని వర్గాలనూ ఆదుకునేలా మినీ మేనిఫెస్టో

- విజయవాడ పశ్చిమ నియోజకవర్గ నేతలు -





విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యలయంలో టీడీపీ పరిశీలకులు విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీడీపీ పరిశీలకులు నల్లపాటి రాము, ఎంఎస్ బేగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లపాటి రాము మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చాక అమలు చేసే పథకాలపై భవిష్యత్‌కు గ్యారెంటీ పేరుతో పలు పథకాలపై మహానాడులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటన చేయడం చాలా ఆనందముగా ఉందని, చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అన్ని వర్గాలను ఆదుకునే విధంగా ఉందని, అన్నదాతకు ఏడాదికి రూ. 20 వేలు రూపాయలు, రాష్ట్రంలో ఇంటింటికి మంచినీరు, బిసిలకు రక్షణ చట్టం పూర్ టు రిచ్ పేదలను సంపన్నులు చేస్తాం - ఆదాయం రెట్టింపు చేస్తాం అని తెలియపరచడాన్ని తెలుగుదేశం పార్టీ పేద బడుగు బలహీన వర్గాలపై ఎంత అభిమానం ఉందో అని చెప్పడానికి ఇది నిదర్శనమన్నారు. అనంతరం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎంఎస్ బేగ్ మాట్లాడుతూ ఆడబిడ్డ నిధి:- 18 ఏళ్లు నిండిన మహిళలకు - నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు, తల్లికి వందనంపేరు తో ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు,దీపం పథకం పేరుతో ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆర్టీసీ బస్సులో జిల్లా పరిధిలో ప్రయాణం చేసే ప్రతి మహిళకు ఉచితంగా ప్రయాణం చేసే అవకాశాన్ని కలిపించ బోతున్న చంద్రబాబుకి మహిళాలు ఎప్పుడు రుణపడి ఉంటారన్నారు. టీడీపీ పశ్చిమ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సుఖసి సరితా మాట్లాడుతూ నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రలో యువగళం విన్నాం పేరుతో - 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ప్రకటించడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. అంతే కాకుండా యువతని వారు ఉపాధి ప్రేరేపించే విధంగా యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇచ్చిన చంద్రబాబుకి నారా లోకేష్‌కి యువత ఎప్పుడు రుణపడి ఉంటుందన్నారు.

## విశాఖ నగరం గ్యాంగ్‌స్టర్లకు అడ్డాగా మారనుందా...?

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ఆవేదన -



ప్రశాంత నగరానికి, పరిశుభ్రమైన పట్టణానికి, మంచికి మానవత్వానికి ఆదర్శనీయమైన విశాఖపట్నం రౌడీయిజం, గ్యాంగస్టర్లకు అడ్డాగా మారనుందా అనే అనుమానం వ్యక్తమవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గంటా నూకరాజు మాట్లాడారు. దేశంలో సుందరీకరణ పట్టణాలలో విశాఖపట్నం ఒకటినీ అన్నారు. ఇక్కడ ప్రజలు చాలా సామ్యులని అన్నారు. ప్రశాంతతకు మారుపేరు ఈ విశాఖ నగరమని చెప్పారు. అలాంటి నగరం నేడు నేర చరిత్ర, అపహరణ, స్మగ్లింగ్, మత్తు పదార్థాల కేంద్రంగా మారి నగరం యొక్క పరువు తీస్తున్నారని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇలాంటి దారుణాలు మరీ ఎక్కువయ్యాయని అన్నారు. సాక్షాత్ విశాఖ పార్లమెంట్ సభ్యుల యొక్క కుటుంబ సభ్యులను కిడ్నాప్ చేసి బెదిరించే స్థాయికి ప్రశాంత విశాఖను తీసుకొని వచ్చారంటే ఎంత దారుణమని అన్నారు. పార్లమెంట్ సభ్యుని యొక్క కుటుంబానికే దిక్కు లేకపోతే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. రౌడీలు, గుండాలు పెచ్చురేగిపోతున్నారని చెప్పారు. గంజాయి లాంటి అతి ప్రమాదకరమైన మత్తు పదార్థాలు విశాఖ కేంద్రంగా సప్లై అవుతుందని ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు చెబుతున్నాయంటే ఎంతవరకు ఈ నగరం యొక్క పరువుతీస్తున్నారో అర్థం అవుతుందని అన్నారు. అమరావతి పరిపాలనా రాజధాని అని చెప్పిన తరువాత ఇలాంటి అఘాయిత్యాలు, దారుణాలు మరీ ఎక్కువ అయ్యాయని అన్నారు. గ్యాంగ్ స్టర్లకు అడ్డాగా విశాఖ నగరాన్ని మార్చేవిధంగా కుట్రలు జరుగుతున్నాయని, దీనిపై జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గంటా నూకరాజు కోరారు. భూ కబ్జా దారులు, గంజాయి ముఠా దారులు, రౌడీలు, గూండాల నుండి మన జిల్లాను కాపాడుకోవాలని అన్నారు.

## విద్యార్థి అమర్నాథ్ గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలి



బాపట్ల జిల్లా, రేపల్లె నియోజకవర్గం, చెరుకుపల్లి మండలం, ఉప్పాల వారి పాలెంలో ఉప్పాల అమర్నాథ్ గౌడ్ అనే పదవ తరగతి చదువుతున్న విద్యార్థిపై దాడి చేసి, పెట్రోల్ పోసి తగలబెట్టడం చర్యను తీవ్రంగా ఖండిస్తూ శనివారం జిల్లా పార్టీ కార్యాలయం, ఆటోనగర్ ఆవరణలో రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్ల కార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర బిసి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి సింహాద్రి కనకాచరి మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గం, చెరుకుపల్లి మండలం, ఉప్పాల వారి పాలెంలో ఉప్పాల అమర్నాథ్ గౌడ్ అనే పదవ తరగతి చదువుతున్న విద్యార్థిపై దాడి చేసి, పెట్రోల్ పోసి తగలబెట్టడానికి తీవ్రంగా ఖండించారు. తండ్రి లేని కుటుంబానికి మగదిక్కుగా ఉంటూ, అక్కకి సహకారాన్ని అందిస్తూ, 10వ తరగతి చదువుకుంటున్నాడని, అక్కపై వెంకటేశ్వర రెడ్డి తన అనుచరులు కలిసి పలుమార్లు బాధిస్తుంటే తట్టుకోలేక రెండు మూడు పర్యాయాలు వారిని అడ్డుకొని గట్టిగా నిలదీసి ఈ విషయాన్ని గ్రామ పెద్దల దృష్టికి, కుటుంబం దృష్టికి తీసుకెళ్లి మాకు రక్షణ కల్పించమని అడిగినందుకు, పగబట్టి మమ్మల్ని అడ్డుకున్నదే కాకుండా మా కుటుంబం దృష్టికి తీసుకెళ్తావా అనే కోపంతో, ట్యూషన్‌కి వెళ్లి వస్తున్న అమర్నాథ్ గౌడ్‌ని దారికాసి, కాళ్లు చేతులు కట్టేసి, పెట్రోలు పోసి తగలబెట్టడం అనేది రాక్షస చర్యగా భావించాలన్నారు. ప్రజలందరూ కూడా ఈ చర్యను ఖండిస్తున్న, రాష్ట్ర హెూం మంత్రి, ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, గౌడ సామాజిక వర్గానికి చెందిన బీసీ మంత్రి జోగి రమేష్ స్పందించకపోవడం రాష్ట్రంలో రాక్షస పాలనకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు అన్నారు. మంత్రి జోగి రమేష్ చంద్రబాబు ఇంటిపై దాడికి ప్రయత్నించడం కాదు, తన సామాజిక వర్గానికి చెందిన వారిపై జరిగిన ఈ సంఘటనపై స్పందించి జగన్ రెడ్డి ఇల్లు ముట్టడించాలని, జోగి రమేష్ బీసీ అని చెప్పుకోవడం బీసీ సమాజానికి తలవంపులని, గౌడ కులస్తుడు అయితే జరిగిన ఈ సంఘటనకు బాధ్యత వహించి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర హెూం మంత్రి మహిళ అయ్యుండి కనీసం స్పందన లేకపోవడం తన చేతకానికి తనానికి నిదర్శనమన్నారు. హెూం మంత్రి వైసీపీ పార్టీకే మంత్రి! రాష్ట్ర ప్రజలకు మంత్రి అన్న విషయం అర్థం కావటం లేదన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు ఎక్కువైపోయాయని, రాష్ట్రం అరాచక శక్తులకు అడ్డగా తయారైంది అన్నారు. జగన్ రెడ్డి పాలనలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై చంద్రబాబు స్పందించి, ఎస్సీ ఎస్టీలకు మాదిరిగా బీసీలకు కూడా ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ హత్యకు కారకులైన వెంకటేశ్వర రెడ్డి అతని అనుచరులను తక్షణమే అరెస్టు చేసి, నడిరోడ్డుపై ఉరితీయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు నశించిన సందర్భంగా, జగన్ రెడ్డి, వైసీపీ ప్రభుత్వానికి చమరగీతం పాడాలని, జగన్ రెడ్డికి రాబోవు రోజుల్లో బీసీలు తగిన బుద్ధి చెప్పి రాష్ట్రం నుండి తరిమి కొడతారని హెచ్చరించారు.

చైతన్యరథం

# రాష్ట్రంలో అరాచకాలపై సీఎం జగన్ చోద్యం చూస్తున్నారు

- ప్రభుత్వంపై మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మండిపాటు -



వైకాపా ప్రభుత్వంలో అత్యాచారాలు, హత్యలు నిత్యకృత్యమయ్యాయని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. రాష్ట్రంలో నాలుగేళ్లుగా అరాచక పాలన సాగుతోందని.. ప్రజాస్వామ్యం బదులు అరాచక స్వామ్యం నడుస్తోందని మాజీ మంత్రి ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయికి అడ్డాగా మార్చారని దుయ్యబట్టారు. పొద్దున్నే కత్తిపోట్లు, మధ్యాహ్నం మర్డర్లు, సాయంత్రం సజీవదహనాలతో రాష్ట్రం పరిఢవిల్లుతోందని ఎద్దేవా చేశారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పలవారిపాలెంలో పదో తరగతి బాలుడి హత్య అత్యంత బాధాకరమని ప్రత్తిపాటి అన్నారు. సోదరిని వేధిస్తున్నారని ప్రశ్నించిన బాలుడిని పెట్రోల్ పోసి తగులబెట్టడం అత్యంత దారుణమని.. ప్రశ్నిస్తే హత్య చేస్తారా? అని ప్రత్తిపాటి నిలదీశారు. అసమర్థతను కప్పిపుచ్చేందుకే పోలీసులు రకరకాల మాటలు చెబుతున్నారని.. తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చిన స్క్రిప్టునే పోలీసులు చదువుతున్నారని.. హత్య కేసును అత్యంత పారదర్శకంగా విచారించాలని కోరుతున్నామని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రంలో ఇన్ని ఘటనలు జరుగుతుంటే.. క్రైమ్ తగ్గిందని డీజీపీ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ప్రత్తిపాటి అన్నారు. రాష్ట్రంలో ఇన్ని అరాచకాలు జరుగుతున్నా సీఎం జగన్ చోద్యం చూస్తున్నారని ప్రత్తిపాటి విమర్శించారు. పోలీస్ వ్యవస్థను వైకాపా వ్యవస్థగా వాడుకుంటున్నారని దుయ్యబట్టారు. పోలీసులు ప్రజా భద్రతను వదిలేసి ప్రతిపక్ష పార్టీలను వేధించడంపైనే దృష్టి కేంద్రీకరించాయని ఆరోపించారు. వైకాపా పాలనలో రోజురోజుకు అవినీతి, రౌడీయిజం, ఇసుక మాఫియా, మద్యం, గంజాయి తదితర అనధికార కార్యకలాపాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. అడుగడుగునా అరాచకస్వామ్యం వర్థిల్లుతోందని... అక్రమాల్ని ప్రశ్నిస్తే దౌర్జన్యాలు, తప్పుల్ని నిలదీస్తే హత్యాయత్నాలు, ప్రతిపక్ష పార్టీలకు మద్దతుగా నిలిస్తే అక్రమ కేసులు, ఆర్థికమూలాలను దెబ్బతీయడం, ఆస్తులను ధ్వంసం చేయడాలు నిత్యకృత్యంగా మారాయని ప్రత్తిపాటి ఆరోపించారు.

# మంగళగిరి టిడ్కో గృహాలకు లోకేష్ సహకారంతో నిరంతర తాగునీరు సరఫరా

- యువనేత సరఫరా చేయిస్తున్న ట్యాంకర్ల వద్ద బారులు తీరుతున్న ప్రజలు
- ప్రతి రోజు ఏదో ఒక సాకుతో నీటి సరఫరాకు అంతరాయం అంటున్న పాలకులు
- గత 10 రోజులుగా నిరంతర తాగునీటిని సరఫరా చేస్తున్న లోకేష్



నారా లోకేష్ సహకారంతో టిడ్కో గృహాలకు సరఫరా చేసే తాగునీటి ట్యాంకర్ల వద్ద ప్రజలు బారురు తీరుతున్నారు. మంగళగిరి టిడ్కో గృహ సముదాయానికి ముఖ్యంగా గత 10 రోజుల నుంచి తాగునీరు అందక స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ గృహ సముదాయంలో దాదాపు 9 వేల మంది జనాభా నివసిస్తున్నారు. తాగునీటిని సరఫరా చేసే మోటార్లు మరమ్మతులకు గురికావడంతో తాగునీటి సమస్య ఏర్పడిందని, నిరంతరం ఏదో ఒక కారణం చెప్పి సరఫరాలో అంతరాయం ఏర్పడిందని అంటున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా, నేటికి మోటార్లకు మర్మమతులు చేపట్టలేదని స్థానికులు వాపోతున్నారు. దీనితో ప్రజలు నీటి కోసం అవస్థలు పడుతున్నారు. బయటకు వెళ్ళి తాగునీటి కొనుగోలు చేసుకొని తెచ్చుకుంటున్నారు. పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంటనే స్పందించారు. గత పది రోజులుగా జలధార పేరుతో మంచినీటి ట్యాంకర్లను పంపించి తాగునీటిని సరఫరా చేయిస్తున్నారు. శనివారం కూడా నిరంతర తాగునీటిని సరఫరా చేయించారు. వాటర్ ట్యాంకర్‌లను పంపి తాగునీటిని సరఫరా చేయించిన నారా లోకేష్ కు టిడ్కో గృహాల నివాసితులు ధన్యవాదములు తెలిపారు. మంచినీటి పునరుద్దరణ జరిగే వరకు ట్యాంకర్ ల ద్వారా తాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని మంగళగిరి పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు తెలియజేశారు.

# పేదలకు కరెంట్ బిల్లుల షాక్..?

- అధికంగా బిల్లులు రావడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్న పేదలు
- నాలుగేళ్ల పాలనలో ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడం దుర్మార్గం

- కోవెలమూడి రవీంద్ర కుమార్ -



పేద ప్రజలపై పెత్తందారుల ప్రభుత్వం మరోసారి విద్యుత్ ట్రూ అప్‌చార్జీల పేరుతో రూ.2.5 కోట్ల భారం మోపిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర ఆరోపించారు. ఉదయం లేచినప్పటి నుంచి కూలినాలీకి చేసుకునే దినసరి కుటుంబాలు, ఆరు నెలలు సొంత ఊరిలో ఉంటే.. మరో ఆరు నెలలు వలసలు వెళ్లే వలసల జీవితాలపై విద్యుత్ భారాలు మోపడం భావ్యం కాదన్నారు. కష్ట జీవులు నివసించే గుడిసెలో టీవీ, రెండు లైట్లు, ఒక ఫ్యాన మాత్రమే ఉన్నా కరెంట్ చార్జీలు మాత్రం అధికంగా వస్తున్నాయని, మే నెలలో అధికంగా విద్యుత్ బిల్లులు రావడంతో సుమారు 500కిపైగా కుటుంబాలు విద్యుత్ బిల్లులతో రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. అధికంగా బిల్లులు వస్తే తాము ఎలా బతకాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ఇప్పటికే పెరిగిన నిత్యావసర వస్తువులతో సతమతమవుతున్న పేదలు... పెంచిన విద్యుత్ చార్జీలు మూలిగే నక్కపై తాటికాయపడ్డ చందంగా ఉందన్నారు. నాలుగేళ్ల పాలనలో ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని రవీంద్ర పేర్కొన్నారు.

**ముఖ్యగమనిక**

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడీకి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి crnews.tdp@gmail.com

# జగన్ రెడ్డి నోట అన్నీ అబద్ధాలే

**టిడ్కో ఇళ్లలో పేద ప్రజలను మోసం చేసిన జగన్ రెడ్డి : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్త నాగేంద్ర కుమార్**

చంద్రబాబు కట్టిన టిడ్కో ఇళ్ళకు వైసీపీ రంగులేసుకొని జగన్ రెడ్డి అబద్ధాలు వండి వార్చారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్త నాగేంద్ర కుమార్ (నాగబాబు) విమర్శించారు. విజయవాడ జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రవర్తన ఎవరికో పుట్టిన బిడ్డ దగ్గరికి వెళ్లి నా బిడ్డ అని ఎక్కిఎక్కి ఏడ్చినట్లు ఉందని ఎద్దేవా చేశారు. గత చంద్రబాబు ప్రభుత్వంలో 90% పూర్తయిన టిడ్కో ఇళ్లను జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 10% కూడా పూర్తిచేసి పేదలకు ఇవ్వకుండా నాలుగు సంవత్సరాలుగా వాటిని బూజు పట్టించి, స్మశానంగా తయారు చేసి, నిన్న హడావుడిగా జగన్ రెడ్డి బ్యానర్లు కట్టి, వైసీపీ రంగులు వేయించి పేదలకు ఇస్తున్నట్లుగా ఆర్భాటంగా హడావిడి చేయడాన్ని తప్పుబట్టారు. గుడివాడ నియోజకవర్గంలో సుమారు 1600 మంది లబ్ధిదారులు, ప్రభుత్వానికి సొమ్ము చెల్లించిన వారికి జగన్ రెడ్డి పంగనామాలు పెట్టాడన్నారు. అర్హులైన లబ్ధిదారులను తప్పించి వైసీపీ కార్యకర్తలను లబ్ధిదారుల లిస్టులో చేర్చి అర్హులైన పేదవారిని మోసం చేశాడని, ప్రభుత్వానికి డబ్బును కట్టిన పేదల సంగతి ఏంటని ప్రశ్నించారు. వారి డబ్బులు వారికి తిరిగి ఇస్తారా లేక ఇల్లు కేటా ఇస్తారా అన్న సంగతి స్థానిక శాసన సభ్యులు కొడాలి నాని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయని భయంతో పేదలకు ఇల్లు పంపిణీ చేసినట్టు డ్రామాకు తెరలేపారని విమర్శించారు. పేద ప్రజలను మోసం చేయడమే జగన్ రెడ్డి పనిగా పెట్టుకున్నారన్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటినుండి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను దగా చేసాడన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో కూడా రాజకీయ ప్రసంగాలు చేయడం జగన్ రెడ్డి అసహనానికి పరాకాష్ట అన్నారు. చంద్రబాబు, టీడీపీ అంటే జగన్ రెడ్డికి భయం పట్టుకుందన్నారు. కొడాలి నానికి రాజకీయ సన్యాసం తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా టిడ్కో ఇళ్ల కొరకు ప్రభుత్వానికి డబ్బు కట్టిన అర్హులకు ఇళ్లు కేటాయించి న్యాయం చేయాలని, వారికి వెంటనే ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన తెలుగుదేశం పార్టీ వారికి మద్దతుగా నిలబడి న్యాయపోరాటం చేస్తుందని హెచ్చరించారు.



# లోకేష్ పాదయాత్ర చరిత్రలో ఓ మైలురాయి: కోండ్రు



లోకేష్ పాదయాత్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ అన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర 129వ రోజుకు చేరటం పట్ల లోకేష్‌ను అభినందిస్తూ ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. మండుటెండను సైతం లెక్క చెయ్యకుండా లోకేష్ అలుపెరుగని పాదయాత్రకు ప్రజలు మంగళ హారతులు పడుతున్నారన్నారు. వృద్ధులు, రైతులు,మహిళలు నిరుద్యోగులు సమస్యలు తెలుసుకుంటూ వారిచ్చే వినతులు స్వీకరిస్తూ పాదయాత్ర చెయ్యడం గర్వించదగ్గ విషయం అన్నారు. యువగళం పాదయాత్ర తో వైసీపీ ప్రభుత్వంకు దడపుట్టిందన్నారు. ఇప్పటికి 129 రోజులు సాగిన ఈ పాదయాత్ర 45 అసెంబ్లీ నియోజకవర్గాలు, 110 మండలాలు, 955 గ్రామాల మీదుగా 1640 కి.మీ.పైగా సాగిందన్నారు. నిర్విరామంగా సుమారు 20లక్షల మంది పైగా ప్రజల భాగస్వామ్యంతో పాదయాత్ర కొనసాగిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న లోకేష్ పాదయాత్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. వైసీపీ సైకోలు ఎన్ని అడ్డంకులు సృష్టించడానికి ప్రత్నించినా యువగళం పాదయాత్ర కొనసాగిస్తూ గడ్డు పరిస్థితులనైనా ఎదురొడ్డి నిలబడడం పట్ల లోకేష్‌ను కోండ్రు అభినందించారు. ఈ వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రం మరో ముప్పై ఏళ్ళు వెనక్కు వెళ్లిందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు రోడ్లు అస్తవ్యస్తం అయినా కనీసం ప్రభుత్వం మరమ్మత్తులు చెయ్యలేని దుస్థితిలో ఉందన్నారు. పదిలక్షల కోట్లకు పైగా అప్పుల ఊబిలో ముంచిన సీఎం జగన్ మోహన్ రెడ్డికి రాబోయే రోజుల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెపుతారన్నారు. వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. లోకేష్ పాదయాత్ర తో రాష్ట్రానికి రాబోయే రోజుల్లో ఉజ్వల భవిష్యత్తు వస్తుందని, 2024లో తెలుగుదేశం పార్టీకి పూర్వ తథ్యమన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం అని కోండ్రు అన్నారు.

# అమర్నాథ్ కుటుంబానికి టీడీపీ అన్ని విధాలా అండగా ఉంటుంది

- టీడీపీ పోలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు -




వైసీపీ రౌడీల చేతిలో దారుణ హత్యకు గురైన పదవ తరగతి బాలుడు అమర్నాథ్ కుటుంబానికి అన్నివిధాలా తెలుగుదేశం పార్టీ తరపున అండగా నిలబడతామని, అంతే కాకుండా నిందితులకు, వారిని ప్రోత్సహించిన వారికి శిక్ష పడేవరకు పోరాడతామని టీడీపీ పోలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం సింగ్ నగర్‌లోని టిడిపి కార్యాలయం వద్ద శనివారం సాయంత్రం బాలుడు అమర్నాథ్‌కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ ఇది దేశ చరిత్రలో ఎప్పుడు జరగనటువంటి దుర్మార్గపు మరణ కాండ అన్నారు. అందరూ తలదించుకునే విధంగా మా అక్కని వేధించవద్దు అని అన్న పాపానికి 10వ తరగతి చదువుకునే అమర్నాథ్ గౌడ్‌ను అత్యంత కిరాతకంగా కాళ్లు చేతులు కట్టేసి పెట్రోల్ పోసి వైసీపీ గుండాలు తగలబెట్టారన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, శాంతి భద్రతలు ఎక్కడ అని ప్రశ్నించారు. మహిళలకు ఈ రాష్ట్రంలో రక్షణ లేదని రోడ్డుమీద ఆడపిల్ల వెళితే ఇంటికి వచ్చే వరకు తల్లిదండ్రులు పిక్కుబిక్కుమంటూ ఉంటున్నారని అన్నారు. ఇటీవల నెల్లూరు లో ఒక మహిళను ఆరుగురు వైసీపీ వారు అత్యాచారం చేసినట్టు, ఒక అంగనవాడి టీచర్‌ను ప్రకాశం జిల్లాలో అతి కిరాతకంగా వైసీపీ నాయకులు ట్రాక్టర్ తో గుద్దించి చంపేశారన్నారు. ఈ రాష్ట్రంలో మహిళలకు భద్రత అనేది లేదన్నారు. తుగ్లక్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రాష్ట్రంలో ఏదో ఒక మూలన ఎక్కడో ఒక చోట ఒక మహిళ అత్యాచారానికి గురవుతూనే ఉన్నదన్నారు. వైసీపీ నాయకులు మహిళలకు రక్షణ అంటూ మాటలు చెప్పడమే తప్ప , ఆచరణలో వారి మనుషులే హత్యాచారాలు, హత్యలు చేస్తున్నారన్నారు. అమర్నాథ్ గౌడ్ మృతికి తాము సంతాపం తెలియజేస్తున్నామని, వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరపున ఐదు లక్షల రూపాయలు ఇప్పటికే అందజేశారన్నారు. ఈ ఘాతుకానికి పాల్పడ్డ వారిని శిక్షించి అమర్నాథ్ గౌడ్ కుటుంబాన్ని ఈ ప్రభుత్వమే ఆదుకొని వారి అక్కకి ప్రభుత్వ ఉద్యోగం, సొంత ఇల్లు, అలాగే వారి కుటుంబానికి ఒక కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తామన్నారు.

# బీసీ సమస్యలపై ఐక్యంగా గళమెత్తుదాం

**- బీసీ హక్కులకై బిసి భరోసా బాట కార్యక్రమం చేపడతాం : మాజీ మంత్రి కొల్లు రవీంద్ర**

**బీసీ సాధికారతకు సార్థకత సాధిద్దాం : మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు**

**మచిలీపట్నంలో విద్యార్థి అమర్నాథ్ గౌడ్‌కు నివాళులర్పించిన టీడీపీ నేతలు**



రాష్ట్రంలో జరుగుతున్న రాక్షస పాలనపై బీసీ కులాలన్నీ ఏకతాటిపై వచ్చి వైసీపీ ప్రభుత్వాన్ని కట్టడి చేసేలా బీసీ సమస్యలపై గళమెత్తుదాం అని మాజీమంత్రి పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. శనివారం మచిలీపట్నం పార్లమెంట్ కార్యాలయంలో రాష్ట్ర బిసి ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి అధ్యక్షతన నిర్వహించిన బీసీ సాధికార సంఘాల సమావేశంలో మాజీమంత్రి కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంట్ అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు ముఖ్య అథితులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పదో తరగతి విద్యార్థి అమర్నాథ్‌గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మౌనం పాటించారు. బీసీ హక్కులకై బిసి భరోసా బాట కార్యక్రమం ఈ సమావేశంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... రాష్ట్రంలో బీసీలపై ప్రతిరోజు నిత్యం దాడులు జరుగుతూనే ఉన్నాయని, దాడుల్ని ప్రశ్నించిన ప్రజాప్రతినిధులపై సైతం పోలీసులు అక్రమ కేసులు బనాయించి జైల్లో పెడుతున్నారని అన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుతో మొదలైన బీసీలపై కక్ష సాధింపు నిరంతరంగా కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని, అందుకు ప్రత్యక్ష ఉదాహరణే ఉప్పాల అమర్నాథ్‌గౌడ్ హత్య ఉదంతమన్నారు. వైసీపీకి కార్యకర్త పెట్రోల్ పోసి సజీవ దహనం చేయడం రాష్ట్రాన్ని కలిచివేసిందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో 26 మంది బీసీ నాయకుల్ని పొట్టనుపెట్టుకున్నారు. 650 మంది బీసీ నాయకులపై అక్రమ కేసులు బనాయించారు. 2006 మంది బీసీ నాయకుల ఆస్తులు ధ్వంసం చేశారని కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. గుడివాడలో ముఖ్యమంత్రి కార్యక్రమంలో నిరసన తెలియజేసిన తెలుగు మహిళలపై సైతం పోలీసులు వేధింపులకు పాల్పడుతున్నారని, ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తే అరెస్టు చేస్తారా? అని ప్రశ్నించారు. ఈ విధంగా బీసీలపై దాడులు చేస్తుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు టీడీపీ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన బిసి సాధికార సంఘాల ద్వారా బీసీలలో సార్థకతను సాధిద్దామని కొనకళ్ళ నారాయణరావు పిలుపునిచ్చారు. ముక్కుపచ్చలారని ఉప్పల అమర్నాథ్ గౌడ్ పై జరిగిన ఈ దమన కాండ ఈ జగన్ మోహన్ రెడ్డి మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తుంది. నాయకుని దగ్గరనుండి కార్యకర్తల వరకు దాడులు చేయడమే వారి ప్రధాన అజెండాగా పెట్టుకున్నారు. అందులోనూ బీసీ లంటే ఇంకా అలుసైపోయింది అని పేర్కొన్నారు. కులాల వారీగా బలోపేతమై కుల సమస్యలపై అవగాహన పెంచుకొని సమస్యలపై ఎక్కడికక్కడ స్థానిక ప్రజలతో చర్చించి ఆ సమస్యల పరిష్కారానికి మార్గం చూపేలా స్థానికంగా నాయకత్వం తయారవ్వాలని కోరారు. బీసీ సమస్యలపై స్పందించే ఏకైక పార్టీ టీడీపీ అసలు బీసీలకు రాజ్యాధికారాన్ని కల్పించిన పార్టీ టీడీపీ అన్న ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు వరకు బీసీల సమస్యలపై గళమెత్తుందన్నారు. కార్యక్రమం అనంతరం బస్టాండ్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి ఉప్పాల అమర్నాథ్ గౌడ్ కి నివాళు లర్పించారు. ప్రభుత్వ ధమనకాండను నిరసిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

చైతన్యరథం

# కోట్లాది మంది ప్రజలకు భవిష్యత్తుకు భరోసా కల్పించనున్న టీడీపీ మేనిఫెస్టో

- పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి : మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ -



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఇటీవల జరిగిన మహానాడు వేదికగా విడుదల చేసిన టీడీపీ మొదటి విడత మేనిఫెస్టోలోని అంశాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, కోట్లాది మంది నవ్యాంధ్ర ప్రజల భవిష్యత్తుకు భరోసా కల్పించే విధంగా రూపొందించిన పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శనివారం సత్తెనపల్లి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వరరావు అధ్యక్షతన మండలంలోని కంకణాలపల్లి గ్రామంలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కన్నా పాల్గొన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో రూపొందించిన మేనిఫెస్టోనులోని అంశాలను వివరించిన ఆయన పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు భీమినేని వందనా దేవి, కంకణాలపల్లి మాజీ ఎంపిటీసి పచ్చ సుధీర్, మాజీ సర్పంచ్ కొబ్బరి సుబ్బారావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు ఆళ్ల సాంబయ్య, ముక్కుపాటి రామచంద్రయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కోయ లక్ష్మయ్య , పెదమక్కెన సర్పంచ్ సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, కట్టా రమేష్, లగడపాటి గజానన, మాజీ సర్పంచ్ గద్దె అప్పారావు, కాళీ ప్రసాద్, నందిగామ సర్పంచ్ విజయ్ కుమార్, షేక్ మస్తాన్ వలి, నిమ్మగడ్డ వెంకటేశ్వరావు, సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కంకణాలపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముభీనా వైద్యానికి పూర్తి ఖర్చులు భరిస్తా

- మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి -



నంద్యాలలోని నందమూరి నగర్ చెందిన ముభినా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న నంద్యాల నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి వైద్యానికి అయ్యే ఖర్చులు భరించేందుకు ముందుకు వచ్చారు. భూమా ఆదేశాల మేరకు నంద్యాల నియోజకవర్గం మైనారిటీ ప్రధాన కార్యదర్శి మస్తాన్ బాబా, 37 వార్డ్ ఇన్ ఛార్జ్ మంజుల వెంకట స్వామి, షైక్ రసూల్, సలామ్ ఖాన్ నందమూరి నగర్, స్థానిక నేతలు పరామర్శించారు. తమ ముభినా వైద్యానికి సహకరించిన భూమా బ్రహ్మానందరెడ్డికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బాబు విజన్ సంపద సృష్టి... జగన్ విజన్ రాష్ట్ర వినాశనం

- మహిళలను ప్రశంసించిన పామర్రు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి వర్ల కుమార్ రాజా -

బాబు విజన్ సంపద సృష్టి... జగన్ విజన్ రాష్ట్ర వినాశనం చేస్తున్నడని పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా ప్రశ్నించారు. రెండు రోజుల క్రితం గుడివాడలో ప్రభుత్వ విధానాలను ప్రశ్నించి, బెలూన్లు ఎగరేసి నిరసన తెలిపినందుకు అరెస్టై, బెయిల్‌పై విడుదలైన నిర్మలమ్మ, తులసిరాణిలను కలిసి అభినందించారు. చంద్రబాబు ఇల్లు కడితే.. జగన్‌రెడ్డి రంగులు వేశాడు. చంద్రబాబు పెట్టుబడులు తెస్తే జగన్‌రెడ్డి అప్పులు తీస్తున్నాడు అంటూ.. వాస్తవాలను మాట్లాడినందుకు గుడివాడలో దళిత మహిళ నిర్మలమ్మ, తులసిరాణిలపై తప్పుడు కేసులు పెట్టి రెండు రోజులుగా ఇబ్బందులు పెట్టి ఏం సాధించారని ప్రశ్నించారు. దళితులు నోరెత్తితే జగన్‌రెడ్డి, కొడాలి నాని ఎందుకు ఒంటి కాలిపై లేస్తున్నారు. దళితులు మాట్లాడకూడదా.? దళితులకు వాక్ స్వాతంత్రం లేదా? ప్రభుత్వ దుర్మార్గాన్ని ప్రశ్నించిన ఇద్దరు మహిళలని అరెస్టు చేసి రెండు రోజులుగా స్టేషన్ల చుట్టూ తిప్పి, అవస్థలకు గురి చేయడం దుర్మార్గం. కొడాలి నాని కళ్లల్లో ఆనందం చూడడం కోసం పోలీసులు తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలి. బెలూన్ ఎగరేసి నిరసన తెలిపితే జైల్లో పెడతారా? చట్టాన్ని, నిబంధనలను తుంగలో తొక్కి అక్రమంగా అరెస్ట్ చేసిన వారిపై తప్పకుండా ప్రైవేట్ కేసులో పెడతాం. జగన్‌రెడ్డి, కొడాలి నాని ఎన్ని అరాచకాలు చేసినా, ఎన్ని తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు చేసినా... అదిరేది లేదు.. బెదిరిది లేదు. ఎన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా వచ్చే ఎన్నికల్లో గెలిచేది తెలుగుదేశమే, ముఖ్యమంత్రి అయ్యేది చంద్రబాబే. ఎప్పటికైనా గెలిచేది న్యాయమే. జగన్‌రెడ్డి,



కొడాలి నానిల అరాచకాలను ప్రజా కోర్టులో నిగ్గు తేలుస్తాం. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పామర్రు నియోజకవర్గ తెలుగుయువత నాయకులు కెదరాసిపల్లి శ్రీనివాస్ తదితరులు తెలుగుయువత పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా పనిచేయాలి

- శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి కోళ్ల లలిత కుమారి -



రానున్న శాసనసభ ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా పని చేయాలని విజయనగరం జిల్లా శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి కోళ్ల లలిత కుమారి అన్నారు. మండల కేంద్రం కొత్తవలస మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న చింతలదిమ్మ గ్రామంలో మండల టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ, టీడిపి రాష్ట్ర జీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు హారతులిస్తూ, బ్రహ్మారథం పట్టారు. ఈ సందర్భంగా లలితకుమారి మాట్లాడుతూ టీడీపీ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన వరాలు పార్టీ విజయానికి సోపానాలుగా భావించి ప్రజలకు వివరించాలని ఆయన హితవు పలికారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు తయారుచేసిన మేనిఫెస్టోను కార్యకర్తలు ప్రతి ఒక్క వాటర్కు వివరించి ఓటరు పార్టీ వైపు మళ్ళించాలని తద్వారా రాష్ట్రంలో పార్టీ విజయం మోగించేలా సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మహానాడు వేదికగా మహిళలకు మహాశక్తిలో భాగంగా మేనిఫెస్టోలో 18సం. నుండి 59సం. లోపున్న ఇంట్లో ఎంత మంది మహిళలు ఉంటే అందరికీ నెలకు రూ.1,500/- చొప్పున ఇస్తామనడం, జిల్లాలోని ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందించడం, ఒక ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తామనడం, ప్రతీ యేటా తల్లికి వందనం లో భాగంగా ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు బడికి వెళ్తే అందరికీ ఏటా రూ.15,000/- చొప్పున మహిళల ఖాతాల్లో జమ చేస్తామని భరోసా ను ఇవ్వడం, ప్రతీ రైతుకు ప్రతి ఏటా రూ.20,000/- ఇవ్వడం,



చదువుకొని నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతిగా నెలకు రూ.3,000/- అందించడం రాష్ట్ర ప్రజలకు చాలా మేలు కలుగుతుందని ఆమె పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు క్షేత్రస్థాయిలో వైసీపీ ప్రభుత్వం యొక్క వైఫ్యలాలను ఎండ కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర జీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), కొత్తవలస మండలం టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శలు కొరుబోలు అప్పారావు, కొత్తవలస మాజీ ఎంపీటీసీ ఎల్లపు సూరిబాబు, ఇమంది దేముడుబాబు, అక్కిరెడ్డి వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ద్రోహి జగన్‌రెడ్డి
# బీసీల బాంధవుడు చంద్రన్న

## రిజర్వేషన్లు

చంద్రన్న : 34 శాతం
జగన్ : 24 శాతం
నష్టం : బీసీలకు 16,800 రాజ్యాంగ పదవులు దూరం



## బీసీ కార్పొరేషన్లు



చంద్రన్న: 4.24 లక్షల మందికి రూ.2700 కోట్ల స్వయం ఉపాధి రుణాలు
జగన్ : ఉత్సవ విగ్రహాల్లా కార్పొరేషన్లు
నష్టం : స్వయం ఉపాధి, సంక్షేమం దూరం.

## సబ్ ప్లాన్




చంద్రన్న : రూ.36 వేల కోట్లు ఖర్చు – సబ్ ప్లాన్ మళ్లింపు లేదు
జగన్ : రూ.75,760 కోట్లు దారి మళ్లింపు
నష్టం : సాధికారత, అభివృద్ధి దూరం



## స్టడీ సర్కిల్స్

చంద్రన్న : 9224 మందికి సివిల్స్ కోచింగ్
జగన్ : రద్దు
నష్టం : ప్రభుత్వ ఉద్యోగాలు రాకుండా కుట్ర





## విదేశీ విద్య

చంద్రన్న : 1975 మందికి
జగన్ : శూన్యం
నష్టం : విదేశాల్లో విద్యకు దూరం.



## ఆదరణ

చంద్రన్న : రూ.964 కోట్లతో 130 రకాల పరికరాలు
జగన్ : రద్దు
నష్టం : స్వయం ఉపాధికి యాంత్రిక సాయం దూరం

## బీసీ భవన్స్, కమ్యూనిటీ హాల్స్

చంద్రన్న : 13 బీసీ భవనాలు, 1187 కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం
జగన్ : నిర్మాణాలు నిలిపివేశారు
నష్టం : సామాజికంగా వెనుకబాటు

# బీసీల ద్రోహి జగన్‌రెడ్డి
# బీసీల బాంధవుడు చంద్రన్న



## చేనేత సంక్షేమం

చంద్రన్న : సబ్సిడీలతో 12 పథకాలు అమలు – ఒక్కో కుటుంబం ఏటా రూ.50 వేల లబ్ధి

జగన్ : పథకాలు, సబ్సిడీలు రద్దు – 20% మందికే నేతన్న నేస్తం

నష్టం : ఉపాధి లేమి, వలసలు



## మత్స్యకార సంక్షేమం

చంద్రన్న : 90శాతం సబ్సిడీతో వలలు, పడవలు – మత్స్యకారులకే చెరువులు

జగన్ : పడవలు, వలలు రద్దు – చెరువులు స్వాహాకు జీవో నెం.217 కుట్ర

నష్టం : ఉపాధి లేమి, వలసలు



## కల్లుగీత కార్మికుల సంక్షేమం

చంద్రన్న : అమ్మకాలు ప్రోత్సహించేలా కల్లు పాలసీ – తాటి, ఈత చెట్ల పెంపకం

జగన్ : కల్లు గీస్తే కేసులు – మద్యం కోసం కల్లు పాలసీ

నష్టం : ఉపాధి లేమి, వలసలు



## యాదవ సంక్షేమం

చంద్రన్న : రూ.395 కోట్లతో జీవాలు, రూ.278 కోట్లతో ఇతర సబ్సిడీలు

జగన్ : అన్నీ రద్దు

నష్టం : ఉపాధి లేమి, వలసలు



## రజక సంక్షేమం

చంద్రన్న : 821 దోబీ ఘాట్స్ నిర్మాణం –ఉచిత విద్యుత్–ఆదరణతో వాషింగ్ మెషిన్లు

జగన్ : దోబీ ఘాట్స్ నిర్మాణం రద్దు–ఉచిత విద్యుత్ రద్దు వైసీపీ నేతల వేధింపులు

నష్టం : ఉపాధి లేమి, వలసలు

బీసీలు ఎప్పటికీ వెనుకబడే ఉండాల్నా?

## నామినేటెడ్ పదవులు

చంద్రన్న : టీటీడీ, ఏపీఐఐసీ, తుడా లాంటి కీలక స్థానాలు

జగన్ : అన్నీ సొంత వర్గానికే

నష్టం : రాజకీయంగా అణగదొక్కారు



## భూములు

చంద్రన్న : బీసీ భూములకు ప్రభుత్వమే రక్షణ

జగన్ : 8,000 ఎకరాలు బలవంతంగా లాక్కున్నారు

నష్టం : ఉపాధి లేక రోడ్డున పడ్డారు

# అగ్రిగోల్డ్ బాధితులను నమ్మించి నట్టేట ముంచిన జగన్

- రాష్ట్ర ప్రభుత్వం, మార్గదర్శి డిపాజిటర్లు పై చూపిస్తున్న వల్లమాలిన ప్రేమ అగ్రిగోల్డ్ డిపాజిటర్లు పై ఎందుకు చూపడంలేదు
- అగ్రిగోల్డ్ బాధితులకు టిడిపి ప్రభుత్వమే చేసింది తప్ప, వైసిపి ప్రభుత్వం చేసింది ఏమి లేదు
- తక్షణమే జగన్ మోహన్ రెడ్డి గారు ఇచ్చిన హామీ మేరకు అగ్రిగోల్డ్ డిపాజిట్ దారులకు తక్షణమే డబ్బు చెల్లించాలి.
- తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి



అగ్రి గోల్డ్ బాధితులకు సత్వరమే డబ్బులు చెల్లించాలని కోరుతూ అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు లోని కే పి ఆర్ కళ్యాణ మంటపం లో జరిగిన రాజకీయ పార్టీల,ప్రజా,సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో తెలుగుదేశం పార్టీ తరుపున పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. కోర్టు సంగతి,కంపెనీ సంగతి నేను చూసుకుంటాను, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో అగ్రి గోల్డ్ భాదితులు అందరికీ డబ్బులు చెల్లిస్తానని హామీ ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డి గారు, అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచినా, వారికి ఇచ్చిన హామీని నెరవేర్చకుండా వారిని నమ్మించి మోసం చేశారు. అధికారం లోకి వచ్చిన వెంటనే మొదటి బడ్జెట్లో నే రూ 3000 కోట్లు కేటాయింది వారికి డబ్బులు చెల్లిస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఆ సంస్థ ఆస్తులు వేలం వేయటం ద్వారా వచ్చిన డబ్బులు,తెలుగుదేశం ప్రభుత్వం వారి కోసం కేటాయించిన డబ్బులు ఏడాదిన్నర తరువాత కొంత మందికి ఇచ్చి చేతులు దులుపుకున్నారు.ఇంకా దాదాపు నాలుగు వేల కోట్లు చెల్లించి వలసి ఉంది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆగ్రి గోల్డ్ బాధితులు ఎవరూ నష్ట పోకూడదనే ఉద్దేశంతో న్యాయ పరంగా వారికి రక్షణ కల్పించడంతో పాటు, హైకోర్టు ద్వారా ఆసంస్థ ఆస్తులను సీజ్ చేసి వాటిని వేలం వేసి ఆ వచ్చిన డబ్బుల్ని అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లించాలనే ప్రయత్నం చేసింది. అయితే వైసిపి వారు, తెలుగుదేశం పార్టీ వారు బినామీ పేర్లతో అగ్రిగోల్డ్ ఆస్తులు తక్కువ ధరకే కొట్టేస్తున్నారని ప్రచారం చేయడమే కాకుండా ఆ ఆస్తులు కొనేందుకు ముందుకు వచ్చిన జీ గ్రూప్ పై కూడా అనేక ఆరోపణలు చేయడంతో వారు వెనక్కు వెళ్ళారు వైసీపీ వారు వాడు అడ్డుకోకుండా ఉండి ఉంటే అగ్రిగోల్డ్ బాధితులకు అప్పుడే డబ్బులు వచ్చి ఉండేది. ఎటువంటి ఇబ్బందులూ లేని మార్గదర్శి డిపాజిట్ దార్లుకు ఏదో నష్టం జరిగిందని మార్గదర్శి సంస్థను వేదిస్తున్న జగన్ మోహన్ రెడ్డి గారు,లక్షలాది మంది డిపాజిట్ దార్లను ముంచిన అగ్రిగోల్డ్ సంస్థ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?వారి ఆస్తులను ఎందుకు అమ్మి బాధితులకు ఎందుకు డబ్బులు చెల్లించడం లేదు? ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీకి కట్టుబడి వారికి వెంటనే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకూ వారు చేపట్టే అన్ని రకాల ఆందోళనలకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి శ్రీ నారా లోకేష్ పాదయాత్ర నెల్లూరు జిల్లాలో కొనసాగుతుందని. ఈ సందర్భంగా అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి,వారితో సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు.

# బాపట్ల, వైజాగ్ ఘటనలపై డీజీపీ ఏం సమాధానం చెబుతారు?

- శాంతిభద్రతలు అదుపులో ఉంటే బాపట్ల ఘటన ఏవిధంగా చోటుచేసుకుంది?
- సొంత పార్టీ ఎంపీ కుటుంబం కిడ్నాప్ గురైతే సీఎం స్పందించకపోవడమా?
- రాష్ట్రంలో అసాంఘిక శక్తులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి
- పట్టించుకోవాల్సిన సీఎం, మంత్రులు మౌనం వహించడం దారుణం
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ ఆగ్రహం



రాష్ట్రంలో శాంతి భద్రతలు బాగున్నాయని, డీజీపీ చెప్పిన కొన్ని గంటల్లోనే బాపట్ల జిల్లా, ఉప్పాలవారిపాలెంకు చెందిన, పదవ తరగతి చదువుతున్న విద్యార్థి అమర్నాథ్‌పై పెట్రోల్ పోసి కాల్చి చంపిన సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా అందర్నీ కలచి వేసింది. ఈ సంఘటన రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని చెప్పడానికి ఇంతకంటే ఇంకో ఉదాహరణ ఉంటుందా? దీనికి రాష్ట్ర డీజీపీ ఏం సమాధానం చెబుతారు? అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ వ్యాఖ్యానించారు. వెనుకబడిన వర్గాలకు చెందిన వారు తమ భద్రత కోసం అగ్రకులాల వారిని ప్రశ్నించటమే వారు చేసిన నేరమా? అని ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. "వైసీపీ పాలన అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు. కొందరు యువత సైకోలుగా తయారై... అనేక సంఘటనలు వరుసగా జరుగుతున్నా? ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నోరుమెదపక పోవటమే ప్రధాన కారణం. అలాగే వాలిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవటం రెండవ కారణం. నేరం చేసిన వారు వైసీపీ కి చెందిన వారైతే పోలీసులు వారి పట్ల మెతక వైఖరి అవలంభించడం మూడవ కారణం. ఈ కారణాలతో రాష్ట్రం లో నేరగాళ్ళ నిర్భయంగా పెట్రేగి పోతున్నారు. రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా సరఫరా అవుతుంది. గంజాయి సేవించిన నేరగాళ్లు విచక్షణ కోల్పోయి రేపులు, హత్యలు, కిడ్నాప్‌లు, దొంగతనాలకు పాల్పడుతున్నారు. ప్రకాశం జిల్లాలో హనుమయమ్మను ట్రాకర్ తో తొక్కి చంపిన ఘటన మంచి నేటి వరకు 15 రోజుల్లో 15 తీవ్రమైన సంఘటనలు చోటుచేసుకోవడం బాధాకరం. ఈ ఘటనలపై ముఖ్యమంత్రి కనీసం స్పందించకపోగా... రాష్ట్రంలో శాంతి భద్రతలు బాగున్నాయని డీజీపీ చెప్పడం భావ్యం కాదు." అని సయ్యద్ రఫీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నేతలకు ఊడిగం చేస్తున్న పోలీసులు రాష్ట్రంలో 'దిశ' చట్టం అమలులో ఉందని' దిశ' పోలీసు స్టేషన్లను ఆర్భాటం ప్రారంభించిన సీఎం జగన్‌రెడ్డి... ఆ పోలీసు స్టేషన్ల వల్ల ఎవరికి ఉపయోగం కలుగుతుందో అర్థం కావడం లేదని రఫీ వ్యాఖ్యానించారు. ప్రతి రోజు ఏదో ఒక జిల్లాలో ఏదో ఒక సంఘటన జరుగు తూనే ఉన్నాయి. ఇంత జరుగుతున్నా? ప్రభుత్యం తీసుకుంటున్న చర్యలు మాత్రం శూన్యం. యధ్చేగా నేరానికి పాల్పడుతున్న నేరగాళ్లు బరితెగించి తాము వైసీపీలో చేరితే తమ జోలికి ఎవరూ రాలేరన్న ధీమాలో ఉండటం... పోలీసు లు కూడా నేరం చేసిన వారిని వదిలేసి ఫిర్యాదు చేసిన బాధితుల్ని ఇబ్బందులకు గురిచేయడం దారుణం. అధికార పార్టీకి చెందిన వారైతే వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా రాచమర్యాదలు చేయడం పరిపాటిగా మారింది. ప్రభుత్వంలోని పెద్దలకు పోలీసులు ఊడిగం చేయడం దుర్మార్గం. వైజాగ్ లో ఎంపీ కుటుంబ సభ్యులను కిడ్నాప్ చేసిన సఘటనపై వరస సంఘటనల పై హోమ్ మంత్రి తానేటి వనిత ఇంత వరకు ఎటువంటి ప్రకటన కూడా చేయక పోవటం చూస్తే ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇంత బాధ్యత రహితమైన ప్రభుత్యాన్ని ప్రజలు గతంలో ఎన్నడూ చూసి ఉండరు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు. విద్యార్థి అమర్నాథ్ పై పెట్రోల్ పోసి కాల్చి చంపిన వారిని తక్షణం గుర్తించి చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం అందించాలి" అని రఫీ డిమాండ్ చేశారు.



పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో బుక్కపట్నం మరియు కొత్తచెరువు మండలాల క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లులు టిడిపి నాయకులు, కార్యకర్తలతో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సమావేశం నిర్వహించడం జరిగింది.

చైతన్యరథం

# మేనిఫెస్టోను ప్రతి ఇంటికీ తీసుకెళ్ళాలి

- మేనిఫెస్టోలో అంశాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలి
- ఈ ప్రభుత్వం వారిని ఎలా మోసం చేస్తుందో తెలియజేయాలి
- టిడిప జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



పెనుగంచిప్రోలు మండలం,

పెనుగంచిప్రోలు తంబరేణి గార్డెన్స్ నందు జరిగిన భవిష్యత్తుకు గ్యారెంటీ మండల చర్చావేదిక, విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ.. భవిష్యత్తుకు గ్యారంటీ అంటూ టీడీపీ విడుదల చేసిన మేనిఫెస్టోను బలంగా ప్రతీ ఇంటికీ తీసుకు వెళ్ళాలన్నారు. మేనిఫెస్టో లో అంశాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించి. ఈ ప్రభుత్వం వారిని ఎలా మోసం చేస్తుందో తెలియజేయాలి. జగన్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలు, వ్యవస్థలకూ నష్టం కలిగిందన్నారు. మహిళలను శక్తి వంతులను చేయడం.. తల్లికి వందనం.. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు.. రైతుల సమస్యలు.. బీసీ లకు రక్షణ పై తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యతను టీడీపీ శ్రేణులు స్వీకరించాలన్నారు. నాడు చంద్రబాబు తెచ్చిన డ్వాక్రా పథకాలతో మహిళ ఈ రోజు కుటుంబానికి అండగా నిలబడింది. పేదవాళ్ళని ధనవంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఎవరైతే పార్టీకి కష్టకాలంలో ఉన్న ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా మని ఆయన ఈ సందర్భంగా తెలియ జేశారు. మనం అభివృద్ధి చేయడంలో బిజీగా ఉంటే దొంగలు ఒక్కచాన్స్ పేరుతో ప్రజలను మోసం చేశారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో శాంతి భద్రతల పరిరక్షణ కొరవడిందని నేరగాళ్లు పెట్రేగిపోతున్నారు ఎంత తీవ్రమైన చర్యలకు తెగబడిన వారిని ఎవరు ఏం చేస్తారని ధీమాతో నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. అధికార పార్టీ ఎంపీ ఇంటీని తమ అధీనం అధీనంలోకి తీసుకొని ముగ్గురిని బీహార్ గ్యాంగ్ తరహాలో కిడ్నాప్ చేసిన నిఘా వ్యవస్థ ఏం చేస్తుందని అన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని శ్రీరాం తాతయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, జగ్గయ్యపేట మండల టీడీపీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, తోట నాగమల్లేశ్వరరావు, పెనుగంచిప్రోలు, నందిగామ మండల, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల కోసం టీడీపీ బీసీల భరోసా బాట



- బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారం, బంగారు భవితకై మన భవిష్యత్తు- మన చేతిలోనే క్షేత్రస్థాయి కార్యక్రమం

- అనంతపురం జిల్లా టీడీపీ కార్యాలయంలో బీసీల భరోసా బాట పోస్టర్ ను ఆవిష్కరించిన అనంత పురం, శ్రీ సత్యసాయి తెలుగుదేశం పార్టీ నేతలు

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా శ్రేణులంతా కలిసి పని చేయాలని తెలుగుదేశం పార్టీ అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల అధ్యక్షులు కాలువ శ్రీనివాసులు, బి.కే పార్థసారథి పిలుపునిచ్చారు. శనివారం ఉదయం అనంతపురం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీల భరోసా బాట పోస్టర్ ను ఉమ్మడి జిల్లాల తెలుగుదేశం పార్టీ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బికె, కాల్వ మాట్లాడుతూ జనాభాలో సగ భాగం కంటే ఎక్కువగా ఉన్న బీసీలు నేటికీ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఇలా అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారని మొట్ట మొదటిసారి మహానీయుడు ఎన్టీఆర్ బీసీలను గుర్తించి అన్ని రంగాలలో ప్రాతినిధ్యం కల్పించారని స్థానిక సంస్థల ఎన్నికల్లో 24% రిజర్వేషన్ ను ఏర్పాటు చేసి ఉమ్మడి రాష్ట్రంలో కొన్ని వేల మంది బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించారని అనంతరం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు స్థానిక సంస్థల లో 24 నుంచి 34 శాతానికి రిజర్వేషన్ ను పెంచడం ద్వారా తెలుగుదేశం పార్టీ బీసీల పక్షపాతిగా పేరుగాంచిందని తెలిపారు. నేడు ఈ సైకో ప్రభుత్వంలో నిత్యం బీసీలపై దాడులు జరుగుతున్నాయని 26 మంది బీసీ నేతలు హత్యకు గురయ్యారని కొన్ని వేల మందికి పైగా అక్రమ కేసుల్లో ఇరికించారని స్థానిక సంస్థల్లో 34 శాతం ఉన్న బీసీల రిజర్వేషన్ ను 24 శాతానికి తగ్గించడం ద్వారా 16,000 మంది పైగా బీసీ నేతలు స్థానిక సంస్థల్లో పదవులు కోల్పోయారని తెలిపారు. మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని తెలుగుదేశం పార్టీ బడుగు, బలహీన వర్గాల పార్టీ అని క్షేత్రస్థాయిలో పర్యటించి వైకాపా ప్రభుత్వ నిరంకుశ విధానాలను ప్రజలకు వివరించాలని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే బీసీల సంక్షేమం కోసం ఏ కార్యక్రమాలు చేపడుతుందో వివరించాలని తెలిపారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, మడకశిర ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామి తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్, అనంతపురం జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నరసింహులు, తెలుగుదేశం పార్టీ కురుబ, గాండ్ల, కుమ్మరి శాలివాహన సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్లు గంగలకుంట రమణ, గాండ్ల విశాలాక్షి, మదనాపు పోతలయ్య వడ్డెర సాధికార సమితి జిల్లా కన్వీనర్ వడ్డే వన్నూరప్ప, టీడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లెపు నాగేంద్ర ఉమ్మడి జిల్లా టీడిపి బీసీ సెల్ నేతలు, బీసి సాధికార సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరసన తెలుపుతూ నల్ల బెలూన్లు ఎగరేసే హక్కు కూడా ప్రజలకు లేదా?



- ఇదే మన్న నియంతృత్వ పాలన?
- అరెస్టు అయిన తెలుగు మహిళల్ని పరామర్శించిన యార్లగడ్డ సుచిత్ర

ముఖ్యమంత్రి జగన్ గుడివాడ పర్యటనను వ్యతిరేకిస్తూ నల్ల బెలూన్లు ఎగురవేసేరానే నేపంతో దళిత మహిళల్ని అరెస్టు చేసి రాత్రింతా స్టేషన్లో ఉంచడం బాధాకరమని, తమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడం కూడా నేరమేనా? అని తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా నల్ల బెలూన్లు ఎగరేసే హక్కు ప్రజలకు లేదా? ఇదేమన్న నియంతృత్వ పాలన అని నిలదీశారు. దళిత మహిళలని కూడా చూడకుండా అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్లో ఉంచుతారా? ఇదేనా జగన్ మహిళలకు ఇచ్చేగౌరవం? అని ఆమె ప్రశ్నించారు. తెలుగు మహిళలు ఆసీలేటి నిర్మల, సిరిపురపు తులసిరాణిలను అక్రమంగా అరెస్ట్ చేసి పామర్రు నియోజకవర్గం పెద పారుపూడి పోలీస్‌స్టేషన్‌కు తరలించాడాన్ని సుచిత్ర తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ అయిన మహిళల్ని శనివారం సుచిత్ర పరామర్శించారు. తాము అండగా ఉంటామని భయపడాల్సిన పనిలేదని వారికి ధైర్యం చెప్పారు. అరెస్ట్ అయిన మహిళలను పరామర్శించిన వారిలో టీడీపీ అంగన్వాడీ డ్వాక్రా రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బొప్పన నీరజ, తెలుగు మహిళ మచిలీపట్నం పార్లమెంట్ అధికార ప్రతినిధి పాలడుగు వినీల, తెలుగు మహిళా నాయకురాలు లక్ష్మీ, గన్నవరం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు మేడీపల్లి రమాదేవి, గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ రావి వెంకటేశ్వరరావు వివిధ మండల పార్టీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

చైతన్యరథం

# దివిసీమలో యథేచ్ఛగా అక్రమదందాలు

- అధికార యంత్రాంగం తీరు అభ్యంతరకరం
- జగనన్న కాలనీల పేరుతో మట్టి దందా
- దివిసీమలో దోపిడికి సర్వ సైనాధ్యక్షుడు కడవకొల్లు
- ఎమ్మెల్యే ఆశీస్సులతోనే అక్రమ దందా
- దివిసీమ లుంటాక (కొల్లగొట్టేవారు) కడవకొల్లు
- దివిసీమ రక్షణకు.. మనుగడకు పోరాటం చేయాలి
- ప్రజలంతా వాస్తవాలు గ్రహించాలి
- మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్



దివిసీమలో మట్టి..ఇసుక.. సహజ వనరులను యథేచ్ఛగా దోచేస్తూ అధికార పార్టీ అక్రమ దందాలకు పాల్పడుతోందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మండిపడ్డారు. అవనిగడ్డలోని తన స్వగృహంలో మండలి మీడియాతో మాట్లాడుతూ..అక్రమ దందాలు ఎన్ని జరుగుతున్నా అధికార యంత్రాంగం తీరు తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. జగనన్న కాలనీల పేరుతో మట్టి దందా కొనసాగుతున్నా పట్టించుకున్న అధికారులు లేరనీ..చట్టాలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారనీ.. ప్రశ్నించిన వారి అణిచివేసేందుకు ప్రయత్నించటం దుర్మార్గమన్నారు. దివిసీమలో జరుగుతున్న ఈ దోపిడీకి సర్వ సైన్యాధ్యక్షుడు కడవకొల్లు నరసింహారావు అని బుద్ధప్రసాద్ ఆరోపించారు. ఎమ్మెల్యే ఆశీస్సులతో అక్రమ దందా జరుగుతోందని ఆయన విమర్శించారు. దివిసీమ లుంటాక (కొల్లగొట్టేవారు) కడవకొల్లు నరసింహారావు అని ఆయన అభివర్ణించారు. దివిసీమ రక్షణ..మనుగడ కు ప్రతి ఒక్కరూ పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఉందనీ..జరుగుతున్న వాస్తవాలను ప్రజలు ఆలోచన చేయాలని మండలి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

భావదేవరపల్లిలో మట్టి దందా జరుగుతుందని గ్రామస్తులు చెబితే తాను వెళ్లి కళ్ళారా చూసి జరుగుతున్న తతంగాన్ని చూసి ఆశ్చర్యపోయానని తెలిపారు. చట్టాలని కాపాడాల్సిన అధికారులే చట్టాలను ఉల్లంగించడం.. మట్టి దందా ఎమ్మార్వో కనుసన్నల్లోనే జరుగుతుందని రైతులు ఆరోపించారని తెలిపారు. తవ్వకాలను రైతులు అడ్డగించి వాహనాలను పట్టిస్తే తూతూ మంత్రంగా జరిమానాలు విధించి వదిలేసారన్నారు. అధికారుల పనితీరు తీవ్ర అభ్యంతరంగా ఉందని మండిపడ్డారు. వాహనాలను సీజ్ చేసి కేసు పెట్టాల్సిన పరిస్థితి ఉంటే తవ్విన యంత్రాన్ని సైతం వదిలేసి మొక్కుబడిగా జరిమానాలు విధించారనీ.. కంచే చేను మేసిన చందాన అధికారులు తీరు ఉందని ఆయన తెలిపారు. ఈ మట్టి దందాను ప్రశ్నించి.. అడ్డుకోవాలనే ఉద్దేశంతో నాగాయలంక తహశీల్దార్ కార్యాలయ ముట్టడికి పిలుపునిచ్చామన్నారు. తెల్లవారేసరికి తెలుగుదేశం పార్టీ నాయకులను ఎక్కడికి అక్కడ అరెస్టులు చేయడం.. నోటీసులు ఇవ్వడం జరిగిందని తనకు సైతం పోలీసులు నోటీసులు అందిస్తే గాంధేయ పద్ధతుల్లో శాసనోల్లంఘనకు సిద్ధమని చెప్పి నోటీసులను అంగీకరించేది లేదని వారికి తెలియజేశానన్నారు. అధికార పక్షం చెప్పిందని ప్రశ్నించిన వారి గొంతు నొక్కాలని చూడటం సబబు కాదని మండలి తెలిపారు. సామాన్య రైతులు మట్టి తవ్వుకునేందుకు అనుమతి ఇవ్వని తహశీల్దార్ మట్టి దందాకు ఎలా అనుమతి ఇచ్చారని నంగేగడ్డకు బలహీనవర్గానికి చెందిన రైతు ఆవేదన వ్యక్తం చేస్తే ఈరోజు వారి ఇంటికి వెళ్లి బెదిరించారని తెలిపారు. వక్కపట్లవారి పాలెం సర్పంచ్ అంబటి శ్యామ్ ప్రసాద్ ఇందుకు నాయకత్వం వహించారని తెలిపారు. భావదేవరపల్లిలో తాను పర్యటించినప్పుడు ఎక్కడా నేతల పేర్లు ప్రస్తావించలేదని కానీ ముఖ్య సూత్రధారులు అందరూ ఈరోజు బయటికి వచ్చారని తెలిపారు. అంబటి బ్రాహ్మణయ్య గారు సర్పంచ్ గా ఉన్న సమయంలో తన తండ్రి మండలి వెంకట కృష్ణారావు గారు రాష్ట్రంలోనే మొట్టమొదటి కాలనీగా బ్రహ్మానందపురం కట్టించారనీ.. ఆ తర్వాత తాము అనేక కాలనీలు కట్టించామని ఇలా మట్టిదందా ఏరోజు చేయలేదే అని ఆయన ప్రశ్నించారు.

నాగాయలంక.. కోడూరు మండలంలోని 15 రోజుల సీసీ ఫుటేజీ ఇస్తే అక్రమ రవాణా విషయం బయల్పడుతుందనీ నేను మాట్లాడింది నిజమో కాదో తెలుస్తుందని ఆ సిసి ఫుటేజ్ ఇవ్వాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. జగనన్న కాలనీల పేరు చెప్పి మట్టిదందా చేస్తున్నారనేది జగమెరిగిన సత్యం అని.. మట్టి అంతా జగనన్న కాలనీలకే తరలిస్తున్నారా..అని మండలి ప్రశ్నించారు. విచ్చల విడిగా దోపిడీ జరుగుతున్నా ఎమ్మెల్యే మౌనం ఎందుకు వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ దోపిడీకి సర్వ సైన్యాధ్యక్షుడు కడవకొల్లు నరసింహారావు అని.. ఆయనకు ఎమ్మెల్యే ఆశీస్సులు ఉన్నాయని చెప్పారు. నరసింహారావు కు "దివిసీమ లుంటాక" అనే బిరుదు ఇవ్వటం సముచితమని ఆయన అభివర్ణించారు. ఎడ్లంక.. శ్రీకాకుళంతోపాటు నియోజకవర్గంలో జరుగుతున్న దోపిడీ అంతా ఇంతా కాదని మండలి వాపోయారు. ప్రశ్నించే వారిని అణిచివేయాలని చూడడం దుర్మార్గమైన చర్య అనీ.. దమ్ము ధైర్యం ఉంటే తమను తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లనివ్వాలి కదా అని ఆయన ప్రశ్నించారు. చట్టబద్ధంగా తవ్వకాలకు ఎలా అనుమతి ఇచ్చారో తహశీల్దార్ సమాధానం చెప్పేవారు కదా అని ఆయన అన్నారు.

జగనన్న కాలనీ లబ్ధిదారులను తీసుకువచ్చి ధర్నా చేయాలని చూడటం నన్ను అడ్డగించి బెదిరింపులకు దిగాలని చూడటం ఏంటన్నారు. ఎవరిని భయపెడతారని మండలి ప్రశ్నించారు. దివిసీమ లోని దందాను రాష్ట్రవ్యాప్తంగా తీసుకువెళ్లానని ఆయన తెలిపారు. ఇక్కడ జరుగుతున్న దోపిడీని అందలికీ తెలిసేలా చేశామని అధికార పార్టీ దౌర్జన్యాలకు తలవంచేవారు ఇక్కడ ఎవరూ లేరని ఏ రకంగా బుద్ధి చెప్పాలో ఆ రకంగా బుద్ధి చెప్పగలమని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమాలతో చైతన్యం కలిగిన దివి ప్రాంతంలో నేడు దివిసీమ రక్షణ.. మనుగడ కోసం ప్రతి ఒక్కరు పోరాటం చేయాల్సిన తరుణం ఆసన్నమైందని ప్రజలు ఆలోచించాలని మంచి..చెడులు బేరీజు వేసుకోవాలని మండలి విజ్ఞప్తి చేశారు.

### రాష్ట్రంలో 3 మర్డర్లూ.. 6 నేరాలతో

# రాక్షసపాలన సాగిస్తున్న జగన్‌రెడ్డి

- పిల్లాడి పై పెట్రోల్ పోసి కాల్చడం...అత్యంత దారుణం
- ఇన్ని నేరాలున్నా జరుగుతున్నా క్రైమ్ తగ్గిందని డీజీపీ చెప్పడం విడ్డూరం
- దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి
- నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ చదలవాడ అరవింద బాబు

బాపట్ల జిల్లా ఉప్పాలవారిపాలెంకు చెందిన పదో తరగతి విద్యార్థి అమర్నాథ్‌ను వైసీపీ రౌడీ పెట్రోల్ పోసి హత్య చేయిడం బాధాకరమని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ చదలవాడ అరవిందబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన... జగన్‌రెడ్డి పాలనలో బడుగు,బలహీన వర్గాలకు చెందిన సామాన్యులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో వైసీపీ గుండాలు విచ్చలవిడిగా అరాచకం చేస్తున్నారని మండిపడ్డారు. తన సోదరిని వేధించవద్దని అమర్నాథ్ చెప్పడంతో హంతకులు వైసీపీ గుండాల సహాయంతో అమర్నాథ్‌పై పట్టపగలే పెట్రోల్ పోసి నిప్పంటించారని చదలవాడ తెలిపారు. తమ అసమర్ధతను కప్పిపుచ్చుకునేందుకే ప్రభుత్వం అమర్నాథ్‌పై జగిన దాడిని వక్రీకరిస్తూ అసత్య ప్రచారం చేస్తుందన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా అరాచకాలు జరుగుతున్నాయని జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక బలహీన వర్గాలపై దాడులు పెరిగాయన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ... వైసీపీ రౌడీస్వామ్యాన్ని అమలు చేస్తున్నారని అరవిందబాబు ధ్వజమెత్తారు.




రాష్ట్రంలో ఏదో ఒక మూల అనునిత్యం బలహీన వర్గాల వారిపై దాడులు జరుగుతున్నా రాష్ట్రంలో క్రైమ్ రేటు తగ్గిందని డీజీపీ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సకల శాఖమంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి రాసిచ్చిన స్క్రిప్ట్‌ను డీజీపీ చదవకుండా అంతరాత్మ ప్రబోధానుసారం నిజాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని అరవిందబాబు డిమాండ్ చేశారు.

చైతన్యరథం

### జగన్‌పాలనలో కంటే మెరుగైన

# సంక్షేమ పథకాలను అందరికీ అందిస్తాం

▼ 9వ డివిజన్ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

జగన్మోహన్రెడ్డి పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల కంటే చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత మెరుగైన సంక్షేమ పథకాలను అందరికి అందేలా చేస్తామని తూర్పు నియోజక వర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చెప్పారు. కరెంట్ బిల్లుతో సంబంధం లేకుండా ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందిస్తామ న్నారు. శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 9వ డివిజన్ పటమట లంక చేపల మార్కెట్ ఏరియా లో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అక్కడి వ్యాపారులతో మాట్లాడి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల కరపత్రాన్ని వారికి అందచేశారు. ఈ సందర్భంగా **ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ..** చేపల మార్కెట్లో విక్రయాలు లేక వ్యాపారులు అల్లాడుతున్నారని, అమరావతి రాజధానిగా ఉన్న సమయంలో వ్యాపారాలు బాగా జరిగేవని, జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత తమ వ్యాపారాలు సరిగా జరగడం లేదని వ్యాపారులు వాపోతున్నారన్నారు. అమరావతినే రాజధానిగా ఉంచాలని నగరంలోని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని చెప్పారు. అమ్మఒడి పథకంలో కుటుంబంలోని ఒక విద్యార్థికి మాత్రమే జగన్ ఇస్తున్నాడని, అది కూడా కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని అమ్మఒడి, ఫించన్లు నిలుపుచేస్తున్నారన్నారు. అందువల్లనే చంద్రబాబునాయుడు ప్రకటించిన మ్యానిఫెస్టోలో కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికి అమ్మఒడి డబ్బులు ఇస్తామని చెప్పారన్నారు. రూ.200 ఉన్న ఫించను చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క సారిగా వెయ్యి రూపాయలకు పెంచారని, తర్వాత దానిని రూ.2 వేలు చేశాడని చెప్పారు. తాను అధికారంలోకి వస్తే ఫించను రూ.3 వేలు చేస్తానని చెప్పిన జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి నాలుగు సంవత్సరాలుగా దాటుతున్నా రూ.3 వేలు ఫించను ఇవ్వడం లేదన్నారు. కరెంట్ ఛార్జీలను నాలుగు సంత్సరాల్లో 8 సార్లు పెంచి కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని సంక్షేమ పథకాలను రద్దు చేస్తున్న పరిస్థితి ఒక్క జగన్మోహన్రెడ్డి పాలనలోనే చూస్తున్నామ న్నారు. చంద్రబాబు నాయుడు అధికారం లోకి వచ్చిన తర్వాత కరెంట్ బిల్లుతో సంబంధం లేకుండా అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామ న్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన మ్యానిఫెస్టోతో వైఎస్సార్సీపీకి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చెప్పారు. కల్తీ మద్యం విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో



జగన్ సర్కార్ చెలగాటం ఆడుతోంద న్నారు. ఏదైనా మంచి పథకం ఉంటే తర్వాత అధికారంలోకి వచ్చిన వారు కొనసాగించాలే కాని వ్యక్తులపై కక్షతో రద్దు చేయడం సరికాదన్నారు. జగన్ మలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అదనంగా చంద్రబాబునాయుడు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తారన్నారు. 2014-19 సంవత్సరంలో ఉన్న మద్యం బ్రాండ్లను అప్పటి ధరలకే 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత విక్రయిస్తామన్నారు. పది లక్షల కోట్ల రూపాయలను జగన్ ప్రభు త్వం అప్పులు తెచ్చిందని, అందు వల్లనే నిత్యావసరాల ధరలకు రెక్కలు వచ్చాయ న్నారు. చంద్రబాబునాయుడు ప్రకటించి న మ్యానిఫెస్టో కరపత్రాన్ని ప్రజలు భద్ర పరుచుకుంటున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమన్నారు.

**చెన్నుపాటి గాంధీ మాట్లాడుతూ..** జగన్మోహన్రెడ్డి పాలన అంతా అవినీతి మయంగా తయారైందన్నారు. అసెంబ్లీ లో కూడా అబద్ధాలు చెబుతూ ఎమ్మెల్యేల ను, రాష్ట్ర ప్రజలను ముఖ్యమంత్రి జగన్ తప్పుదారి పట్టిస్తున్నారని చెప్పారు. ధన దాహంతో అధికారంలోకి వచ్చిన జగన్ నిత్యం అవినీతికి పాల్పడుతున్నాడన్నారు. ప్రజలు ఈ విషయాలను గమనించి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడుకు ఓట్లు వేయాలన్నారు. గతంలో కంటే మెరుగైన సంక్షేమ పథకాలను చంద్రబాబు నాయు డు మ్యానిఫెస్టోలో ప్రకటించారన్నారు. ప్రభుత్వ పథకాలకు కరెంట్ బిల్లుతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకా లను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు యల మంచిలి దేవేంద్ర, అన్నాబత్తుల బాబి, చిలకలపూడి లక్ష్మీ నరసింహారావు, మోటపర్తి వరలక్ష్మీ, ఈశ్వర్ పేరేపి, ఊకోటి శేఖగిరిరావు, మాదు శివవయ్య కర్ణా కోటేశ్వరరావు, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ రంగుల ప్రభుత్వం అని తేలిపోయింది : మొహమ్మద్ నసీర్



గుంటూరు తూర్పు నియోజకవర్గం టీడీపీ కార్యాలయంలో ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నసీర్ మాట్లాడుతూ గుడివాడలో చంద్రబాబు కట్టించిన టిడ్కో ఇళ్ళు, వైసీపీ అధికారంలోకి రావడానికి ముందు 2019లో ఎలా ఉన్నాయో... వైసీపీ నాలుగేళ్ళ పాలన తర్వాత కూడా అలాగే ఉన్నాయి. కాకపోతే జగన్ రెడ్డి కుట్రపన్ని వాటికి పార్టీ రంగులేయించాడు. అంతే తేడా! అని, జగన్ యొక్క వదంతాన్ని బట్టబయలు చేస్తుందన్నారు. అలాగే గుంటూరు నియోజకవర్గం లబ్ధిదారులకు 3700 కు పైగా మరి ఆనాడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులు ఉండగా మరి ఆ టిడ్కో గృహాలను స్థానిక గుంటూరు తూర్పు శాసనసభ్యుడు మరియు పశ్చిమ శాసనసభ్యుడు నగర మేయర్ వెంటనే అందజేయాలని లేని పక్షంలో ప్రజాక్షేత్రంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, గోళ్ళ ప్రభాకర్, జాద,పల్లెపోగు రమేష్, జమీర్ పఠాన్,ఖలీల్, చాట్ల విజయ్ బాబు,నాయుడు మధు,కుమార్, ఎలచురి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టీడీపీలోకి చేరిన 35 కుటుంబాలు

▼ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీమంత్రి భూమా అఖిలప్రియ



చాగలమర్రి, మండలం లోని తోడేండ్లపల్లె గ్రామానికి చెందిన వైసిపి మద్దతుదారులు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ,నియోజకవర్గ టిడిపి నాయకులు భార్గవ్ రామ్ సమక్షంలో టిడిపిలోకి చేరారు. తోడేండ్లపల్లెకు విచ్చేసిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ దంపతులకు టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు గజమాలతో ఘన స్వాగతం పలికి ఊరేగింపుగా పూలవర్షంతో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన రామకృష్ణ, రామ్మోహన్, చందు, చిన్నరమణ, ధనలక్ష్మి, రాజేశ్వరి, లక్ష్మిదేవి, చందు ప్రియ, కాత్యాయని, హేమాంజలి, పుల్లమ్మ, ప్రసాద్, రాజేశ్వరి, గుర్రప్పతో పాటు మరో 20 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపి లోకి చేరారు.వీరిని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ దంపతులు టిడిపిలోకి కండువా కప్పి సాదారంగా ఆహ్వానిం చారు. టిడిపి ప్రవేశపెట్టిన మ్యాన్‌పెస్టోకు ఆకర్షితులై పార్టీలోకి రావడం జరిగిందని తమ వంతు పార్టీ కోసం విశేష కృషి చేస్తామని వారు తెలిపారు.

# విద్యుత్ ఛార్జీల దెబ్బకు
# ఫ్యాన్ వేసుకోవాలంటేనే భయపడే పరిస్థితి

▼ పెరిగిన విద్యుత్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ గుంటూరు జిల్లా తెలుగుయువత ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

రాష్ట్రంలో ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరిచేలా అడ్డు,అదుపు లేకుండా విద్యుత్ చార్జీల ఇష్టానుసారంగా పెంచి సామాన్యులపై భారం వేయడాన్ని వ్యతిరేకిస్తూ గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో గుంటూరులోని ఎన్టీఆర్ స్టేడియం వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ ఛార్జీల బాదుడును వ్యతిరేకిస్తూ ప్రజలు స్వచ్ఛందగా తరలి వచ్చి సంతకాల సేకరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావిపాటి సాయికృష్ణ మాట్లాడుతూ... తెలుగుదేశం హయాంలో విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఏపీ నిలిచిందని, వైసీపీ చేతగానీ పాలనతో రాష్ట్రంలో చీకట్లు అలుముకున్నాయన్నారు. 45 డిగ్రీల వడగలాలతో కూడిన ఎండల్లో సగటు రాష్ట్ర పౌరుడు ఫ్యాన్ వేసుకోవాలంటే బయపడి పరిస్థితులు వచ్చాయన్నారు. నాలుగేళ్ల పాలనలో ఎనిమిదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్ ప్రభుత్వం... అప్రకటిత కోతలు లేని విద్యుత్ అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. విద్యుత్ బిల్లులకు వ్యతిరేఖంగా సంతకాల కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన వచ్చిందని త్వరలో సంతకాలతో కూడిన బ్యానర్లను విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద, కలెక్టరేట్ల వద్ద కట్టి ప్రజల నిరసనను మా ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తామని సాయికృష్ణ తెలియజేశారు.

రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ... ఈ రాష్ట్రంలో అత్యధిక ఓట్లు వేసి గెలిపించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఓట్లు దాదాపు 70% పైచిలుకు సమాజంలో ఉన్నాయని ఈరోజు జగన్మోహన్ రెడ్డి ఎక్కడ సభలకు సమావేశాలకు వెళ్లినా... నేను మీ బిడ్డను... నాకు అండగా నిలవండి అని అడుతున్నారు. మరి విద్యుత్ చార్జీలు, పన్నుల భారం పెంచినప్పుడు అత్యధికంగా ఆ భారం పడుతుంది ఆయా



సామాజిక వర్గాలకు చెందిన ప్రజలపైనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దామచర్ల శ్రీనివాస్ రావు,రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ లాల్ వజీర్, రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు మారం కిశోర్, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి పంచుమర్తి శేషు, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్,అధికార ప్రతినిది షేక్ షుకూర్,ప్రచార కార్యదర్శి చెరుకుపల్లి నాగరాజు,కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాస్ రావు, కార్యదర్శి మాచవరపు దాసు, గుంటూరు పశ్చిమ వాణిజ్య విభాగ అధ్యక్షులు తల్లం శేఖర్, గుంటూరు తూర్పు తెలుగుయువత ఉపాధ్యక్షులు సయ్యద్ జిలాని, పశ్చిమ తెలుగుయువత ఉపాధ్యక్షులు పప్పుల రాంబాబు, అధికార ప్రతినిది షేక్ బాజీ, దివ్యంగుల సంగం నాయకులు కోకా బాలాజీ తెలుగుయువత నాయకులు బుల్లా కుమార్ బాబు, శశి, చిక్కాల శివకుమార్, రవి కిషోర్, ఉపేంద్ర తథితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతన్నలకు అండగా నిలిచిన వెనిగండ్ల రాము

▼ 900 ఎకరాల ఆయకట్టకు ఉపయోగపడేలా యంత్ర పరికరాల అందజేత

▼ రైతులకు అండగా ఉంటానని భరోసా కల్పించిన టీడీపీ నేత

కృష్ణా జిల్లా గుడివాడ నియోజకవర్గం, నందివాడ మండలంలో టీడీపీ నేత వెనిగండ్ల రాము పర్యటించారు. నందివాడ మండలం పెద్ద లింగాలలో పంట కాలవ ర్యాంపు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఆయన... అనంతరం చిన్న లింగాల రైతులతో ప్రత్యేకంగా సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి కార్యక్రమం చేపట్టి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో రైతు సమస్యలను కనీసం పట్టించుకోలేదని, ఫలితంగా సాగునీటికి అవసరమైన యంత్ర పరికరాలు అందించడంలో స్థానిక వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని విఫలమైయారని రైతులు రాము దృష్టికి తీసుకొచ్చారు. పంట పొలాలకు నీటిని అందించేందుకు వీలుగా రెండు మోటార్లు సమకూర్చాలని ఈ సందర్భంగా రైతులు కోరారు. ఈ విషయంపై స్పందించిన వెనిగళ్ల రాము



900 ఎకరాల ఆయకట్టు సాగుకు ఉపయోగపడేలా రెండు నీటి మోటార్లను అప్పటికప్పుడు కొనుగోలు చేయించి రైతులకు అందజేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన రాముకు రైతులు ధన్యవాదాలు తెలిపారు. రైతు ఆత్మహత్యల్లో ఏపీని అగ్రస్థానంలో నిలిపిన ఘనుడు జగన్ రెడ్డి. ఈ సందర్భంగా టీడీపీ నేత రాము మాట్లాడుతూ... నాలుగేళ్ల వైసీపీ పాలనలో అన్నదాతల అత్మహత్యల్లో, దేశంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన ఘనుడు జగన్‌రెడ్డి అని అన్నారు. ఊకదంపుడు ఉపన్యాసాలకే రైతు సంక్షేమాన్ని పరిమితం చేసి, వ్యవసాయరంగాన్ని గాలికివదిలి, అన్నదాతల కష్టాన్నికూడా అప్పనంగా దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ జాబితా ప్రకారం



రాష్ట్రంలోని ప్రతిరైతు తలపై రూ.2.54లక్షల అప్పు పెట్టారని మండిపడ్డారు. రాష్ట్రంలోని ప్రతి 100 మంది రైతుల్లో 94 మంది అప్పుల ఊబిలో ఉన్నారని కేంద్ర గణాంకాలు చెప్పడం జగన్‌రెడ్డి ప్రభుత్వపని తీరుకి నిదర్శనమని రాము ధ్వజమెత్తారు. రైతులకు భరోసా కల్పించే దిశగా ప్రభుత్వయంత్రాంగంగానీ, వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులుగానీ ఎలాంటిచర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ ప్రభుత్వం, జగన్‌రెడ్డి శాశ్వతం కాదనే వాస్తవాన్ని రైతాంగం గుర్తుంచు కోవాలని కోరుతున్నాం. అన్నదాతలు ఎవరూ కూడా బలవన్మరణాలకు పాల్పడ వద్దని, చంద్రబాబు ప్రభుత్వం రాగానే వ్యవసాయానికి మంచిరోజులు వస్తాయన్నారు. రైతులకు టీడీపీ అండగా ఉంటుందని వెనిగళ్ల రాము వారికి భరోసా ఇచ్చారు.

## రాష్ట్రంలో అదుపు తప్పిన శాంతిభద్రతలు

**- అమర్నాథ్ అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు**

బాపట్ల జిల్లా, చెరుకుపల్లి మండలం, రాజోలు ఉప్పాలవారి పాలెం కు చెందిన అమర్నాథ్ గౌడ కు అత్యంత దారుణంగా హింసించి, పెట్రోల్ పోసి కిరాతకంగా చంపడం దారుణమని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అడబిడ్డతో అసభ్యంగా ప్రవర్తించిన వారిని అడ్డుకున్నందుకు వైసీపీ సానుభూతిపరుడైన వెంకటేశ్వరరెడ్డి అమర్నాథ్ గౌడ్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించడం దుర్మార్గమన్నారు. శనివారం రాజోలు ఉప్పాలవారి పాలెంలోని అమర్నాథ్ అంతిమ యాత్రలో పాల్గొని, నివాళులర్పించి... స్వయంగా పాడే మోశారు.



అనంతరం నిర్వహించిన రాస్తారోకోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ అమర్నథ్ ను హత్య చేసిన వారిని వెంటనే శిక్షించాలని, లేదంటే పెద్దఎత్తున ఉద్యమం చేపడతామన్నారు. జగన్ రెడ్డి చేతగానీ తనం వల్లే రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయన్నారు. అమర్నాథ్ ను హత్య చేసిన వైసీపీ కార్యకర్తను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఏమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, కేసన శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# హెచ్‌ఏఎల్ సిబ్బంది అంకితభావం, నైపుణ్యం దేశానికే గర్వకారణం!

- ఏరోస్పేస్ పరిశ్రమకు హెచ్‌ఏఎల్ వారు చేస్తున్న సహకారం ప్రశంసించదగినది
- దేశ భద్రతను పటిష్ఠం చేయడంలో ఎడతెగని కృషి
- హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌ని సందర్శించిన ఎంపీ కేశినేనినాని






బెంగళూరులో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్‌లో స్వావలంబనపై రక్షణ మంత్రిత్వ శాఖ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం జరిగింది. డిఫెన్స్‌పై కన్సల్టేటివ్ కమిటీ అధ్యయన పర్యటనలో భాగంగా కమిటీ సభ్యులైన విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ. కేశినేని నాని హెచ్‌ఏఎల్ (హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్)ని సందర్శించారు.
ఈ సందర్భంగా కేశినేని నాని మాట్లాడుతూ.. ఏరోస్పేస్ పరిశ్రమకు హెచ్‌ఏఎల్ వారు చేస్తున్న విశేషమైన సహకారాన్ని ప్రశంసించారు. హెచ్‌ఏఎల్ యొక్క ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు మరియు మొత్తం బృందం యొక్క అంకితభావానికి సాక్ష్యమివ్వడం నిజంగా స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. అధునాతన విమానాల తయారీ సౌకర్యాలు ఖచ్చితత్వం మరియు ఆవిష్కరణల సారాంశాన్ని ప్రదర్శిస్తూ మమ్మల్ని ఆశ్చర్యపరిచాయి. సాంకేతిక నైపుణ్యానికి హెచ్‌ఏఎల్ యొక్క నిబద్ధత సాటిలేనిదని ఆయన అన్నారు. వారి అత్యాధునిక పరిశోధన, అభివృద్ధి మరియు ఉత్పత్తి సామర్థ్యాలు భారతదేశ రక్షణ సామర్థ్యాలను కొత్త శిఖరాలకు నడిపిస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. మన దేశ భద్రతను పటిష్టం చేయడంలో ఎడతెగని కృషికి హెచ్‌ఏఎల్‌లోని ప్రతి వ్యక్తికి నా హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. మీ అంకితభావం మరియు నైపుణ్యం నిజంగా మాకు గర్వకారణం! అని అభివర్ణించారు. ఏరోస్పేస్ ఆవిష్కరణలో ముందంజలో ఉన్నందున, భవిష్యత్తులో హెచ్‌ఏఎల్ నుండి మరిన్ని సంచలనాత్మక విజయాలను చూడాలని మేము ఎదురుచూస్తున్నామని కేశినేని నాని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఉభయ సభలకు చెందిన కమిటీ సభ్యులకు రక్షణ మంత్రిత్వ శాఖ (ఎంఓడీ) రక్షణలో స్వావలంబన సాధనకు చేపట్టిన కార్యక్రమాలు మరియు ఇప్పటివరకు సాధించిన పురోగతి గురించి ఆయన వివరించారు.

---

# జగన్ ఉదాసీనత వల్లే పెరిగిపోతున్న దారుణాలు

- బాపట్ల విద్యార్థి మృతి ఘటనకు ముఖ్యమంత్రే బాధ్యత వహించాలి
- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన టీడీపీ నేత మన్నవ మోహన్‌కృష్ణ



"బాబాయ్ హంతకులకు అభయహస్తం, దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీకి ఘనంగా ర్యాలీలు తీయించిన జగన్‌రెడ్డిని చూసుకొని వైసీపీలో ప్రతి ఆకురౌడీ రెచ్చిపోతున్నాడు. విచ్చలవిడిగా లభ్యమౌతున్న గంజాయి సేవించిన పలువురు కేటుగాళ్లు సామాన్య మహిళలపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారు. ప్రశ్నించిన వారిపై హత్యలకు తెగబడుతున్నారు. తన సోదరి వెంటపడొద్దన్న పాపానికి ముక్కుపచ్చలారని బడి పిల్లవాడిని సైతం వదలకుండా క్రూరాతిక్రూరంగా హత్య చేశాయి ఈ వైసీపీ మృగాలు. సొంత బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డిని బలిచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డినే ఆదర్శంగా తీసుకుని వైసిపి నేతలు దారుణాలకు తెగబడుతున్నారు." అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాపట్ల జిల్లాలో పట్టపగలే ఓ విద్యార్థిని వైసిపి గూండాలు పెట్రోల్ పోసి తగలబెట్టారంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎంతలా దిగజారాయో అర్థమవుతుందన్నారు. అధికార అండతో వైసిపి నాయకులు రెచ్చిపోతున్నారని... వీరి ఆగడాలను సామాన్యులు బలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నేరాలకు పాల్పడిన వారిపై సీఎం జగన్‌రెడ్డి ఉదాసీనంగా వ్యవహరించడమే ఈ దారుణాలకు కారణమన్నారు. బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసులు నేరం చేసిన అధికార వైసీపీ నేతలకే వత్తాసు పలుకడం బాధాకరమన్నారు. విద్యార్థి మృతి ఘటనకు ముఖ్యమంత్రే బాధ్యత వహించాలని... నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని మన్నవ మోహనకృష్ణ డిమాండ్ చేశారు.

---

## నారా లోకేష్ సహకారంతో బళ్ళ వెంకటేశ్వరరావుకి టిఫిన్ బండి అందజేత



మంగళగిరి పట్టణ పరిధిలోని 13వ వార్డుకి చెందిన టిఫిన్ వ్యాపారి బళ్ళ వెంకటేశ్వరరావుకి నారా లోకేష్ సహకారంతో పట్టణ పార్టీ నాయకులు టిఫిన్ బండిని అందజేశారు. 13వ వార్డుకి చెందిన బళ్ళ వెంకటేశ్వరరావు అద్దె టిఫిన్ బండిపై టిఫిన్ వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. సొంత బండి లేక తమకు వ్యాపారం చేసుకునేందుకు టిఫిన్ బండిని అందజేయాలని ఇటీవల నారా లోకేష్‌కి అర్జీ రూపంలో విన్నవించుకోగా, జీవనోపాధి నిమిత్తం వారికి టిఫిన్ బండిని టీడీపీ నాయకులచే లోకేష్ అందజేయించారు. బళ్ళ వెంకటేశ్వరరావుకి టిఫిన్ బండి అందజేసిన వారిలో పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ , 13 వ వార్డు పార్టీ అధ్యక్షుడు షేక్ అమీర్, వాకా మాధవరావు, షేక్ సుభాని, షేక్ బాషా, సింహాద్రి రామారావు, బళ్ళ శ్రీను, షేక్ షరీఫ్, షేక్ ఖాజా తదితరులు ఉన్నారు.

---



అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ, నెల్లూరులోని కే పి ఆర్ కళ్యాణ మంటపం లో జరిగిన రాజకీయ పార్టీల ప్రజా సంఘాల నాయకులు రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి

చైతన్యరథం
https://www.telugudesam.org/

భవిష్యత్తుకు గ్యారెంటీ

# 5 కోట్ల ఆంధ్రుల "భవిష్యత్తుకు గ్యారెంటీ" ఇస్తూ... తెలుగుదేశం పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాలు

## మహాశక్తి

18 ఏళ్ళు నిండిన స్త్రీకి "ఆడబిడ్డనిధి" కింద
**నెలకు రూ. 1,500లు**

'తల్లికి వందనం' పథకం కింద మీ ఇంట్లో
ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ
**ఒక్కొక్కరికీ ఏడాదికి రూ. 15,000లు**

"దీపం" పథకం కింద ప్రతి కుటుంబానికి
ఏడాదికి **3 గ్యాస్ సిలిండర్లు ఉచితం**

"ఉచిత బస్సు ప్రయాణం" పథకం ద్వారా
మహిళలందరికీ టికెట్టులేని ప్రయాణం

---

## అన్నదాత

అన్నదాత పథకం కింద ఆంధ్ర ప్రదేశ్‌లోని
ప్రతి రైతుకు ఏడాదికి **రూ. 20,000ల ఆర్థిక సాయం**

---

## యువ గళం

ఆంధ్ర ప్రదేశ్‌లోని నిరుద్యోగులకు **20 లక్షల ఉద్యోగాలు**
ప్రతి నిరుద్యోగికి 'యువగళం నిధి' కింద
**నెలకు రూ. 3,000లు**

---

## బీసీలకు రక్షణ చట్టం

బీసీలకు రక్షణ చట్టం తెచ్చి...
వారికి అన్ని విధాలా అండగా నిలుస్తాము

---

## ఇంటింటికీ నీరు

"ఇంటింటికీ మంచి నీరు" పథకం కింద
ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్

---

## పూర్ టు రిచ్

ఐదేళ్ళలో పేదల ఆదాయం రెట్టింపు
పేదలను సంపన్నులను చేస్తాము